వెబ్, డిజిటల్ & ప్రింటింగ్ న్యూస్ పేపర్
THE MOST Sensational TELUGU DAILY IN TELUGU STATES
www.kakatiyadaily@gmail.com



ఎడిటర్ ఇన్ చీఫ్ బెనర్జీనాథ్ చౌదరి

"తెలుగురాష్ట్రాల్లో 20సంవత్సరాలుగా నిరాటంకంగా ముద్రితమవుతున్న దినపత్రిక"
RNI.REGD.No.APTEL/2003/14530
POSTAL REGD.NO.AP/VJ/GTR/58/2005
"ప్రజాపక్షం- ప్రత్యక్షర సాక్ష్యం"
Estd: 2003

# కాకతీయ®

దినపత్రిక

19-10-2025 | ఆదివారం | గుంటూరు | రూ - 7-00 | పేజీలు : 8 | సంపుటి - 22 | సంచిక - 174

Epaper: kakatiyadaily.com | facebook: Kakatiya Daily | twitter.com: kakatiya | instragram.com : Kakatiya Daily

Editor in Chief Benarji Naddh 7729995277, 9989320577
Published From : GUNTUR, KHAMMAM, ANANTAPUR & KAKINADA
కాకతీయ ఈపేపర్ కొరకు kakatiyadaily.com లాగిన్ అవ్వండి. 7729995277 వాట్సాప్‌కు జాయిన్ అవ్వండి.

Legal affairs
All Legal Affairs About kakatiya Should be filed in Guntur Courts only

# సేనానిలో భయం!



- పదేపదే 15 ఏళ్లు కలిసి ఉంటామని ప్రకటన
- పవన్ మనసులో ఏముంది..

**అమరావతి:** జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాన్ భయపడుతున్నారా..? ఏపీ రాజకీయాలను శాసించే స్థితి నుంచి తనను తాను తగ్గించుకుంటున్నారా.. రాజకీయాల్లో పరిస్థితుల్ని అనుసరించి అడుగులు వేయాల్సి ఉంటుంది. పవన్‌కల్యాణ్ మాత్రం పదేపదే 15 ఏళ్లు కలిసే ఉందామని వేడుకోవడం విచిత్రంగా అనిపిస్తోంది. కర్నూలులో ప్రధాని మోదీ పాల్గొన్న సభలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 15 ఏళ్లకు తక్కువ కాకుండా కొనసాగాలని ఆకాంక్షించారు. ఇబ్బందులున్నా, వాటిని తట్టుకుని బలంగా నిలబడాలని ఆయన కోరారు.

## చంద్రబాబుకే ఆ అవసరం..

వాస్తవానికి ఏపీలో అధికారాన్ని చెలాయించే చంద్రబాబునాయుడికే పవన్‌కల్యాణ్‌తో రాజకీయ అవసరం ఉంది. శాశ్వతంగా మనమంతా ఇలాగే కలిసి కట్టుగా ఉండాలని చంద్రబాబునాయుడు కోరడంలో ఒక అర్థం ఉంది. ఆ మాట చంద్రబాబు ఎప్పుడూ అనరు. పవన్‌తోనూ, కేంద్రంలో అధికారం చెలాయిస్తున్న బీజేపీతోనూ రాజకీయ, ఇతరేతర అవసరాలున్న చంద్రబాబే.. దీర్ఘకాలిక పొత్తుపై పెద్దగా నోరెత్తరు. అలాంటిది పవన్‌కల్యాణ్ మాత్రం పదేపదే కలిసుందామని అంటున్నారంటే, ఆయన మాటల్లో భయం కనిపిస్తోందన్న చర్చకు తెరలేచింది. తనను ఒంటరి చేసి, మోదీ, చంద్రబాబు విడిచి వెళ్తారని పవన్ భయపడుతున్నట్టుంది. అదే జరిగితే.. జనసేన అధ్యక్షుడిగా తాను కూడా ఎన్నికల్లో గెలవలేననే భయమేదో ఆయన్ను వెంటాడుతున్నట్టుంది. కేవలం ఎన్నికల్లో ఓటమే భయమే.. వద్దన్నా చంద్రబాబు వెంట పవన్ నడిచేలా కనిపిస్తున్నారు.

## ప్రస్తుతానికి అంతా బాగున్నా..

ప్రస్తుతానికి కూటమిలో అంతా బాగున్నారు. ఇంకా 15 ఏళ్ల కాలానికి సంబంధించి ఇప్పుడు మాట్లాడాల్సిన అవసరం లేదు. మరీ ముఖ్యంగా రాజకీయాల్లో ఒక రోజు కూడా ఎంతో విలువైంది. గంటగంటకూ రాజకీయాలు మారుతుంటాయి. అలాంటిది 15 ఏళ్ల కాలమంటే మామూలు విషయం కాదు. 2014 నుంచి ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలేంటో అర్థం చేసుకుంటే, కాలమెంత గొప్పదో అర్థం చేసుకోవచ్చు. 2014లో టీడీపీ-బీజేపీ కూటమికి పవన్‌కల్యాణ్ సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో పాటు ఎన్నికల్లో ప్రచారం చేశారు. ఆ ఎన్నికల్లో పవన్ పోటీ చేయలేదు. మూడున్నరేళ్లకే టీడీపీ-బీజేపీ కూటమితో పవన్ విభేదించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదాకు బదులు పాచిపోయిన లడ్డు ఇచ్చారని ఇదే పవన్‌కల్యాణ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్రంలోని పెద్దలకు అర్థం కావాలంటే హిందీలో చెబుతానని, ఆ పని కూడా చేశారు. లోకేశ్ తీవ్ర అవినీతికి పాల్పడుతున్నారని పవన్ బహిరంగ విమర్శలు చేశారు. తనను చంపాలనే ప్రయత్నాలు చేశారని సంచలన ఆరోపణలు చేశారు. తల్లితో పాటు కుటుంబంలోని మహిళల్ని కించపరిచేలా టీడీపీ, ఆ పార్టీ అనుకూల మీడియా వ్యవహరిస్తోందని వరుస ట్వీట్లతో చెలరేగిపోయారు. 2019 ఎన్నికల్లో వామపక్షాలు, బీఎస్పీతో పొత్తు పెట్టుకున్నారు. పవన్ రెండు చోట్లా ఓడారు. వైసీపీ ఘన విజయం సాధించింది. ఏపీతో కొత్త ప్రభుత్వం ఏర్పడిన కొంత కాలానికే తిరిగి బీజేపీ పంచన పవన్ చేరిపోయారు. 2024కు వచ్చే సరికి వద్దనుకున్న టీడీపీ పవన్‌కు ముద్దైంది. టీడీపీతో పొత్తు పెట్టుకోడానికి బీజేపీని బతిమలాడాల్సి వచ్చిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా పవన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అలాంటిది 15 ఏళ్లు కలిసే ఉండాలని పవన్ వేడుకోవడం చూస్తే, తనను వదిలి వెళ్లొద్దని అభ్యర్థించినట్టుగా ఉంది. పవన్ తీరు ముఖ్యంగా జనసేనకు అసలు మింగుడు పడడం లేదు. తమ అవసరమే టీడీపీకి ఉందని అంటున్నారు.

## ఈసారి ధాన్యం కొనుగోలు పండుగలా జరగాలి: మంత్రి నాదెండ్ల మనోహర్



- రైతులకు ఎలాంటి కష్టం రాకూడదన్న మంత్రి నాదెండ్ల
- ధాన్యం సేకరణపై ప్రభుత్వ పక్కా ప్రణాళిక
- గోనె సంచులు, రవాణా, లేబర్ సమస్యలు రాకుండా ముందస్తు ఏర్పాట్లు
- దళారులను అరికట్టేందుకు పోలీసులతో కలిసి ప్రత్యేక కార్యాచరణ
- పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్‌కు పాల్పడితే మిల్లర్లపై కఠిన చర్యలు
- రైతులకు నచ్చిన మిల్లుకు ధాన్యం అమ్ముకునే పూర్తి స్వేచ్ఛ కల్పన

రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. విజయవాడలోని హోటల్ వివాంతలో నేడు మంత్రి నాదెండ్ల అధ్యక్షతన అధికారులకు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్

మిగతా 2లో.

## బీజేపీ ఏ ఒక్క మతానికో పరిమితం కాదు: మాధవ్



- బీజేపీకి ఒక మతాన్ని ఆపాదించడం సరికాదన్న మాధవ్
- సర్వధర్మ సమభావన, హైందవ ధర్మం నిత్యనూతనం అనేది తమ నినాదం అని వెల్లడి
- సమాజంలో వివక్షకు గురైన వర్గాల గౌరవాన్ని పెంచుతామన్న మాధవ్

బీజేపీని కేవలం ఒక మతానికి చెందిన పార్టీగా చూడటం సరికాదని ఆ పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ స్పష్టం చేశారు. తిరుపతిలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. బీజేపీపై కొందరు చేస్తున్న ప్రచారాన్ని ఖండించారు. "సర్వధర్మ సమభావన, హైందవ ధర్మం నిత్యనూతనం అనేవే మా నినాదాలు" అని ఆయన తేల్చిచెప్పారు. సమాజంలో కొన్ని వర్గాలు వివక్షకు గురవుతున్నాయని, అలాంటి వారి ఆత్మగౌరవాన్ని పెంచడమే తమ లక్ష్యమని మాధవ్ తెలిపారు. ముఖ్యంగా క్షురక వృత్తిలో ఉన్న నాయిబ్రాహ్మణులను చిన్నచూపు చూస్తున్నారని, వారు బలహీనులు కాదని, బలవంతులని సమాజానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. నాయిబ్రాహ్మణులకు నాదస్వరం వాయించడంతో పాటు ధన్వంతరి ఆయుర్వేదంలో కూడా ప్రావీణ్యం ఉందని ఆయన గుర్తుచేశారు. ఈ నేపథ్యంలోనే నాయిబ్రాహ్మణుల అభ్యున్నతి కోసం బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవిని', 'స్వరం' అనే ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మాధవ్ ప్రకటించారు. లోక కల్యాణం కోసం, అన్ని వర్గాల ప్రజల క్షేమం కోసం దేశవ్యాప్తంగా యాగాలు కూడా నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. సమాజంలోని ప్రతి ఒక్కరి గౌరవాన్ని కాపాడటమే తమ పార్టీ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

## ఢిల్లీలోని ఎంపీల నివాస సముదాయంలో అగ్నిప్రమాదం



- బ్రహ్మపుత్ర అపార్ట్‌మెంట్స్‌లో చెలరేగిన మంటలు
- లోహియా ఆసుపత్రికి ఎదురుగా నివాస సముదాయం
- మంటలను అదుపులోకి తీసుకువచ్చిన అగ్నిమాపక సిబ్బంది

ఢిల్లీలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఎంపీల నివాస సముదాయమైన బ్రహ్మపుత్ర అపార్ట్‌మెంట్స్‌లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. దేశ రాజధానిలోని రామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రికి ఎదురుగా ఈ నివాస సముదాయం ఉంది. ఇందులో పలువురు రాజ్యసభ, లోక్‌సభ ఎంపీల నివాసాలు ఉన్నాయి. బాబా ఖరాగ్ సింగ్ మార్గ్‌లోని బ్రహ్మ పుత్ర అపార్ట్‌మెంట్స్‌లో మంటలు చెలరేగినట్లు సమాచారం అందుకున్న అధికారులు 14 ఫైరింజన్లను మోహరించారు. దాదాపు గంట పాటు శ్రమించిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ నివాస సముదాయన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2020లో ప్రారంభించారు.

## ప్రజల కోసమే రూ. 8 వేల కోట్ల నష్టం భరిస్తున్నాం: మంత్రి నారాయణ

- రెండేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి నీరు అందిస్తామన్న నారాయణ
- సూపర్ జీఎస్టీ వల్ల రాష్ట్రానికి రూ. 8 వేల కోట్ల నష్టం వస్తోందన్న వెల్లడి
- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో అభివృద్ధి ఆగిపోయిందని విమర్శ



రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో రాబోయే రెండేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీటిని అందిస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక ప్రకటన చేశారు. పట్టణ ప్రాంతాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీలు, రహదారుల నిర్మాణానికి తమ కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. న్యూ ఆర్టీసీ కాలనీలో స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావుతో కలిసి మంత్రి నారాయణ 'స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర వాటాను చెల్లించకపోవడం వల్లే అనేక అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిచిపోయాయని ఆయన విమర్శించారు. స్వచ్ఛ ఆంధ్ర సాధన కోసం ప్రతి నెలా ఒక ప్రత్యేక థీమ్‌తో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గాలి కాలుష్యం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏటా 70 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాయు కాలుష్యం వల్ల ప్రజలు శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని, దీనిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా రవాణాను ప్రోత్సహించడం, మొక్కలు నాటడం, సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. 'సూపర్ జీఎస్టీ' విధానంలో భాగంగా, సోలార్ విద్యుత్‌పై జీఎస్టీని భారీగా తగ్గించామని మంత్రి వివరించారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర ఖజానాకు ఏటా రూ. 8 వేల కోట్ల నష్టం వాటిల్లుతున్నా, కేవలం ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే ఈ భారాన్ని మోస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' అవగాహన ర్యాలీని కూడా ఆయన ప్రారంభించారు.

## ఈ ఏడాది కూడా ప్రయాణంలోనే దీపావళిని జరుపుకోవాల్సి వస్తోంది: నారా లోకేశ్

- ఏడు రోజుల పర్యటన నిమిత్తం ఆస్ట్రేలియా బయల్దేరిన నారా లోకేశ్
- ఏపీ యువతకు అవకాశాలు కల్పించడమే ప్రధాన అజెండా
- యూనివర్సిటీల అధిపతులు, ప్రముఖ కంపెనీల సీఈఓలతో సమావేశం
- సీఫుడ్ ఎగుమతిదారుల సమస్యలపై ప్రత్యేకంగా చర్చలు
- ఆస్ట్రేలియాలోని తెలుగు కమ్యూనిటీతో భేటీ కానున్న లోకేశ్
- పెట్టుబడులే రాష్ట్రానికి ఇచ్చే దీపావళి కానుక అని వ్యాఖ్య



ఆంధ్రప్రదేశ్ యువతకు ఉపాధి, నైపుణ్య రంగాల్లో కొత్త అవకాశాలు సృష్టించడమే లక్ష్యంగా నారా లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటనకు బయల్దేరారు. 'స్పెషల్ విజిటర్స్ ప్రోగ్రాం'లో భాగంగా ఏడు రోజుల పాటు ఈ పర్యటన కొనసాగనుంది. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి కొన్ని ఆస్ట్రేలియన్ కంపెనీల పెట్టుబడులను తీసుకురాగలిగితే, అదే మన ప్రజలకు ఉత్తమమైన దీపావళి కానుక అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. "ఆంధ్రప్రదేశ్ యువత భవిష్యత్తు, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా నేను ఈ రోజు ఆస్ట్రేలియా పర్యటనకు బయల్దేరాను. 'స్పెషల్ విజిటర్స్ ప్రోగ్రామ్' కింద ఏడు రోజుల పాటు ఇక్కడ పర్యటించనున్నాను. ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం మన యువతకు అంతర్జాతీయ స్థాయిలో కొత్త అవకాశాల ద్వారాలు తెరవడమే. ఇందులో భాగంగా ఆస్ట్రేలియాలోని ప్రముఖ యూనివర్సిటీల అధిపతులు, టాప్ కంపెనీల సీఈఓలు, నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రులతో సమావేశం కాబోతున్నాను. ఈ చర్చల ద్వారా మన రాష్ట్ర యువతకు ఉన్నత విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు ఒక మార్గం సుగమం చేయాలనేది నా సంకల్పం. అదే సమయంలో, అమెరికా టారిఫ్‌ల కారణంగా ఇబ్బందులు పడుతున్న మన సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులకు అండగా నిలవాలనుకుంటున్నాను. వారికి కొత్త మార్కెట్లను అన్వేషించేందుకు ఆస్ట్రేలియన్ సీఫుడ్ అసోసియేషన్‌తో ప్రత్యేకంగా సమావేశమై చర్చిస్తాను. అలాగే, ఇక్కడ ఎంతో ఉత్సాహంగా ఉండే మన తెలుగు ప్రవాసులతో కూడా కాసేపు సమయం గడపనున్నాను. వారి ఆలోచనలు, సలహాలు నాకు ఎప్పుడూ కొత్త శక్తిని ఇస్తాయి. ఈ ఏడాది కూడా సీఐఐ రోడ్‌షో కారణంగా దీపావళిని ప్రయాణంలోనే జరుపుకోవాల్సి వస్తోంది. కానీ, ఈ పర్యటన విజయవంతమై కొన్ని ఆస్ట్రేలియా కంపెనీలు మన ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తే, మన ప్రజలకు అంతకంటే విలువైన పండుగ బహుమతి మరొకటి ఉండదు. అదే నేను కోరుకునే అసలైన పండుగ" అని లోకేశ్ వివరించారు.

## రేషన్ మాఫియా జనసేనకు పెద్ద తలనొప్పి..!



రాష్ట్రంలో కీలకంగా మారిన రేషన్ మాఫియాను అరికట్టేందుకు.. జనసేన ప్రయత్నిస్తోంది. పౌరసరఫరాల శాఖ ఈ పార్టీ నేత, మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వంలోనే ఉన్న నేపథ్యంలో దీనిపై అనేక విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా కాకినాడ పోర్టులో గత ఏడాది పర్యటించిన పవన్ కల్యాణ్.. సీజ్‌దిషిప్ అంటూ చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ నాయకుల మాటల్లో వినిపిస్తున్నాయి. అదేసమయంలో రేషన్ మాఫియాలో పెద్దల హస్తం ఉండడం.. తీర ప్రాంతాల్లో రేషన్ మాఫియా రెచ్చిపోతున్న తీరు కూడా ఇబ్బందిగానే ఉంది. ఈ నేపథ్యంలో ఇలాంటి రేషన్ మాఫియాని కట్టడి చేసేందుకు ప్రభుత్వం మంచీ నిర్ణయం తీసుకుంది. ఇది వరకు అక్రమంగా తరలించే రైస్ ని టెస్ట్ చేయడానికి ల్యాబ్ కి పంపి వారం రోజులు వెయిట్ చేయాల్సి వచ్చేది. ఇప్పుడు మొబైల్ కిట్ లో ఉండే కెమికల్ బాటిల్స్ ఉంచుతున్నారు. కెమికల్‌ను రేషన్ బియ్యం లో వేసినప్పుడు పోషక విలువల కోసం రేషన్ బియ్యంలో కలుపుతున్న పోర్టిఫైడ్ రైస్ ఎరుపు రంగులోకి మారతాయి. వెంటనే అది అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం అని అర్థం అయిపోతుంది. ఇందుకోసం 700 కిట్లు, 33 మంది అదనపు సిబ్బందిని విశాఖపట్నం లో 3 చెక్ పోస్ట్ ల దగ్గర నియమించా రు. అలాగే కాకినాడ లో కూడా వీరిని పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. దీంతో ఆంధ్రాతో పాటు తెలంగాణ నాయకులకు కూడా గండి పడినట్టేనని ఒకవైపు నాయకులు చెబుతున్నారు. దేశంలో ఉన్న అన్ని పోర్ట్ ల దగ్గర పెడితే బియ్యం మాఫియా అంతరిస్తుందని కూడా అంటున్నారు. కానీ.. ఎక్కడికక్కడ విస్తరిస్తున్న ఈ మాఫియాను కట్టడి చేయడం కేవలం టెస్టులతో అయ్యే పనేనా? అనేది మరోప్రశ్న. వాస్తవానికి ఎలాంటి టెస్టులు చేశారన్న దానికంటే కూడా.. పట్టుకున్న బియ్యం విషయంలో కేసులు నమోదు చేస్తున్నారా? చేస్తే.. ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? అనేది కీలకం. గతంలో వైసీపీ నేత పేర్నినాని కుటుంబంపై కూడా కేసు నమోదైంది. ఆ తర్వాత.. అది మాఫీ జరిగిందన్న చర్చ వచ్చింది. కాకినాడలో ఒక పెద్ద నేతకు చెందిన రైస్ మిల్లులపై దాడులు జరిగాయి. ఆ తర్వాత అది కూడా తెరమరుగు అయింది. ఇలా.. చాలా కేసులు ఉన్నాయి. వాటి సంగతి ఎక్కడికక్కడే మిగిలిపోయింది. దీనికి రాజకీయం ఉన్న ఒత్తిడే కారణమని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సమస్య పరిష్కరం ఏమేరకు ఉంటుందనేది చూడాలి.

## శ్వాసకోశ వ్యాధులకు చెక్.. భారత్ సొంత యాంటీబయాటిక్ 'నాఫిత్రోమైసిన్'

వైద్య పరిశోధన రంగంలో భారత ఒక కీలక మైలురాయిని అందుకుంది. దేశంలోనే తొలిసారిగా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో "నాఫిత్రోమైసిన్" అనే కొత్త యాంటీబయాటిక్‌ను అభివృద్ధి చేసినట్టు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) డాక్టర్ జితేంద్ర సింగ్ శనివారం ప్రకటించారు. మొండిగా మారిన శ్వాసకోశ ఇన్ఫెక్షన్లను ఎదుర్కోవడంలో ఈ యాంటీబయాటిక్ అత్యంత సమర్థవంతంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఒక వైద్య సదస్సులో ఆయన మాట్లాడుతూ, ముఖ్యంగా క్యాన్సర్ రోగులు, మధుమేహం అదుపులో లేని వారికి ఈ కొత్త ఔషధం ఎంతో మేలు చేస్తుందని వివరించారు. ఈ ఔషధానికి సంబంధించిన ఆలోచన, అభివృద్ధి, క్లినికల్ ప్రయోగాలు అన్నీ పూర్తిగా భారత్‌లోనే జరగడం ఫార్మా రంగంలో ఆత్మనిర్భరతకు నిదర్శనమని జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. ఇదే సందర్భంలో, హీమోఫీలియా వ్యాధికి జన్యు చికిత్సలో కూడా భారత్ చరిత్రాత్మక విజయం సాధించిందని మంత్రి వెల్లడించారు. దేశీయంగా నిర్వహించిన తొలి క్లినికల్ ట్రయల్ విజయవంతమైందని, ఈ చికిత్స ద్వారా 60 నుంచి 70 శాతం వరకు వ్యాధిని సరిదిద్దగలిగామని ఆయన చెప్పారు. ఈ ప్రయోగాల ఫలితాలను 'న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్'లో ప్రచురించారని, ఇది భారత వైద్య పరిశోధనల సత్తాను ప్రపంచానికి చాటిందని అన్నారు. ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం సహకారంతో వెల్లూరులోని క్రిస్టియన్ మెడికల్ కాలేజీలో ఈ ప్రయోగాలు జరిగాయని ఆయన తెలిపారు. దేశంలో పరిశోధనలను ప్రోత్సహించేందుకు ఐదేళ్ల కాలానికి రూ. 50,000 కోట్ల బడ్జెట్‌తో 'అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్' (ఏఎన్‌ఆర్ఎఫ్) ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

## ఈసారి ధాన్యం కొనుగోలు పండుగలా జరగాలి: మంత్రి నాదెండ్ల మనోహర్

మొదటిపేజీ తరువాయి

జరిగింది. ఈ వర్క్‌షాప్‌ను ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్, సివిల్ సప్లై డిపార్ట్ మెంట్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ, గత ఏడాది ధాన్యం కొనుగోలు సమయంలో క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను ఈ ఏడాది ముందస్తు ప్రణాళికలతో పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా గోనె సంచులు, లేబర్, ట్రాన్స్‌పోర్ట్ వంటి సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. గోనె సంచుల సరఫరాలో దళారులను అరికట్టడానికి జాయింట్ కలెక్టర్లు చొరవ తీసుకోవాలని, దీనికి సంబంధించి జిల్లా పోలీసు శాఖ నుంచి ప్రత్యేక విధివిధానాలు విడుదల చేస్తామని తెలిపారు. పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్‌కు వ్యతిరేకంగా రైస్ మిల్లులు ఇచ్చిన హామీని అమలు చేయాలని అధికారులకు మంత్రి నిర్దేశించారు. ఈ అంశాన్ని అగ్రిమెంట్లలో స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించారు. ఎఫ్ సీఐకి 60 రోజుల్లో బియ్యం సరఫరా చేసే రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పర్యవేక్షిస్తామని, ప్రతి అంశం డాష్‌బోర్డులో అందుబాటులో ఉంటుందని చెప్పారు. పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన అధికారులకు పిలుపునిచ్చారు. గత ఏడాది అకాల వర్షాల కారణంగా 30,000 టార్పాలిన్లు పంపిణీ చేసినట్లు గుర్తు చేస్తూ, ఈసారి కూడా అవసరాన్ని బట్టి ముందస్తుగా టార్పాలిన్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో రైతులు ధాన్యం విక్రయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఫార్మర్ ఫ్రెండ్లీ విధానాల ద్వారా రైతులకు స్వేచ్ఛను కల్పించిందని అన్నారు. రైతులు తమకు నచ్చిన మిల్లుకు, నచ్చిన సమయంలో ధాన్యం విక్రయించుకునే అవకాశం కల్పించామని చెప్పారు. రైతులు సులభంగా వాట్సాప్‌లో "%x%" అని సందేశం పంపడం ద్వారా ధాన్యం విక్రయ ప్రక్రియలో చేరే సౌకర్యాన్ని కల్పించామని, విక్రయించిన 24 నుంచి 48 గంటలలోపే రైతు ఖాతాల్లో నగదు జమ చేసిన విషయాలను గుర్తు చేశారు. ఈ వర్క్‌షాప్‌లో పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, సివిల్ సప్లై కార్పొరేషన్ వీసీ & ఎండీ ఢిల్లీ రావు, వ్యవసాయ శాఖ ఎండి మంజీర్ జిలానీ, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్. గోవిందరావు, ఎఫ్ సీఐ జీఎం విజయ్ కుమార్ యాదవ్, ఆర్‌బీఐఎస్ సీఈవో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 26 జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లై డీఎంలు, డీఎస్‌ఓలు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## భారత్‌లాగే పాక్ క్రికెటర్లతో మేం కరచాలనం చేయం: పాకిస్తాన్ వైమానిక దాడిపై ఆఫ్ఘాన్ క్రికెటర్ తీవ్ర స్పందన

పాకిస్తాన్ వైమానిక దళం చేసిన దాడి ఘటనపై ఆఫ్ఘనిస్తాన్ మాజీ క్రికెటర్ కరీం సాదిక్ తీవ్రంగా స్పందించారు. ఈ చర్యను పిరికిపంద చర్యగా అభివర్ణిస్తూ, ఇకపై భారత క్రికెటర్లలాగే తాము కూడా పాకిస్తాన్‌తో కరచాలనం చేయబోమని అన్నారు. ఆఫ్ఘన్‌లోని ఈస్టర్న్ పక్తికా ప్రావిన్స్‌పై పాక్ వైమానిక దాడికి పాల్పడింది. ఈ దుర్ఘటనలో ముగ్గురు దేశవాళీ క్రికెటర్లతో సహా ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ అసోసియేషన్ కూడా దీనిని ధృవీకరించింది. ఈ నేపథ్యంలో పాక్, శ్రీలంక జట్లతో జరగాల్సిన ముక్కోణపు సిరీస్ నుంచి వైదొలుగుతున్నట్లు ఆఫ్ఘన్ క్రికెట్ బోర్డ్ ప్రకటించింది. పాక్ దాడిలో ఆఫ్ఘనిస్తాన్ యువ క్రికెటర్లు ముగ్గురు మృతి చెందారని కరీం సాదిక్ పేర్కొన్నారు. తమ పరాక్రమం, ఇలాంటి దాడులు తమను భయపెట్టలేవని స్పష్టం చేశారు. పాకిస్తాన్ దాడిలో పలువురు సామాన్యులు, క్రికెటర్లు ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమ దేశంలో చాలామంది పేదలు ఉన్నారని, చాలామందికి కనీసం ఒక్కపూట తినడానికి కూడా లేదని, అలాంటి నిస్సహాయులపై పాకిస్తాన్ పిరికిపందలా దాడి చేసిందని సాదిక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలు తమ క్రికెటర్లను ఆపలేవని, టీమిండియా మాదిరిగానే తాము కూడా పాక్‌తో కరచాలనం చేయబోమని స్పష్టం చేశారు.

## తెలంగాణకు తాళం: సర్వత్రా బంద్!



తెలంగాణకు తాళం పడింది. సర్వత్రా బంద్ ప్రభావం కనిపిస్తోంది. ప్రభుత్వ పార్టీ కాంగ్రెస్ కూడా బంద్‌కు మద్దతు తెలపడంతో అన్ని వ్యవస్థలు నిలిచిపోయాయి. ఒక్క అత్యవసర, పోలీసు, ఫైర్ డిపార్ట్‌మెంట్, వైద్యం తప్ప.. ఇతర వ్యవస్థలన్నీ.. బంద్ కారణంగా ఆగిపోయాయి. ఆర్టీసీ బస్సులు కూడా రోడ్డెక్కలేదు. దీంతో సామాన్యుల జీవనం నరక ప్రాయంగా మారిందని పరిశీలకులు చెబుతున్నారు. రోజువారీ వేతనంపై జీవించే కుటుంబాలకు ఇబ్బంది ఏర్పడిందని చెబుతున్నారు. మంత్రుల నుంచి నాయకుల వరకు కాంగ్రెస్ పార్టీ తరఫున బంద్‌లో పాల్గొన్నారు. ఉప్పల్, రాణిగంజ్ వంటి కీలకమైన బస్టాండ్ వద్ద బీసీ జేఏసీ నాయకులు బంద్‌ను సంపూర్ణంగా నిర్వహిస్తున్నారు. ఒక్క బస్సును కూడా బయటకు రాకుండా అడ్డుకున్నారు. అయితే.. రైలు ప్రయాణికులు బయటకు వస్తున్నా.. వారికి సరైన ప్రయాణ సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిని ఆసరా చేసుకున్న ప్రైవేటు రవాణా సంస్థలు ధరలను రెట్టింపు చేశాయి.

**ఎందుకీ బంద్?**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న ప్రభుత్వ ఉద్దేశం. దీనికి అన్ని ప్రతిపక్ష పార్టీలూ మద్దతుగా నిలిచాయి. దీనిపై గవర్నర్ ఆమోదం తెలపకపోయినా.. సుప్రీంకోర్టు గతంలో తమిళనాడు గవర్నర్ విషయంలో ఇచ్చిన ఉత్తర్వుల ఆధారంగా ప్రభుత్వం జీవో ఇచ్చింది. దీనిని సవాల్ చేస్తూ.. మల్కాజిగిరికి చెందిన మాధవరెడ్డి అనే రెడ్డి సామాజిక వర్గం ఉద్యమ నేత కోర్టులను ఆశ్రయించారు. ఫలితంగా ఈ జీవో న్యాయ పరమైన వివాదంలో చిక్కుకుంది. మరోవైపు కేంద్రం పరిష్కరించాలన్న డిమాండ్ కూడా బుట్టదాఖలైంది. ఈ పరిణామాల క్రమంలో ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో బీసీలు జేఏసీగా ఏర్పడి బంద్‌కు పిలుపునిచ్చాయి. దీనికి అధికార, ప్రతిపక్ష పార్టీలు అన్నీ గుండుగుత్తగా మద్దతు తెలిపాయి. దీంతో శనివారం ఉదయం 6 గంటల నుంచే రాష్ట్రానికి తాళం పడినట్టుగా ఎక్కడి వ్యవస్థలు అక్కడే నిలిచిపోయాయి. సాయంత్రం 5 గంటల వరకు బంద్ జరగనుందని ఆర్ . కృష్ణయ్య వెల్లడించారు.

## నచ్చినట్లు మాట్లాడితే కూటమిలో తిప్పలే.. మంత్రి నారాయణ స్వీయ అనుభవం



ఏపీలో కూటమి రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. అధినేతల మధ్య చక్కటి సమన్వయం ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు కూటమిలో సఖ్యతపై ప్రభావం చూపుతున్నట్లు కనిపిస్తోంది. ప్రధానంగా కొందరు నేతలు గొప్పలకు పోయి కూటమిపైన, ప్రభుత్వ పనితీరుపైన చేస్తున్న విమర్శలు చిచ్చు పెట్టేందుకు కారణమవుతున్నాయని అంటున్నారు. ఈ విషయాన్ని మంత్రి నారాయణ స్వయంగా వెల్లడించడం చర్చనీయాంశమవుతోంది. ఇటీవల పార్టీ కార్యకర్తలతో టెలీ కాన్ఫరెన్సులో మాట్లాడిన మంత్రి నారాయణ.. నెల్లూరుకు చెందిన కొందరు నేతలు చేసిన ప్రకటనలతో తాను మిత్రపక్షానికి చెందిన మంత్రి నాదెండ్ల మనోహర్ కు వివరణ ఇచ్చుకోవాల్సివచ్చిందని వాపోయారని అంటున్నారు. కూటమి మరో 15 కొనసాగుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఆరు నూరైనా నూరు ఆరైనా పవన్ తో కలిసి ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే చెబుతున్నా.. క్షేత్రస్థాయి నేతలు మాత్రం కూటమిలో కుంపట్లు రాజేసేలా ప్రవర్తిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గత 16 నెలలుగా కూటమిలోని టీడీపీ, జనసేన మధ్య కొన్ని విషయాల్లో భేదాభిప్రాయాలు తలెత్తినా సీఎం, డిప్యూటీ సీఎం మధ్య సమన్వయం ఉండటంతో అవేవీ బయటకు రాలేదు. అయితే ఇటీవల ఈ సమస్య మరింత తీవ్రంగా మారుతుండటంతో ఒక పార్టీ తప్పులను మరో పార్టీ ఎత్తిచూపుతోందని అంటున్నారు. దీనికి మున్సిపల్ మంత్రి నారాయణ వ్యాఖ్యలే నిదర్శనమ

## ప్రపంచాన్ని కమ్మేస్తున్న ప్లాస్టిక్ మహమ్మారి..



అమరావతి: భారత్‌ను ప్లాస్టిక్ భూతం భయపెడు తోంది. విచ్చలవిడి వినియోగంతో కాలుష్యం కమ్మేస్తోంది. జనాభాతో పాటు ప్లాస్టిక్ వాడకం పెరుగుతుండటంతో ఎక్కడికక్కడ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. ఫలితంగా ప్రపంచంలోనే ప్లాస్టిక్ ఉద్గారాలకు భారత్ నిలయంగా మారుతోంది. నేచర్ జర్నల్‌లో ప్రచురించిన లీడ్స్ విశ్వవిద్యాలయ (ఇంగ్లడ్) బృందం అధ్యయనం ప్రకారం సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సౌకర్యాలు లేకపోవడంతో అత్యంత ఎక్కువ ప్లాస్టిక్ వ్యర్థాలను విడుదల చేస్తున్న దేశాల జాబితాలో చైనాను దాటుకుని భారత్ అగ్రస్థానంలో నిలవడం ఆందోళన కలిగిస్తోంది.

వాస్తవానికి ప్రపంచవ్యాప్తంగా 25.1 కోట్ల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఏటా ఉత్పత్తి అవుతున్నాయి. వీటితో 2 లక్షల ఒలింపిక్ స్విమ్మింగ్ పూల్స్‌ను నింపొచ్చని పరిశోధకులు అంచనా వేస్తున్నారు. అయితే 5.21 కోట్ల టన్నుల వ్యర్థాలు రీసైక్లింగ్ కాకపోవడంతో ఎక్కువ భాగం పర్యావరణంలోకి ప్రవేశించి కోలుకోలేని నష్టాన్ని కలిగిస్తున్నట్టు నివేదిక చెబుతోంది. ఇందులో దాదాపు ఐదో వంతు (18 శాతం) భారత్ నుంచే వస్తుండటం గమనార్హం. ఈ క్రమంలోనే చైనాలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువగా వస్తున్నప్పటికీ అక్కడి రీసైక్లింగ్ వ్యవస్థ ద్వారా వాటిని నియంత్రిస్తున్నట్టు నివేదిక స్పష్టం చేసింది. దక్షిణాసియా, సబ్-సహారా ఆఫ్రికా, ఆగ్నేయాసియా దేశాల్లోనే ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువగా ఉన్నట్టు పరిశోధకులు గుర్తించారు. భారత్ తర్వాత నైజీరియా, ఇండోనేషియా, చైనా ప్లాస్టిక్ ఉద్గారాల్లో పోటీపడుతున్నాయి. యూకే మాత్రం 4 వేల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలతో 135వ ర్యాంకు పొందింది.

**ఆరోగ్యానికి ముప్పు :** ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్లాస్టిక్ కాలుష్య కారకాలకు కారణం అవుతోంది. జనాభా పెరుగుదలకు తోడు ఆదాయ వనరులు పెరగడంతో విలాసాల జీవితం దగ్గరవుతోంది. ఫలితంగా ఎక్కువ వ్యర్థాలు బయటకొస్తున్నాయి. దీంతో దేశంలో వ్యర్థాల నిర్వహణను చేపట్టడం సవాల్‌గా మారింది. దేశంలో డంపింగ్ యార్డుల్లో చెత్త కుప్పలుగా పేరుకుపోతోంది. ఇక్కడ సగటున ప్రతి వ్యక్తి రోజుకు 0.12 కేజీల వ్యర్థాలను ఉత్పత్తి చేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. అయితే, దేశంలో 95 శాతం వ్యర్థాలను సేకరిస్తున్నట్టు చెబుతున్నప్పటికీ.. వీటిలో గ్రామీణ ప్రాంతాలు, విచ్చలవిడిగా తగలబెడుతున్న వ్యర్థాలు, అనధికారికి రీసైక్లింగ్‌లోని వ్యర్థాలను లెక్కించడం లేదని అధ్యయనం పేర్కొనడం గమనార్హం. మరోవైపు ప్లాస్టిక్‌ను బహిరంగంగా కాల్చడం ద్వారా కార్బన్ మోనాక్సైడ్ వంటి విషపూరిత రసాయనాలు విడుదల అవుతున్నాయి. ఇవి శ్వాసకోశ వ్యాధులు, గుండె జబ్బులు, కేన్సర్ సహా అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తోంది.

**20 దేశాల నుంచే 69 శాతం వ్యర్థాలు :** ప్రపంచంలో 69 శాతం వ్యర్థాలు 20 దేశాల నుంచే వస్తున్నట్టు అధ్యయనం నమోదు చేసింది. ఇందులో 4 తక్కువ ఆదాయ, 9 తక్కువ మధ్య ఆదాయ, 7 ఉన్నత మధ్య ఆదాయ దేశాలున్నాయి. అధికాదాయ దేశాలలో ప్లాస్టిక్ వ్యర్థాల ఉత్పత్తి రేటు ఎక్కువగా ఉంది. మరోవైపు ప్రపంచంలో రీసైక్లింగ్ చేయని ప్లాస్టిక్‌లో దాదాపు 43 శాతం చెత్తగా మారి పర్యావరణాన్ని కలుషితం చేస్తోంది. అయితే.. అత్యంత ప్లాస్టిక్ ఉద్గారాలను విడుదల చేస్తున్న దేశాల్లో చైనా నాలుగో స్థానంలో ఉంటే.. అక్కడ సగటున రోజులో ఒక వ్యక్తి ఉత్పత్తి చేస్తున్న వ్యవర్థాలు తక్కువగా ఉండటంతో 153వ స్థానంలో నిలిచింది. ఈ విషయంలో భారత్ 127వ స్థానంలో ఉంది.

## బీసీ బంద్ .. దీపావళికి వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు



సికింద్రాబాద్: బీసీ బంద్ నేపథ్యంలో జూబ్లీ బస్టాండ్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. భాజపా ఎంపీ ఈటల రాజేందర్ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జూబ్లీ బస్ స్టేషన్‌లో బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. మరోవైపు దీపావళి పండుగతో పాటు వారాంతపు సెలవులు ఉండడంతో వివిధ జిల్లాలకు వెళ్లాల్సిన ప్రయాణికులతో జేబీఎస్‌లో రద్దీ పెరిగింది. ముందస్తు సమాచారం లేకపోవడంతో బస్ స్టేషన్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీలైనంత త్వరగా బస్సులను ప్రారంభించాలని కోరుతున్నారు. కుటుంబ సభ్యులు, చిన్నారులు, వయోవృద్ధులతో గంటల తరబడి బస్ స్టేషన్‌లో వేచి ఉన్నట్లు ప్రయాణికులు చెబుతున్నారు. మరోవైపు ప్రధాన బస్టాండ్ ఎంజీబీఎస్‌లోనూ ప్రయాణికులు బస్సులు లేక పడిగాపులు కాస్తున్నారు. కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, విజయవాడ, ఖమ్మం, సిద్దిపేట, సూర్యాపేట, నల్గొండ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సిన వారు బస్సులు దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఇదే అదనుగా క్యాబ్ డ్రైవర్లు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారు. దీంతో ఆర్టీసీ బస్సుల కోసం ప్రయాణికులు బస్టాండ్లలో గంటల కొద్దీ నిరీక్షిస్తున్నారు.

## పార్టీ పదవులపై తుది కసరత్తు.. లోకేశ్ పదవిపై నేడే ప్రకటన?



అధికార తెలుగుదేశం పార్టీలో సంస్థాగత పదవుల పంపకంపై కసరత్తు ముమ్మరంగా సాగుతోంది. గత ఏప్రిల్ నెలలోనే పూర్తి చేయాల్సిన ఈ ప్రక్రియ అనేక కారణాలతో వాయిదాల మీద వాయిదాలు పడుతోంది. దీంతో ఈ నెలలో ఎట్టి పరిస్థితుల్లోనూ తేల్చేయాలని డిసైడ్ అయిన పార్టీ అధినేత చంద్రబాబు శనివారం మంగళగిరిలో పార్టీ ప్రధాన కార్యాలయంలో సీనియర్లతో చర్చలకు సిద్ధమయ్యారు. ముఖ్యమంత్రి షెడ్యూల్ లో ఈ రోజు మూడు గంటల పాటు పార్టీ కార్యక్రమాలకే కేటాయించడంతో పార్టీ కార్యవర్గంపై కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది.

ఏటా మే నెలలో నిర్వహించే మహానాడులో తెలుగుదేశం పార్టీ సంస్థాగత కమిటీల ప్రకటన ఉంటుంది. మే నెలకు ముందుగానే గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో కమిటీలను నియమించి మహానాడులో వాటికి ఆమోదిస్తారు. ఇక మహానాడుకు హాజరయ్యే ప్రతినిధులు రాష్ట్ర, జాతీయ కమిటీలను ఎన్నుకుంటారు. గత 30 ఏళ్లుగా పార్టీ అధినేత చంద్రబాబు అధ్యక్షుడిగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. గత మే నెలలో జరిగిన మహానాడులో అధినేత చంద్రబాబును మరోమారు పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఇక రాష్ట్ర కమిటీల ఎంపిక బాధ్యతను అధ్యక్షుడికే అప్పగిస్తూ తీర్మానం చేశారు. అయితే ఈ సారి రాష్ట్ర కమిటీ ఎంపికకు మరో అడ్డంకి కూడా ఉందని అంటున్నారు. జిల్లా కమిటీల ఎంపిక పూర్తికాకపోవడంతో రాష్ట్ర కమిటీ నియామకం సాధ్యమవలేదని అంటున్నారు. పార్టీ అధికారంలో ఉండటం, గతం కన్నా సంస్థాగతంగా బలం పుంజుకోవడం, మరో ఆరు నెలల్లో స్థానిక ఎన్నికలు జరుగుతున్నందున పార్టీ జిల్లా అధ్యక్షుల పదవులకు డిమాండ్ ఏర్పడింది. ఇదే సమయంలో గత ప్రభుత్వంలో ఇబ్బందులు ఎదుర్కొన్నవారు, జైళ్లకు వెళ్లినవారికి పార్టీ పదవుల్లో ప్రాధాన్యమివ్వాలని అధిష్టానం సూచించింది. అయితే జిల్లాల్లో పరిస్థితులు వేరుగా కనిపిస్తున్నాయి. గతంలో ఇబ్బందులను అధిగమించి పోరాడిన వారు కన్నా, తమ మాటకు విలువనిచ్చేవారిని జిల్లా అధ్యక్షులుగా నియమించుకునేలా మంత్రులు, ఎమ్మెల్యేలు పావులు కదుపుతున్నారని అంటున్నారు. దీంతో మెజార్టీ జిల్లాల్లో సంస్థాగత కమిటీల ఎంపిక కొలిక్కిరాలేదు. జిల్లాల్లో సమన్వయం సాధించడానికి పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు వర్ల రామయ్య ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ప్రభుత్వ సలహాదారు షరీఫ్, మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవి, సవిత, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావును నియమించారు. అయితే వీరి మధ్యవర్తిత్వం కూడా పనిచేయకపోవడంతో చాలా జిల్లాల్లో కమిటీల ఎంపిక పూర్తికాని పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో అధినేత చంద్రబాబు పార్టీపై ఫోకస్ చేయడం ఆసక్తికరంగా మారింది. పార్టీ కమిటీల ఎంపిక కోసమే ఆయన కసరత్తు చేయనున్నారని, అందుకే ప్రభుత్వ పనులు అన్నీ పక్కన పెట్టి పార్టీకి 3 గంటల సమయం కేటాయించారని అంటున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత పార్టీ కోసం ఇంత సమయం కేటాయించలేదని నేతలు గుర్తుచేస్తున్నారు. పార్టీ రాష్ట్ర కమిటీతోపాటు పేచీగా మారిన జిల్లా కమిటీలపైనా ఈ రోజు ఫైనల్ డెసిషన్ తీసుకునే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు పార్టీకి భావి నేతగా పగ్గాలు చేపట్టున్న యువనాయకుడు లోకేశ్ పదవిపైనా ఈ రోజే నిర్ణయం తీసుకుంటారనే ప్రచారం కూడా తెరపైకి వచ్చింది. మహానాడు సమయంలోనే యువనేత లోకేశ్ ను పార్టీ వర్కింగు ప్రెసిడెంటుగా నియమించాలని డిమాండ్ వినిపించింది. పార్టీ భావి నేతగా లోకేశ్ ను ప్రమోట్ చేయాలంటే ఇప్పుడే ఆయనకు బాధ్యతలు బదిలీ చేయాలని సీనియర్లు సూచిస్తున్నారు. అయితే పార్టీలో ఇంతవరకు వర్కింగు ప్రెసిడెంట్ పదవి లేకపోవడంతో కొత్తగా నియామకంపై ఎలా ముందుకు వెళ్లాలనేది చర్చనీయాంశంగా మారింది. ఈ కారణంగానే మహానాడులో లోకేశ్ పదవిపై ప్రకటన చేయలేదని అంటున్నారు. అయితే మహానాడు తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార విధుల్లో బిజీ అయిపోవడంతో లోకేష్ పదవిపై ప్రకటన కూడా తెరమరుగైంది. ఇక ఈ రోజు పార్టీ కమిటీలపై కసరత్తు మొదలుపెట్టనందున వర్కింగు ప్రెసిడెంటుగా లోకేశ్ నియామకంపైనా తుది నిర్ణయం తీసుకుంటారని అంటున్నారు. దీపావళి సందర్భంగా ఈ ప్రకటన ఉంటుందా? లేక మరో మంచి ముహూర్తం చూసుకుని ప్రకటిస్తారా? అనేదే సస్పెన్స్ గా మారింది.

## ఆకాశాన్ని చూస్తున్న బంగారం ధరలు.. నిత్యం పెరగడానికి అసలు కారణం?



భారతదేశంలో అత్యంత ఖరీదైనటువంటి ఆభరణాల్లో బంగారం కూడా ఒకటి.. అయితే ఈ బంగారంపై మోజు ఇప్పుడు వచ్చింది కాదు.. రాజులు పాలించిన కాలం నుండే బంగారు ఆభరణాలకు ఎంతో విలువ ఉండేది. ముఖ్యంగా రాజులు బంగారు ఆభరణాలను, బంగారాన్ని వారి సంపదగా చూసుకునేవారు. ఆనాటి కాలం నుంచి ఈనాటి టెక్నాలజీ కాలంలో కూడా బంగారం వ్యాపారం విషయంలో ఏమాత్రం తగ్గడం లేదు. బంగారం ధర పెరుగుతూనే వస్తుంది తప్ప తగ్గిన దాఖలాలు అయితే కనిపించడం లేదు. అలాంటి బంగారం ప్రస్తుతం లక్షల రూపాయల్లో ధర పలుకుతోంది. అయినా దీన్ని కొనడంలో మాత్రం జనాలు అస్సలు తగ్గడం లేదు. ముఖ్యంగా బంగారం అంటే ఆడవారికి ప్రీతిపాత్రం..వారు ఒంటినిండా ఆభరణాలు వేసుకొని ఎంతో మురిసిపోతారు. పెళ్లి జరిగినా.. పుట్టినరోజు వేడుక జరిగినా.. అసలు ఏ ఫంక్షన్ జరిగినా ..ఆడవారికి ఒంటినిండా బంగారం ఉండాల్సిందే.. ఇక బంగారాన్ని ఈ రోజుల్లో మగవారు కూడా ధరిస్తున్నారు కానీ ఆడవాళ్లు వేసుకున్నంత బంగారం మగవారు ధరించలేరు.. అందుకే బంగారం రేటు దినదినం పెరుగుతూ వస్తోంది. అయితే బంగారం ధర ఇంత పెరగడానికి కొన్ని ప్రధాన కారణాలు ఉన్నాయి..1932 నుంచి మొదలు 2025 వరకు బంగారం ధర ఎప్పుడు తగ్గింది? ఎప్పుడు పెరిగింది? అనేది ఎప్పుడు చూద్దాం.. 1932 కాలంలో గ్రేట్ డిప్రెషన్ వల్ల అమెరికా స్టాక్ మార్కెట్ లో బ్యాంకులు అన్ని కుప్పకూలిపోయాయి. ప్రపంచమంతా దీని ప్రభావం పడింది. దీంతో బంగారం ధరలు పెరిగాయి. ఆ తర్వాత రెండో ప్రపంచ యుద్ధ సమయంలో చాలా దేశాల్లో కరెన్సీ విలువలు పతనమయ్యాయి. దీంతో చాలా కేంద్ర బ్యాంకులు బంగారం నిలువలను పోగేయడం ప్రారంభించింది. 1971లో అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ బ్రేటన్ ఉడ్స్ సిస్టం రద్దు చేశారు. దీంతో డాలర్లను పసిడిలోకి మార్చబోతున్నారని ప్రచారం జరిగింది. ఆ సమయంలో బంగారం రేటు విపరీతంగా పెరిగింది. 2008 నుంచి 2011 వరకు లేమ్యాన్ బ్రదర్స్ దివాలా తీయడంతో ప్రపంచ ఆర్థిక సంక్షోభం ఏర్పడింది. దీంతో సురక్షిత పెట్టుబడి సాధనంగా బంగారాన్ని ఎంచుకోవడంతో దాని ధర అమాంతం పెరిగింది. ఆ తర్వాత 2020లో కోవిడ్ ప్రపంచాన్ని అతలాకుతలం చేసింది. దీంతో చాలా దేశాలు ఆర్థికంగా కృంగిపోయాయి. ఆ సమయంలో కూడా బంగారం ధరలు పెరిగాయి. అయితే ప్రస్తుతం 2025.. ఇప్పుడు కూడా బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి.. దీనికి ప్రధాన కారణం రష్యా, ఉక్రెయిన్ యుద్ధం వల్ల చాలా దేశాల కరెన్సీ విలువలు క్షీణించాయి. దీనికి తోడు అమెరికాకు అధ్యక్షుడిగా ట్రంప్ వచ్చిన తర్వాత సుంకాలు భారీగా పెంచారు. దీంతో ఆర్థిక భద్రత కోసం వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోలు చేస్తూ నిలువలు పెంచుకుంటున్నాయి. దీనివల్ల బంగారం ధర విపరీతంగా పెరుగుతోందని చెప్పవచ్చు. ప్రస్తుతం బంగారం రేట్లు 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1.20-1.30 లక్షల రూపాయలు ఉంది. రాబోవు రోజుల్లో 2 లక్షల రూపాయలకు చేరినా కానీ ఆశ్చర్యపోనక్కర్లేదని బంగారం వ్యాపార నిపుణులు అంటున్నారు.

## టీడీపీ నేత మాధవి మారాలి.. లేకపోతే కష్టమేనా ..!

కడప ఎమ్మెల్యేగా ఉన్న రెడ్డప్ప గారి మాధవి రెడ్డి పరిస్థితి నానాటికి ఇబ్బందిగా మారుతోంది అన్నది టిడిపిలో జరుగుతున్న చర్చ. సాధారణంగా నియోజకవర్గంలో ఆమె ఫైర్ బ్రాండ్ గా వ్యవహరిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. గత ఎన్నికల సమయంలో తొలిసారి విజయం దక్కించుకున్న మాధవి రెడ్డి గెలిచినా తర్వాత చాలా దూకుడుగా వ్యవహరించారు. వైసిపి నేతలపై చాలా తీవ్రంగా స్పందించారు. ఎన్నికలకు ముందు వచ్చిన ఆరోపణలపై కేసులు కూడా నమోదు చేయించి, కొందరిని జైలుకు కూడా పంపారు. సరే రాజకీయాల్లో ఇదంతా కామన్ గా జరిగే ప్రక్రియ. అయితే సొంత పార్టీ నాయకులను దూరం పెట్టడం కొన్ని కొన్ని వర్గాలను దూరం చేసుకోవడం అన్నది ఏ నాయకులకు కూడా సరైన విధానం అనిపించుకోదు. ముఖ్యంగా వైసీపీకి బలమైన ఓటు బ్యాంకు ఉన్న కడప వంటి నియోజకవర్గంలో మరోసారి విజయం దక్కించుకోవాలంటే మళ్ళీ మళ్ళీ అన్ని వర్గాలను చెరువ చేసుకోవాలి. ప్రతి ఒక్కరినీ తనవారిగా చూడాలి. వైసీపీ నాయకుల మాట ఎలా ఉన్నప్పటికీ టిడిపిలో ఉన్న నాయకులను అయినా మాధవి తనవారిగా చూసుకోవాల్సిన అవసరం ఉంది. కానీ కొన్నాళ్లుగా ముస్లిం మైనారిటీ ప్రాబల్యం ఎక్కువగా ఉన్న ఈ నియోజకవర్గంలో ఆ వర్గానికి చెందిన టిడిపి నేతలు ఎమ్మెల్యే పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. వీరంతా టిడిపి వాళ్ళే కావడం, సొంత నాయకురాలి వ్యవహారం పైనే విమర్శలు చేయటం ఆసక్తిగా మారింది. అంతేకాదు ఇటీవల కడపలోని పెద్ద దర్గాలో ముస్లిం మైనారిటీ కి చెందిన టిడిపి నేతలు సుమారు 900 మంది దాకా వచ్చి మాధవి రెడ్డికి మంచి ఆలోచనలు కలిగించాలంటూ ప్రార్థనలు చేయటం మరింత చిత్రంగా ఉంది. ఈ విషయం ఇప్పుడు జిల్లాలో చర్చకు కూడా వస్తుంది. అంతేకాదు వీరంతా కలిసి కమలాపురం నేత టిడిపి సీనియర్ నాయకుడు పుత్త నరసింహారెడ్డి దగ్గరికి వెళ్లారు. తమను, తమ సమస్యలను పట్టించుకోవాలని పార్టీ అధిష్టానానికి చెప్పాలంటూ నరసింహారెడ్డికి విన్నవించటం మరో చిత్రమైన విషయం. మరి ఏం జరుగుతుంది? కీలకమైన ముస్లిం మైనారిటీ వర్గాన్ని మాధవి దూరం చేసుకుని ఏం సాధించాలని అనుకుంటున్నారనేది ప్రశ్న. దూకుడుగా ఉండడం తప్పు కాదు. ప్రజల సమస్యలు పట్టించుకోవడం తప్పు కాదు. ప్రజల మధ్య ఉండడం కూడా తప్పు కాదు. కానీ, వర్గాలకు వర్గాలనే దూరం చేసుకునేలాగా రాజకీయాలు చేయడం వల్ల భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయన్నది సీనియర్లు చెబుతున్న మాట. దీనిపై ఇప్పటివరకు అటు పార్టీ అధిష్టానం కాని ఇటు మాధవి రెడ్డి గాని స్పందించలేదు.



## డ్వాక్రా మహిళకు రూ.1.25 కోట్ల రుణం.. తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఇదే అత్యధికం!

బ్యాంకుల నుంచి రూ.లక్ష, రెండు లక్షల రుణం కావాలంటేనే నానా తిప్పలు ఎదుర్కోవాల్సివుంటుంది. ఐదెంకల జీతం, మంచి సిబిల్ స్కోరు, ష్యూరిటీలు ఉన్న వారికి రూ.5 నుంచి రూ.10 లక్షలు రుణాలిస్తారు. అదే కోటి రూపాయలు రుణం తీసుకోవాలంటే సామాన్యులకు సాధ్యమా? అంటే అసాధ్యమనే చెప్పాలి. కానీ, ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన "వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్" కార్యక్రమం ఈ అసాధ్యాన్ని సుసాధ్యం చేసింది. "ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్" (PMFME) అనే పథకం ద్వారా డ్వాక్రా మహిళకు అక్షరాలా ఒక కోటి పాతిక లక్షల రూపాయల రుణం మంజూరు అయ్యేలా చేసింది. దేశంలోని అసంఘటిత రంగంలో ఉన్న చిన్న ఆహారశుద్ధి పరిశ్రమలను ప్రోత్సహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం PMFME పథకాన్ని తీసుకువచ్చింది. ఈ స్కీం ద్వారా అసంఘటిత రంగంలో ఉన్న ఆహార శుద్ధి పరిశ్రమలకు ఊతమివ్వడం, ఆర్థిక భరోసా కల్పించి ఆయా యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యం పెంచుకునేలా చేయూత అందించాలని నిర్ణయించింది. అర్హులైన వ్యక్తులు లేదా సంస్థలకు మొత్తం ప్రాజెక్టు వ్యయంలో 35 శాతం లేదా గరిష్టంగా రూ.పది లక్షల మేర సబ్సిడీ ఇవ్వాలని గతంలోనే నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా)కు మద్దతు ఇవ్వాలని భావించి ఒక్కో సభ్యురాలికి రూ.40 వేల మూల ధనం మంజూరు చేయనుంది. ఒక జిల్లా-ఒక ఉత్పత్తి విధానం తీసుకువచ్చి వాల్యూ చైన్ అభివృద్ధి చేయాలని కేంద్రం భావించింది. అయితే ఈ స్కీమును కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమర్థంగా వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. రాష్ట్రంలో ఉత్పాదక రంగాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు "వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్" తీసుకువచ్చారు. ఈ పథకం కింద మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించి మెప్మాకు బాధ్యతలు అప్పగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల ప్రకారం మహిళలకు రుణాలు ఇచ్చే విషయమై బ్యాంకర్లతో సంప్రదిస్తున్న అధికారులు మంగళగిరికి చెందిన ఓ మహిళకు రూ.కోటి 25 లక్షల రుణం అందేలా చర్యలు తీసుకున్నారు. యువ నేత లోకేశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరికి చెందిన శ్రీ సాయి కృష్ణ స్వయం సహాయక సంఘం సభ్యురాలు వై.మాధురి తన నెయ్యి ఉత్పత్తుల పరిశ్రమ అభివృద్ధికి PMFME కింద రూ.కోటి 25 లక్షల రుణానికి అర్హత సాధించారు.

## ఈసారి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం... ఏపీలో బుధవారం నుంచి భారీవర్షాలు

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) ఒక ముఖ్యమైన హెచ్చరిక జారీ చేసింది. బుధవారం నుంచి రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం దీనికి కారణంగా పేర్కొంది. ఈ మేరకు ఏపీఎస్‌డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వివరాలను వెల్లడించారు. ఉపరితల ఆవర్తన ప్రభావంతో మంగళవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇది మరింత బలపడి గురువారం నాటికి దక్షిణమధ్య, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారవచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. దీని ప్రభావంతో ఆదివారం నుంచే పలు ప్రాంతాల్లో వర్షాలు మొదలవుతాయని ఆయన చెప్పారు. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని పేర్కొన్నారు. మిగిలిన జిల్లాల్లోనూ అక్కడక్కడా తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని వివరించారు.



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకించండి



**కందుకూరు,అక్టోబర్ 18, కాకతీయ:** మండల పరిధిలోని పాలూరు, దొండపాడు పంచాయతీలలో శనివారం వైసిపి ఆధ్వర్యంలో రచ్చబండ మరియు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే కలిగే నష్టాలను గురించి వివరించారు. కోటి సంతకాల సేకరణలో బాగంగా వారి నుంచి సంతకాలు సేకరించారు.అనంతరం గ్రామ కమిటీల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదర రమేష్ బాబు,జిల్లా పార్టీ జనరల్ సెక్రటరీ మరియు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తోకల కొండయ్య, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ చీమల వెంకట రాజా, గ్రామ వైఎస్ఆర్‌సిపి నాయకులు వాకా శ్రీనివాసుల రెడ్డి,పులిచెర్ల గోపాల్ రెడ్డి, నెల్లూరు జిల్లా వైఎస్ఆర్‌సిపి సోషల్ మీడియా వైస్ ప్రెసిడెంట్ మదన్ మోహన్ రెడ్డి, కందుకూరు మండల వైఎస్ఆర్‌సిపి సోషల్ మీడియా ప్రెసిడెంట్ పులిచర్ల పవన్ కుమార్ రెడ్డి, కందుకూరు మండల యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ బొల్లి బోయిన వేణుగోపాల్ మరియు దొండపాడు గ్రామం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**గుడ్లూరు,అక్టోబర్ 18, కాకతీయ:** రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కందుకూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పర్యవేక్షణలో మండలంలోని చిన్నలాటరపి పంచాయతీ నందు,మండల పార్టీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల,ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ,కోటి సంతకాల సమీకరణ మరియు రచ్చబండ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల కలిగే ఇబ్బందులను ప్రజలకు వివరించారు. వారి వద్ద నుండి సంతకాలు సేకరించారు.మండల మరియు గ్రామ పార్టీకి సంబంధించిన కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో గుడ్లూరు మండల ఎంపీపీ పులి రమేష్,వైస్ ఎంపీపీ మోరబోయిన శ్రీరాములు,బిల్లా రమణయ్య, కాపులూరి సుబ్బారాయుడు,రాష్ట్ర ప్రచారకమిటి సభ్యులు చెరుకూరి బ్రాహ్మయ్య నియోజకవర్గం స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు కర్పూరపు అశోక్,నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జ్ కాపులూరి మధుసూదన్, మండల ఉపాధ్యక్షులు కాట్రగడ్డ వెంకట్రావు, చిన్నలాటరపి పంచాయతీ నాయకులు మాలకొండారెడ్డి, విగ్నేష్, నాగేశ్వరావు, మల్లికార్జున రెడ్డి,అంకయ్య,మహేష్,శివ, నాగరాజు, వెంకటేశ్వర్లు రాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ 2.0 ద్వారా మధ్యతరగతి ప్రజలకు అనేక ప్రయోజనాలు

### ఆర్ టి ఓ టి వి యన్ లక్ష్మి




**కందుకూరు,అక్టోబర్ 18, కాకతీయ:** జి ఎస్ టి 2.0 సూపర్ సేవింగ్స్ పై శనివారం కందుకూరు రవాణా శాఖ అధికారిణి టి వి యన్ లక్ష్మి ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు బైక్ మరియు ట్రాక్టర్ వాహనములతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్టీవో లక్ష్మీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జి ఎస్ టి 2.0 విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా మధ్యతరగతి ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఈ విధానం వలన సగటున వాహనంపై ఇంతమునుపు ఉన్న జి ఎస్ టి 28 శాతం నుండి 18 శాతం తీసుకురావడం వలన ప్రజలు ఎంతో లబ్ది పొందగలరని తెలియచేశారు.మోటార్ సైకిల్ షో రూమ్స్ నందు జీఎస్టీ ద్వారా లబ్ధి పొందిన వారికి లక్కీ డిప్ ద్వారా బహుమతులు అందజేయడం అందజేశారు.ఈ కార్యక్రమంలో కందుకూరు ఎంవిఐ జె.అనిల్ కుమార్, జీఎస్టీ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ యానాది, ఆర్టీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి నాయకుడు ప్రసాద్ కు పార్టీ నాయకుల నివాళి



**ఉలవపాడు,అక్టోబర్ 18, కాకతీయ:** మండలంలోని భీమవరం గ్రామంలో అంబేద్కర్ నగర్ నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంతగాని ప్రసాద్ శనివారం తెల్లవారుజామున మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసాదు పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించి, నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు, రాష్ట్ర వైఎస్సార్ సీపీ సంయుక్త కార్యదర్శి వెలిచెర్ల ధన కోటి, నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు పాలవల్లి అమర్నాథ్ రెడ్డి సురేందర్ రెడ్డి ,మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ దస్తగిరి మండల వైయస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు సుదర్శి శ్రీహరి, మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఆలూరి మధు తదితరులు పాల్గొన్నారు.

## భావితరాల వారికి మంచి గాలి, మంచినీరు అందించడం మన అందరి నైతిక బాధ్యత

- స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్‌లో భాగంగా ప్రజల్లో శుభ్రత, పర్యావరణ అవగాహన
- ఎన్టీఆర్ రైతు బజారులో అవగాహన సమావేశం
- ప్రతి నెల మూడవ శనివారం "స్వచ్ఛ దివస్" కార్యక్రమం ఏర్పాటు
- జాతీయ వినియోగదారుల సమాఖ్య ఉపాధ్యక్షులు డాక్టర్ చదలవాడ హరిబాబు




**గుంటూరు క్రైం, కాకతీయ, అక్టోబరు 18:** స్వచ్ఛ భారత్ మిషన్‌కు అనుసంధానంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్" కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఉదయం 11 గంటలకు బస్టాండ్ వద్ద గల ఎన్టీఆర్ రైతు బజారులో అవగాహన సమావేశం జరిగింది. కార్యక్రమానికి జాతీయ వినియోగదారుల సమాఖ్య ఉపాధ్యక్షులు డాక్టర్ చదలవాడ హరిబాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. డాక్టర్ హరిబాబు మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం జరగబోయే స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఇది నా బాధ్యత కాదు అనే మనస్తత్వాన్ని విడిచిపెట్టాలి. మన ఊరు, మన పర్యావరణం పరిశుభ్రంగా ఉండేలా ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత తీసుకోవాలి. స్వచ్ఛత అంటే కేవలం చెత్త తొలగించడం కాదు అది మన జీవన విధానం కావాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సోలార్ సబ్సిడీ పథకంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. ప్రతి ఇంట్లో సోలార్ ప్యానెల్స్ అమర్చుకుంటే కరెంట్ బిల్లులు తగ్గుతాయి. ప్రకృతి ద్వారా ఉచితంగా లభించే ఈ శక్తిని మనం వినియోగిస్తే విద్యుత్ ఆదా అవుతుంది, పర్యావరణానికి కూడా మేలు జరుగుతుందని తెలిపారు. జిల్లా వినియోగదారుల ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులు చెకూరి రాజశేఖర్ మాట్లాడుతూ మన ఇళ్ల వద్ద నగరపాలక సంస్థ సిబ్బంది సేకరిస్తున్న వ్యర్థాలను శుద్ధి చేసి, ప్రభుత్వం ఆధ్వర్యంలో మిల్లెట్స్ ఉత్పత్తి చేసే పరిశ్రమను నగర పరిసర ప్రాంతంలో నిర్మిస్తున్నందుకు మేము కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఇది చెత్తను సంపదగా మార్చే ప్రయత్నానికి మంచి ఉదాహరణనని పేర్కొన్నారు. డాక్టర్ హరిబాబు తన ప్రసంగంలో వ్యవసాయంలో పెరుగుతున్న రసాయన వినియోగంపై ఆందోళన వ్యక్తం చేస్తూ అన్నారు. వరి వంటి కమర్షియల్ పంటలలో అధిక మోతాదులో పురుగుమందులు వాడటం వలన వాయు కాలుష్యం ఏర్పడి ప్రజల ఊపిరితిత్తులు దెబ్బతింటున్నాయి. భావితరాల వారికి మంచి గాలి, మంచినీరు అందించడం మన అందరి నైతిక బాధ్యతని చెప్పారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ఎస్టేట్ ఆఫీసర్ శ్రీమతి స్వప్న వందన సమర్పణ చేశారు. అనంతరం రైతు బజారులోని రైతులు, పూల వ్యాపారులు, వినియోగదారులు కలిసి "పరిశుభ్రతే ప్రగతి" అనే ప్రతిజ్ఞ చేశారు. తరువాత పాల్గొన్న ప్రజలు మరియు విద్యార్థులతో కలిసి బస్టాండ్ ప్రధాన రోడ్డు మీదుగా స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. ప్రజల్లో పర్యావరణం పట్ల బాధ్యత, చెత్త వర్గీకరణ, మరియు పునర్వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, స్వచ్ఛ భారత్ సిబ్బంది, రైతు బజారు నిర్వాహకులు, మరియు సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## త్రిపురాంతకం మండలంలోని నాయకులు నూనె శరభారెడ్డి తో పాటు పలువురు కార్యకర్తలను పరామర్శించిన ఎమ్మెల్యే తాటిపర్తి





**త్రిపురాంతకం అక్టోబర్ 18 కాకతీయ:** త్రిపురాంతకం మండలంలోని మిరియంపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ మాలపోలు శ్యామ్ వాళ్ళ తండ్రి మాలపోలు సుబ్బయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా గుంటూరు లో శస్త్ర చికిత్స చేయించుకున్నారు .విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ ఆయన గృహానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తగా ఉండాలని ధైర్యంగా ఉండాలని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు తరువాత గణపవరం గ్రామంలోని మందా .పేరయ్య ఇటీవల బైక్ యాక్సిడెంట్ లో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చంద్రశేఖర వాళ్ళ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అలాగే గణపవరంగ్రామానికి చెందిన సీనియర్ నాయకులు నూనె శరభ రెడ్డి ఇటీవల కళ్ళ ఆపరేషన్ చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాళ్ళ గృహానికి వెళ్లి వారిని పరామర్శించి ధైర్యంగా ఉండాలని పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం మండల కన్వీనర్ సింగారెడ్డి పోల్ రెడ్డి త్రిపురాంతకంజెడ్పిటిసి మాకం జాన్ పాల్ అలాగే ఎర్రగొండపాలెం జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్ ఎర్రగొండపాలెం మండల కన్వీనర్ ఏకుల ముసలా రెడ్డి . జిల్లా కార్యదర్శి బాలకోటి రెడ్డి లేళ్లపల్లి మాజీ సర్పంచ్ మురారి .యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ల కృష్ణారెడ్డి మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు సరళ అలాగే రంగబాబు పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే,సబ్ కలెక్టర్






**కందుకూరు,అక్టోబర్ 18, కాకతీయ:** పట్టణంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా టి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్ దామెర హిమవంశీతో కలిసి మొక్కలు నాటారు.స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ టి.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాల వద్ద నుంచి ఆర్.టి.సి. డిపో వరకు భారీ సైకిల్ ర్యాలీ కొనసాగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛ కార్యక్రమంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలని ప్రతినెల మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. దానికి అనుగుణంగా కందుకూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజలు తమ తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.తద్వారా అనారోగ్య సమస్యలు దూరం అవుతాయన్నారు.ప్రతి గ్రామంలో చెట్ల పెంపకం ద్వారా పర్యావరణాన్ని పెంపొందించి, ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే తెలియజేశారు.సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో నిర్వహించాలన్నారు. తద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ర్యాలీ అనంతరం ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, టి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ మరియు జూనియర్ కాలేజీ అధ్యాపకులు,పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మరియు వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, బి.జె.పి. నియోజకవర్గ కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, బి.జె.పి. నాయకులు వరప్రసాద్, పార్టీ నాయకులు నార్నే రోశయ్య, పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, గడ్డం మాలకొండయ్య, వడ్డెళ్ళ రవిచంద్ర, మహేంద్ర, నారాయణం రాధాకృష్ణమాచార్యులు, మంచిరాజు మురళి, నందనవనం రామ సుబ్బారావు, చందూరు మాల్యాద్రి, పువ్వాడ నరసింహారావు, గుమ్మా శివ, కూటకూళ్ళ కళ్యాణ్, నల్లూరి సూర్యనారాయణ, రమణ (సాయి రమణ ఎలక్ట్రానిక్స్), వలేటి వెంకటేశ్వర్లు, చదలవాడ కొండయ్య, గోచిపాతల మోషే, రెబ్బవరపు మాల్యాద్రి, ముచ్చు వేణు, షేక్ సలాం, కొత్తూరు వెంకట సుధీర్, కొత్తూరు వెంకట సుధాకర్, షేక్ రూబీ, పులి నాగరాజు, చుండూరి శ్రీను, భవనాసి వెంకటేశ్వర్లు మరియు అన్ని వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కూటమి నేతలు,కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన.. ఎందుకంటే!

ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ లో పాల్గొనాల్సిందిగా ఆస్ట్రేలియా ప్రభుత్వం తరపున ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ గత నెలలో మంత్రి లోకేష్ కు ఆహ్వానం పంపారు. దీనిని గతంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న మోడీ అందుకున్నారు. తర్వాత.. రాజకీయ నాయకుల్లో అందుకున్న నేత నారా లోకేష్ మాత్రమే కావడం గమనార్హం. రాష్ట్రంలోని తన శాఖ ద్వారా.. మానవ వనరులు, సాంకేతిక, ఆర్థికాభివృద్ధి రంగాల్లో తీసుకువచ్చిన సంస్కరణలను ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం.. ఈ మేరకు స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ లో భాగస్వామ్యం కావాలని మంత్రి నారా లోకేష్ ను కోరింది. దీనిలో భాగంగా మంత్రి లోకేష్ ఈ నెల 19 నుంచి 24 వరకు ఆస్ట్రేలియాలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా ఆయన వివిధ యూనివర్సిటీలను సందర్శించి అక్కడి అధునాతన విద్యావిధానాలపై అధ్యయనం చేస్తారు. దీంతోపాటు నవంబర్ 14,15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ విజయవంతం చేయాలని కోరుతూ రోడ్ షోల్లో పాల్గొంటారు. ఆస్ట్రేలియా కాలమానం ప్రకారం 19వ తేదీ ఉదయం 11.30 గంటల ప్రాంతంలో



సిడ్నీ చేరుకుంటారు. సాయంత్రం 5 నుంచి 8 గంటల వరకు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్స్ ఆవరణలో తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొంటారు. 20వ తేదీ ఉదయం 9 గంటలకు రాండ్విక్ లోని యూనివర్సిటీ ఆఫ్ న్యూసౌత్ వేల్స్ ను సందర్శిస్తారు. పార్లమెంట్ హౌస్ ఆవరణలో ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులతో నిర్వహించే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో పాల్గొంటారు. 21న పర్రమట్టలో సీఫుడ్స్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా నిర్వహించే సెంటర్ ఫర్ ఆస్ట్రేలియా ఇండియా రిలేషన్స్ ఆక్వా ప్రతినిధుల సమావేశంలో పాల్గొంటారు. వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీ ని సందర్శించి సీనియర్ ఎగ్జిక్యూటివ్స్, వ్యవసాయ సాంకేతిక నిపుణులతో సమావేశమవుతారు. బ్రిస్బేన్ లో క్వీన్స్ లాండ్ ట్రేడ్ అండ్ ఇన్వెస్టిమెంట్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. అలాగే, ఏపీలో అధునాతన స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణంపై ఆర్కిటెక్ట్ లీడర్ షిప్ టీమ్ తో భేటీ అవుతారు.

## రికార్డు స్థాయిలో యూపీఐ చెల్లింపులు



ఢిల్లీ : మన దేశంలో యూపీఐ లావాదేవీల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. కిరాణా దుకాణంలో చిన్న వస్తువుల్ని కొనుగోలు చేయాలన్నా యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారు. దాంతో ఒక్క ఆగస్టు నెలలోనే ఈ లావాదేవీలు 20 బిలియన్ల (రెండు వేల కోట్లు) దాటాయి. వాటిద్వారా రూ.24.85 లక్షల కోట్లు బదిలీ అయ్యాయి. అయితే జులైతో పోల్చుకుంటే ఆ మొత్తం కాస్త తగ్గింది. గత నెలలో బదిలీ అయిన మొత్తం రూ.25.08 లక్షల కోట్లుగా ఉంది. ఇక, లావాదేవీల పరంగా చూసుకుంటే.. గత ఏడాది ఆగస్టుతో పోల్చితే 33 శాతం వృద్ధి నమోదైంది. ఈ రికార్డు స్థాయి లావాదేవీలకు పండగ సీజన్ కూడా కలిసొచ్చింది. ఆగస్టు 2న ఒక్కరోజే 700 మిలియన్ల లావాదేవీలు జరిగాయి. యూపీఐ చరిత్రలో ఆ మార్కు దాటడం అదే తొలిసారి. మళ్లీ ఆ వెంటనే ఇంకోరోజు 721 మిలియన్ల లావాదేవీలు రికార్డు కావడం విశేషం. ఇక ప్రభుత్వం ఒక్కరోజే రూ.100 కోట్ల లావాదేవీలను లక్ష్యంగా పెట్టుకుంది. దీనిని వచ్చే ఏడాదికల్లా సాధించొచ్చని అంచనాలున్నాయి. ఇదిలాఉంటే.. ప్రస్తుతం యూపీఐపై లావాదేవీల ఛార్జీలు విధించే ప్రతిపాదనేదీ లేదని ఇటీవల కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరీ వెల్లడించారు. "యూపీఐ సేవలు సజావుగా సాగేందుకు కేంద్ర ప్రభుత్వం గత నాలుగు ఆర్థిక సంవత్సరాల్లో దాదాపు రూ.8,730 కోట్ల ప్రోత్సాహకాలు అందించింది" అని చెప్పారు. 2016లో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రారంభించిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ప్రజల్లోకి విస్తృతంగా చొచ్చుకుపోయింది. అప్పటినుంచి క్రమంగా యూపీఐ వాడకం పెరుగుతూ వస్తోంది. ప్రస్తుతం దేశంలో మొత్తం డిజిటల్ చెల్లింపుల్లో 85 శాతం యూపీఐ ద్వారానే జరుగుతున్నాయి. ప్రపంచంలో రియల్ టైమ్ డిజిటల్ చెల్లింపుల్లో 50 శాతం ఒక్క భారతదేశంలోనే జరుగుతున్నాయి. నేడు భారత్‌తో పాటు యూఏఈ, సింగపూర్, భూటాన్, నేపాల్, శ్రీలంక, ఫ్రాన్స్, మారిషస్ వంటి ఏడు దేశాల్లో యూపీఐ సేవలను అనుమతిస్తున్నాయి. బ్రిక్స్ సభ్య దేశాలకు యూపీఐని విస్తరించాలని రిజర్వు బ్యాంకు యోచిస్తోంది. సురక్షితమైన, వేగవంతమైన లావాదేవీల వల్ల యూపీఐ చెల్లింపులు ప్రజల్లో ఇంత ఆదరణ పొందాయి.

## ప్రజలు అసహ్యించుకునేలా అసత్యాలు

**విజయవాడ:** ప్రజలు అసహ్యించుకునేలా వైకాపా అసత్యాలు చెబుతోందని మంత్రి పార్థసారథి అన్నారు. ప్రపంచమంతా ఏపీ దిశగా చూస్తుంటే.. వైకాపా మాత్రం అసత్యాలు మాట్లాడుతోందని విమర్శించారు. నకిలీ మద్యంపై కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ విషయంలో ఎవర్నీ వదిలిపెట్టేదిలేదన్నారు. గత ప్రభుత్వ నేతలు ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి రూ.వేల కోట్లు దోచుకు న్నారని విమర్శించారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు సమర్థపాలన చూసి ఏపీకి పరిశ్రమలు వస్తున్నాయన్నారు. "ప్రజల్లో వైషమ్యాలు రెచ్చగొట్టేలా వైకాపా నేతలు ప్రవర్తిస్తున్నారు. రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నారు. కల్తీ మద్యంపై వైకాపా నేతలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. వైకాపా హయాం లో నాసిరకం మద్యం వల్ల ప్రజలు అనారోగ్యం పాలయ్యారు. నకిలీ మద్యాన్ని మా ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేస్తోంది. సిట్ రిపోర్టుకు అనుగుణంగా తదుపరి చర్యలు ఉంటాయి" అని పార్థసారథి పేర్కొన్నారు.

## పండగ పూట రైలు ప్రయాణం.. రేప్‌లు-అగ్ని ప్రమాదాలు!

కీలకమైన దీపావళి పండగ ముందు.. రైలు ప్రయాణాలు చేయడం సహజం. దేశవ్యాప్తంగా దివ్వెల పండుగ దీపావళిని అందరూ ఘనంగా నిర్వహించుకుంటున్నారు. ఈ క్రమంలో సుదూర ప్రాంతాల వారు తమ తమ సొంత ప్రాంతాలకు వచ్చి ఈ పండుగలో పాల్గొంటారు. ఈ నేపథ్యంలోనే రైలు ప్రయాణాలకు ప్రాధాన్యం ఏర్పడింది. అయితే.. ఇప్పుడు రైలు ప్రయాణం అంటే.. ఆలోచించుకునే పరిస్థితి ఏర్పడింది. తాజాగా రిజర్వేషన్ చేయించుకున్నవారు.. 20 శాతం మంది రద్దు చేసుకున్నట్టు రైల్వే శాఖ పేర్కొంది. దీనికి ప్రధాన కారణం.. ఇటీవల వెలుగు చూసిన రెండు రేప్‌లు. తాజాగా జరిగిన రెండు అగ్ని ప్రమాదాలు. గుంటూరు పరిధిలో రెండు రోజుల కిందట సత్రగచ్చి–చర్లపల్లి రైలులో ఓ మహిళపై దుండగుడు అత్యాచా రానికి ఒడిగట్టాడు. అంతేకాదు.. ఆమె బ్యాగును, సెల్ ఫోన్‌ను కూడా అపహరించాడు. ఈ ఘటన దేశవ్యా ప్తంగా సంచలనం రేపింది. సదరు నిందితుడిని పోలీసులు అరెస్టు చేసినప్పటికీ.. మహిళా ప్రయాణిలు మాత్రం ఈ ఘటన విషయంలో రాజీ పడలేక పోతున్నారని తెలుస్తోంది. అంతేకాదు.. ఇలా.. ఇప్పటికి గుంటూరు డివిజన్ పరిధిలో మరోముగ్గురు మహిళలపై కదులుతున్న రైల్లో అత్యాచారాలు జరిగాయని అధికారులు తెలిపారు. ఇక, తాజాగా రెండు రైళ్లకు అగ్ని ప్రమాదం జరిగింది. ఎక్కువ మంది ప్రయాణికులు



ఆశ్రయించే గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్‌లో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. ఈ రైలు పంజాబ్‌లోని అమృత్‌సర్ నుంచి సహర్సా వెళ్తుండగా సిర్‌హిండ్ జంక్షన్ సమీపంలో భారీగా ఎగసిపడ్డ మంటలతో ప్రయాణికులు ఉక్కిరి బిక్కరికి గురయ్యారు. ఈ ఘటనలో 3 కోచ్‌లు దగ్ధం అయ్యాయి. ఓ మహిళకు తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రైలు లుథియానా నుంచి ఢిల్లీకి వెళ్లాల్సి ఉందని అధికారులు తెలిపారు. బోగీల నుంచి పొగ, మంటలు రావడంతో భయాందో ళనలకు గురైన ప్రయాణికులు.. కదులుతున్న రైలు నుంచి దిగే ప్రయత్నం చేసి గాయపడ్డారు. మరోవైపు.. తమిళనాడు వెళ్తున్న రాజధాని ఎక్స్‌ప్రెస్‌లోనూ.. రెండు రోజుల కింద మంటలు వచ్చాయి. దీంతో రైలును సడెన్‌గా నిలుపుదల చేశారు. ఈ పరిణామాలు పండుగల వేళ రైలు ప్రయాణికులను బెంబేలెత్తిస్తున్నాయి. దీంతో ఆల్ ఆఫ్ ది సడెన్‌గా 20 శాతం మంది ప్రయాణికులు తమ రిజర్వేషన్‌ను రద్దు చేసుకున్నట్టు రైల్వే శాఖ తెలిపింది. అయితే.. ఈ ప్రమాదాలే కారణమా? కాదా? అనేది తేలాల్సి ఉంది.

కాకతీయ
గుంటూరు

# ఆత్మీయ అభినందన సభ

**(కాకతీయ) గుంటూరు సిటీ అక్టోబర్ 18** రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ కు గుంటూరు ఏపీ ఎన్జీవో రిక్రియేషన్ హాల్ లో ఆదివారం ఉదయం 11 గంటలకు ఆత్మీయ అభినందన సభ నిర్వహిస్తున్నట్లు కేఎస్ జవహర్ మిత్రమండలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ నక్క ఆనంద్ బాబు బూర్ల రామాంజనేయులు గళ్ళ మాధవి ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టినా గుంటూరు నగర్ మేయర్ కోవెలమూడి రవీంద్ర లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ మద్దిరాల మ్యాని కైతేపల్లి షాలెం రాజు మేడిద బాబురావు గంటసాల శ్రీనివాసరావు ఇంకా పలువురు నాయకులు పాల్గొంటారని తెలియజేశారు



## 163 మంది పేద విద్యార్థులకు ఏడు లక్షల నలభై ఐదు వేల రూపాయలు ఉపకార వేతనాలు



**(కాకతీయ) గుంటూరు సిటీ అక్టోబర్ 18:** 19 అక్టోబర్ 2025 ఆదివారం నాడు "కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్ - గుంటూరు" మరియు "రోప్ - కర్నూలు" వారి సంయుక్త ఆధ్వర్యంలో చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 163 మంది పేద విద్యార్థులకు ఏడు లక్షల నలభై ఐదు వేల రూపాయలు ఉపకార వేతనాలు గా పంపిణీ చేయనున్నారు. ఇందులో మూడు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు తులసి సీడ్స్ వారు కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలెజ్ ద్వారా పేద విద్యార్థులకు అందిస్తున్నారు. ఈ కార్యక్రమం కర్నూలు రోడ్ లోని జిల్లా పరిషత్ మెయిన్ హాల్ లో ఉదయం 10 గంటలకు ప్రారంభమౌతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తులసి గ్రూప్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు హాజరయ్యి వితరణ చేయనున్నారని తులసి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగీష్ చంద్ర తెలియజేశారు.

## కలెక్టర్ కి "వినతి పత్రం" అందించిన వై.యస్.ఆర్ సీ.పీ నేతలు"



**(కాకతీయ) గుంటూరు సిటీ అక్టోబర్ 18:** గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, గుంటూరు రూరల్ మండలం, తురకపాలెం గ్రామంలో సంభవించిన వరుస మరణాలకు గల కారణాలను ప్రభుత్వం వెంటనే వాటిని గుర్తించి, తగు చర్యలు తీసుకోవాలని మరియు మరణాల మీద నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని, గుంటూరు జిల్లా కలెక్టర్ "శ్రీమతి.ఏ.తమీమ్ అన్సారియ" కి "వినతి పత్రం" అందించే కార్యక్రమంలో పాల్గొన్న, ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు " బలసాని కిరణ్ కుమార్" ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామీ రెడ్డి గుంటూరు జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు , ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పోతిన మహేష్ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి , ఎమ్మెల్సీ చంద్రగిరి యేసురత్నం మేకతోటి సుచరిత మరియు ఉమ్మడి గుంటూరు జిల్లాల వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తలు అంబటి మురళి దొంతిరెడ్డి వేమారెడ్డి, వనమా బాల వజ్రబాబు , గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి , గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి మరియు నందిగామ నియోజకవర్గ సమన్వయకర్త మొండితోక జగన్ మోహన్ రావు తెనాలి %ఌ% ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకులు షేక్ గులాం రసూల్ , ప్రత్తిపాడు నియోజకవర్గ వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ వకుల్ జిందాల్ ను మర్యాదపూర్వకంగా కలిసిన దేగల



**(కాకతీయ) గుంటూరు సిటీ అక్టోబర్ 18** గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ను శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలే గుంటూరు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఏపీఐడిసి చైర్మన్ దేగల ప్రభాకర్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గుంటూరు జిల్లాలో నేరాలు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్పీని ఏపీఐడిసి చైర్మన్ దేగల ప్రభాకర్ కోరారు. గుంటూరు నగరం తో పాటు జిల్లాలో వివిధ రకాల సమస్యలపై ఎస్పీతో చర్చించడం జరిగినది. శాంతిభద్రతలు,గంజాయి నిర్మూలించే విధంగా చర్యలు చేపట్టాలని ఎస్పిని ఏపీఐడిసి చైర్మన్ దేగల ప్రభాకర్ కోరారు.

## స్వచ్ఛమైన గాలి ఆరోగ్యానికి నాంది




**(కాకతీయ) గుంటూరు సిటీ అక్టోబర్ 18** స్వచ్ఛమైన గాలితోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని గోరంట్ల మాజీ సర్పంచ్ యర్రం శెట్టి వేణుగోపాల్ (వేణు)ఆయన అన్నారు. శనివారం గోరంట్ల 47వ డివిజన్ లో - స్వచ్చాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛమైన గాలి ఆరోగ్యానికి నాంది అంటూ జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం స్వచ్ఛ అంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ వాయు కాలుష్యాన్ని అరికట్టడం సామాజిక బాధ్యతగా ప్రతీ ఒక్కరూ భావించాలన్నారు. చెట్లు పెంచటం , పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేస్తుండాలన్నారు కార్యక్రమంలో ఘంటసాల సోమశేఖర్ కటారి కుమార్ శ్రీనివాసరావు సచివాలయం సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతలో ఏపీకి దేశ వ్యాప్త గుర్తింపు..

**శ్రీకాకుళం :** డేటా సెంటర్‌కు అను బంధంగా పవర్, వాటర్, ఫుడ్ ఇండస్ట్రీలు వస్తాయని రామ్మోహన్ నాయుడు తెలిపారు. గూగుల్ రావడం చూసి వైసీపీ వారు జీర్ణించుకోలేక పోతున్నారని.. విమర్శిస్తున్నారని మండిపడ్డారు. స్వచ్ఛతలో ఏపీకి దేశ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు (Central Minister Rammohan Naidu) అన్నారు. స్వచ్ఛాంధ్ర సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. సూర్యభగవానుడి పరిసరాల్లో స్వచ్ఛతా కార్యక్రమం చేశామని.. 25 లక్షల మొక్కలు నాటామని తెలిపారు. సైకిల్ ట్రాక్‌లు నగరంలో ఏర్పాటు చేస్తామని.. సైకిల్ ఫర్ సండే సైకిల్ రూట్‌లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. గూగుల్ ఓ చరిత్రాత్మకమైన పెట్టుబడి అని.. న భూతో న భవిష్యత్ అంటూ పేర్కొన్నారు. గూగుల్‌ను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు మంత్రి లోకేష్ విశేషమైన కృషి చేశారని కొనియాడారు. దీని ద్వారా 1,88,000 వేల ఉద్యోగాలు డైరెక్ట్‌గా, ఇండైరెక్ట్‌గా రానున్నాయన్నారు కేంద్రమంత్రి.

## బాల కళా ప్రభ 2025 రాష్ట్రస్థాయి సాంస్కృతిక ఉత్సవాలు మరియు పోటీలు

### బాలానంద కేంద్రం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి, నడింపల్లి వెంకట గురుదత్.



**(కాకతీయ) గుంటూరు సిటీ అక్టోబర్ 18:** గుంటూరు నగరంలో ఏడు దశాబ్దాల సుదీర్ఘ సంగీత, సాంస్కృతిక విద్యా చరిత్ర కలిగిన బాలానంద కేంద్రం ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి విద్యార్థులకు ఈ ఏడాది కూడా రుద్ర కళాక్షేత్రం సహకారంతో "బాల కళాప్రభ - 2%ా%25" పేరుతో రాష్ట్రస్థాయి సాంస్కృతిక ఉత్సవాలు మరియు పోటీలు నవంబర్ నెల 8, 9 తేదీలలో నిర్వహిస్తున్నట్లు బాలానంద కేంద్రం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి, నడింపల్లి వెంకట గురుదత్ పేర్కొన్నారు. స్థానిక బ్రాడీపేట రెండో లైను లోటస్ ఆద్య పాఠశాలలో కార్యక్రమాల పోస్టర్ను ఆవిష్కరించిన అనంతరం రుద్ర కళాక్షేత్రం నిర్వాహకులు మాదిరాజు రాజేష్ మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలోని ఔత్సాహిక కూచిపూడి నృత్య విద్యార్థులను ప్రోత్సహించేందుకు నృత్య ప్రభ (సోలో)మరియు నృత్యమణి (గ్రూపు) పేరుతో పోటీలు నిర్వహిస్తూ అవార్డులు ప్రదానం చేస్తున్నామన్నారు. కళా పోటీలలో శాస్త్రీయ, జానపద నృత్యాలు, తెలుగు పద్యం, సంస్కృత శ్లోకం, తెలుగులో మాట్లాడదాం చిత్రలేఖన%ా%, రంగుల వేద్దాం రండి, శాస్త్రీయ గాత్ర సంగీతం, లలిత గీతాలు, వాద్య సంగీతం పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి దశలను జూనియర్ సీనియర్ రంగాలలో పోటీలు జరుగుతాయని పాల్గొన్న ప్రతి అంశానికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయ బడతాయన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 91826 85890, 8919981839, 9030088020, 7382153390 లకు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో లోటస్ ఆద్య పాఠశాల ఎకడమిక్ డైరెక్టర్ వై ఉమాదేవి, పి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని పరిసరాలే ప్రజల ప్రగతికి పునాది: ఎమ్మెల్యే గళ్ళా మాధవి




### మిర్చి తొడాలను జనావాసాల మధ్య తగలబెట్టకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**(కాకతీయ) గుంటూరు సిటీ అక్టోబర్ 18.** పచ్చని పరిసరాలే ప్రజల ప్రగతికి పునాదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. అదే విధంగా మిర్చి యార్డు సమీపంలో మిర్చి తొడాలను జనావాసాల మధ్య తగలబెట్టకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కలెక్టర్ ను కోరారు. శనివారం గుంటూరులో జరిగిన "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్ర %-% స్వర్ణాంధ్ర వైపు తీసుకెళ్లడం మనందరి బాధ్యత అని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం రోజున రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వచ్ఛమైన పరిసరాలు, పచ్చని వాతావరణం, పరిశుభ్రమైన గాలి ం ప్రజల ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని, "క్లీన్ ఎయిర్ %-% గ్రీన్ ఎయిర్" అనే లక్ష్యంతో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, మొక్కల నాటడం వంటి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. కలెక్టరేట్ నుండి వెంకటేశ్వర విజ్ఞాన మందిరం వరకు ర్యాలీ నిర్వహించి, ఆ ప్రాంతంలో మొక్కలు నాటామన్నారు. "మన పరిసరాల్లోని 40-50 సంవత్సరాల వయసు ఉన్న చెట్లను శాశ్వతంగా తొలగించకుండా, ఆ చెట్టును రీలోకేట్ చేసే విధానాన్ని అమలు చేయాలని కమిషనర్ ను కోరుతున్నానన్నారు. ఎందుకంటే ఒక చెట్టు పెరగడానికి దశాబ్దాల సమయం పడుతుంది. ఆ చెట్టు మనకు అందించే ఆక్సిజన్, నీడ, తేమలను మనం మళ్లీ తక్షణం పొందలేం. కాబట్టి పాత చెట్లను కాపాడటం మనందరి ధర్మం" అని వివరించారు. అదేవిధంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని పచ్చని నియోజకవర్గంగా మార్చే లక్ష్యంతో పలు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అదే విధంగా మిర్చి యార్డు సమీపంలో మిర్చి తొడియాలను రోడ్డుపై వేసి దహనం చేయడం వల్ల వాయు కాలుష్యం పెరుగుతోందని, దీని వల్ల చుట్టుపక్కల ప్రజలు గొంతులో మంట, శ్వాస ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాబట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారిని కోరారు. "స్వచ్ఛ గుంటూరు %-% స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్" కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచి, పచ్చదనం%-%పరిశుభ్రతతో కూడిన గుంటూరు వైపు అందరం కలిసి ముందుకు సాగుదాం" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.

## రావిపాటి సాయి కృష్ణ ను అభినందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**(కాకతీయ)గుంటూరు సిటీ అక్టోబర్ 18:** కూటమి ప్రజా ప్రభుత్వంలో పాలకులు న్యాయస్థానాలు చట్టాల పట్ల ప్రజలకు గౌరవం పెరిగేలా పరిపాలన అందించటం గొప్ప పరిణామం అని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ కొనియాడారు. ఎపి హైకోర్టులో నూతనంగా అడ్వొకేట్ గా నమోదు కాబడిన గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ను అభినందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ." ఎపి హై కోర్టు ఆవరణలో బార్ కౌన్సిల్ అఫ్ ఎపి ఏర్పాటు చేసిన 35వ బ్యాచ్ కు సంబందించిన నూతన న్యాయవాదుల ప్రమాణ కార్యక్రమంలో ఇటీవల గుంటూరు జాగర్లమూడి చంద్రమౌళి కాలేజ్ ఆఫ్ లా లో లా కోర్సులో ఉత్తీర్ణుడైన రావిపాటి సాయి కృష్ణ శనివారం ఎపి హై కోర్టులో బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుచేసిన "ఓత్ సెర్మనీ" కార్యక్రమంలో నమోదయ్యి ప్రమాణం చేసిన అనంతరం మంగళగిరి తెలుగుదేశం పార్టీ సెంట్రల్ ఆఫీస్ నందు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ని మర్యాద పూర్వకంగా కలిసి తనకు ఎపి హై కోర్టు అడ్వొకేట్ గా గుర్తిస్తూ బార్ కౌన్సిల్ ప్రధానం చేయబడిన ధ్రువపత్రాన్ని చూపి ముఖ్యమంత్రివర్యులు చేతుల మీదగా అందుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణను అభినందించారు. ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ గతంలో అప్పటి బనాయించారని అంతటితో ఆగకుండా ఎపి సిఐడి విభాగాన్ని సైతం తనపైన వాడి ఎటువంటి పోస్టు పెట్టకపోయినప్పటికీ అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సతీమణి భారతి రెడ్డి పైన పోస్టు పెట్టినట్లు అక్రమ కేసు బనాయించి విచారణ పేరుతో తనను ఇంట్లో వారిని సైతం ఇబ్బంది పెట్టారని ఆ కసితో కేసులు సెక్షన్లు వాటి స్వభావం తెలుసుకోవాలనే తలంపుతో లా చదవాలని జాగర్లమూడి చంద్రమౌళి లా కాలేజీ లో జాయిన్ అయ్యి ఇటీవల ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. రెండేళ్ల క్రితం వరకు పార్టీ నేతలు,కార్యకర్తలు,ప్రజాసంఘాలు,మీడియా ప్రతినిధులు ఎవరి పైన అక్రమ కేసులు బనాయించినా అండగా నిలిచానని తరువాత ఏర్పడ్డ కూటమి ప్రజా ప్రభుత్వంలో పాలకులు న్యాయస్థానాలు చట్టాల పట్ల ప్రజలకు గౌరవం పెరిగేలా పరిపాలన అందించటం గొప్ప పరిణామం అని ఇకపైన విధాన న్యాయవాదం చేస్తూ సామాన్య అమాయక ప్రజల సమస్యలు గొంతుకై నా వంతు రాజ్యాంగ విలువలు కాపాడుతూ న్యాయస్థానాన్ని గౌరవిస్తూ ప్రజానీకానికి చట్టాల ప్రాముఖ్యత న్యాయస్థానాల విలువ తెలియజేసేలా ముందుకు వెళ్తానని సాయి కృష్ణ తెలియజేసారు.



## జ్యోతికి ఎన్నారైల వితరణ

### కమ్మ జనసేవ సంఘం ఆధ్వర్యంలో మేయర్ రవీంద్ర చేతులు మీదుగా బాండ్ అందజేత

**(కాకతీయ)గుంటూరు సిటీ అక్టోబర్ 18.:** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం లో ఇచ్చే సంతోషం మరెక్కడ లభించదని గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర పేర్కొన్నారు. పాత గుంటూరు కు చెందిన అంధురాలు పాములపాటి జ్యోతి కి శుక్రవారం కమ్మ జన సేవా సంఘం ఆడిటోరియంలో అమెరికా సంఘం ఆధ్వర్యంలో అందించిన ఆర్థిక సహాయాన్ని బాండ్ రూపంలో మేయర్ చేతుల మీదుగా జ్యోతి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేయర్ రవీంద్ర మాట్లాడుతూ సోదరి జ్యోతి ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలుసుకుని ఆమె అంధురాలు కావడంతో ఎన్నారైలు స్పందించి పంపిన నగదును పోస్టల్ లో డిపాజిట్ చేసి బాండ్ రూపంలో ఆమెకు అందజేశాము అని తెలిపారు. పొలిటికల్ ఎనలిస్ట్ అప్పసాని రాజేష్, కమ్మ జనసేవ సంఘం అధ్యక్షుడు నాదెండ్ల బ్రహ్మం చౌదరి మాట్లాడుతూ జ్యోతి పరిస్థితిని పత్రికలలో వచ్చిన వార్తల ద్వారా తెలుసుకున్న ఎన్నారైలు 130 మంది తమ వంతు సహకారాలు అందించారని తెలిపారు. కమ్మ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా, కమ్మ అసోసియేషన్ ఆఫ్ న్యూ ఇంగ్లాండ్ పెన్సిల్ వేనియా, సియాటిల్, సెయింట్ లూయిస్, మిచిగాన్ ,నార్త్ కరోలినా, డెలావేర్, టెక్సాస్, కాలిఫోర్నియా, న్యూ జెర్సీ, ఇతర రాష్ట్రాల కమ్మ సంఘాలు కమ్మ ఎన్నారైలు సహకారం అందించారని తెలిపారు. అదే విధంగా ఆమె కుమారుడు విద్య కోసం సంఘం తరఫున సహకరిస్తామని వెల్లడించారు. నిధులు సేకరించడంలో ఎన్ఆర్ఐలు మూల్పూరి రాధాకృష్ణ, రంజిత్ లు ప్రముఖ పాత్ర పోషించారని ప్రశంసించారు .కమ్మ సంఘం నాయకులు చుక్కపల్లి రమేష్, అడుసుమల్లి శ్రీనివాసరావు, హరినాథ్ చౌదరి, అంకమ్మ చౌదరి, ఎర్ర నాగేశ్వరరావు, కన్నెగంటి బుచ్చయ్య చౌదరి, అజయ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో అత్యంత ఖరీదైన స్వీట్ ఇదే.. కేజీ రూ.1.11 లక్షలు!




దీపావళి పండగ వేళ స్వీట్ల సందడి మామూలుగా ఉండదు. కానీ, జైపూర్‌లోని ఓ దుకాణంలో అమ్ముతున్న ఒక స్వీట్ ధర తెలిస్తే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే. దాని పేరు 'స్వర్ణ ప్రసాదం'. ధర అక్షరాలా రూ.1.11 లక్షలు! ప్రస్తుతం దేశంలోనే అత్యంత ఖరీదైన మిఠాయి ఇదేనని చెబుతున్నారు. ఈ స్వీట్ తయారీలో వాడే పదార్థాల వల్లే దీనికి ఇంత ధర వచ్చిందని దుకాణం యజమాని అంజలి జైన్ తెలిపారు. దీని తయారీలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన స్వర్ణ భస్మాన్ని (తినే బంగారం) వాడుతున్నామని ఆమె వివరించారు. దీనికి తోడు అత్యంత ఖరీదైన డ్రై ఫ్రూట్ అయిన చిల్గోజా (పైన్ నట్స్), మేలిమి కుంకుమపువ్వును కూడా జోడిస్తున్నట్లు చెప్పారు. కేవలం స్వీట్ మాత్రమే కాదని, దాని ప్యాకింగ్ కూడా చాలా ప్రత్యేకంగా ఉంటుందని, అందమైన జ్యువెలరీ బాక్స్‌లో పెట్టి అమ్ముతున్నామని ఆమె అన్నారు. ఈ స్వీటులో వాడే బంగారు భస్మాన్ని ఒక జైన దేవాలయం నుంచి సేకరిస్తున్నామని, దీనిని ఆయుర్వేద సంప్రదాయాల ప్రకారం జంతు హింస లేకుండా తయారు చేస్తారని అంజలి జైన్ వెల్లడించారు. ప్రస్తుతం ఈ స్వర్ణ ప్రసాదం వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నెటిజన్లు దీనిపై సరదాగా కామెంట్లు చేస్తున్నారు. "ఇది తినడానికా లేక లాకర్‌లో పెట్టడానికా?" అని ఒకరు అడగ్గా, "బంగారం ధర తగ్గితే స్వీట్ ధర కూడా తగ్గుతుందా?" అని మరో యూజర్ ప్రశ్నించారు. ఇదే దుకాణంలో 24 క్యారెట్ల బంగారంతో చేసిన ఇతర స్వీట్లు కూడా ఉన్నాయి. కిలో పిస్తా లౌంజ్ ధర రూ.7,000 కాగా, కాజూ కత్లీ రూ.3,500, లడ్డూలు రూ.2,500కు అమ్ముతున్నారు. ఒక్క రసమలై ధర రూ.400గా ఉంది.

## సర్వమత సౌభ్రాతృత్వానికి ప్రతీక గ్యార్మీ

### గుంటూరు పశ్చిమలో పలు చోట్ల జరిగిన గ్యార్మీ వేడుకలకు హాజరై ప్రత్యేక ప్రార్థనలు(దువా) చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**(కాకతీయ) గుంటూరు సిటీ అక్టోబర్ 18:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో పలు చోట్ల జరిగిన గార్మి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు (దువా) నిర్వహించారు. ప్రధానంగా 39వ డివిజన్ తుఫాన్ నగర్, సాయి కృష్ణ నగర్, 32వ డివిజన్ బ్రాడీపేట 1వ లైన్, 21వ డివిజన్ యతిరాజునగర్ 1వ లైన్ ప్రాంతాల్లో జరిగిన గార్మి వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై, భక్తులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు (దువా) చేశారు. అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ...** "గ్యార్మి వేడుకలు సర్వమత సౌభ్రాతృత్వానికి చిహ్నం. మన గుంటూరు నగరం అన్ని మతాల ప్రజలు సమానంగా, స్నేహసౌభ్రాతృత్వంతో జీవించే నగరంగా నిలుస్తోంది. ప్రజల మధ్య ప్రేమ, ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు ఎంతో దోహదపడతాయి" అని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, సమాజంలో శాంతి కోసం తాము ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నేతలు, మత పెద్దలు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అసాధారణ పరిస్థితుల్లోనే సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలి

**ఢిల్లీ :** సీబీఐ దర్యాప్తునకు ఆదేశించే అధికారాన్ని న్యాయస్థానాలు జాగ్రత్తగా వినియోగించుకోవాలని సుప్రీంకోర్టు హితవు పలికింది. అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే ఆ సంస్థతో దర్యాప్తు జరిపించాలని స్పష్టంచేసింది. దాన్ని రొటీన్ వ్యవహారంలా మార్చొద్దని సూచించింది. ఉత్తర్‌ప్రదేశ్ శాసన మండలి సిబ్బంది నియామకాల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణలపై సీబీఐ దర్యాప్తునకు అలహాబాద్ హైకోర్టు ఇటీవల ఆదేశించింది. ఆ ఉత్తర్వులను పక్కనపెడుతూ జస్టిస్ జె.కె.మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌ల సుప్రీం ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది. "రొటీన్ వ్యవహారంలా సీబీఐ దర్యాప్తునకు ఆదేశించకూడదు. రాష్ట్ర పోలీసులపై నమ్మకం లేదని వ్యాజ్యదారులు చెప్పినంత మాత్రాన లేదా వారిపై నిందలు వేసినంత మాత్రాన అలాంటి ఆదేశాలు జారీ చేయకూడదు. ఈ విషయంలో సర్వోన్నత న్యాయస్థానం ఎప్పటికప్పుడు హితవు పలుకుతూనే ఉంది. సంక్లిష్టమైన కేసుల్లో, పారదర్శక దర్యాప్తు అనే ప్రాథమిక హక్కును కాపాడేందుకు సీబీఐని రంగంలోకి దించాలి. నేరం జరిగిందని చెప్పేందుకు ప్రాథమిక ఆధారాలు ఉండాలి. దర్యాప్తు ప్రక్రియ సమగ్రత దెబ్బతినకుండా చూసేందుకు, చివరి ఆయుధంగానే సీబీఐ దర్యాప్తును ప్రయోగించాలి. వ్యవస్థల వైఫల్యం, ఉన్నతాధికారులు లేదా రాజకీయంగా ప్రభావశీల వ్యక్తులకు సంబంధం ఉండటం, స్థానిక పోలీసులు నిష్పక్షపాత దర్యాప్తు జరపరన్న బలమైన విశ్వసనీయ అనుమానాలు వ్యక్తమవడం వంటి కేసుల్లో ఇలాంటి ఆదేశాలు జారీ చేయాల్సి వస్తుంటుంది" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం




**వివి పాలెం,అక్టోబర్ 18, కాకతీయ:** మండలంలోని అంగన్వాడీ టు సెక్టార్ పరిధిలోని గరుకుపాలెం అంగన్వాడి సెంటర్లో సిడిపిఓ కే ఉషారాణి మేడం సూచనల మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సునీత అంగన్వాడి సెంటర్ పరిధిలోని గ్రామస్తులందరినీ సమావేశపరిచి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాల పరిశుభ్రత కొరకు కొంత సమయం కేటాయించాలని సూచించారు. వాహన కాలుష్యాన్ని తగ్గించి స్వచ్ఛమైన గాలి కొరకు ప్రజా రవాణా వాహనాలను ఉపయోగించాలన్నారు.ప్రతి ఒక్కరి గృహాలలో మొక్కలు నాటాలని తెలిపారు.కిశోరీ బాలికలకు అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా పోషణ విద్య, వైద్యం బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు.ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత,స్కూల్ హెడ్మాస్టర్, అంగన్వాడి కార్యకర్తలు, అమర జ్యోతి,సుబ్బమ్మ, హెల్పర్, బాలికలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాలికా దినోత్సవం




**కందుకూరు(రూరల్)అక్టోబర్ 18, కాకతీయ :** మండలంలోని అల్లం వారి పాలెం రూరల్ లోని ఎం పి యు పి స్కూల్ నందు శనివారం సూపర్వైజర్ యు ప్రభావతి ఆద్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ సమాజంలోని ఆడపిల్లలను రక్షించుకుందాం అలాగే వారిని చదివించుకుందాం అని తెలియజేశారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కళ్ళు చెట్లను నాటాలని, కాలుష్య రహితమైన వాహనాలను వాడాలని, స్వచ్ఛమైన గాలిని పీల్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం, అంగన్వాడీ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాకతీయ అమరావతి


మీ లక్ష్యం ఉన్నతమైనపుడు మీ ఎంపిక కూడా ఉన్నతంగా ఉండాలి... అందుకే ఎంచుకోండి... మీ

JAIN HIGH SCHOOL

Recognised by Govt. of Andhra Pradesh

Nursery-10th Class English Medium, Bapuji Road, Sangadigunta, GUNTUR 3. Ph : 0863-2224650

Director : Md. Munnu

IIT FOUNDATION | LIFE SKILLS | ABACUS & VEDIC MATHS

మా వద్ద అన్ని రకముల క్వాలిటీ నాన్‌వెజ్ ఐటమ్స్ లభించును. అన్ని ఫంక్షన్‌లకు, శుభకార్యములకు ప్యూర్ నేతితో మటన్ ధమ్ బిర్యాని చికెన్ ధమ్ బిర్యాని లభించును. చికెన్ తందూరి, చికెన్ జాయింట్, రుమాలీ రోటీ బాస్మతి రైస్‌తో కిచిడి, కబాబ్ మా ప్రత్యేకత.

హోటల్ అజ్మీర్ మహారాజ్ A/C, Non A/C

స్టేడియం రోడ్, గఫూర్ బిల్డింగ్స్, గుంటూరు.

సెల్ : 99667 46443, 9000003578






సుజాత & కో హోమియో స్టోర్స్

ఫోన్ : 0863-2222928 (షాపు)

బిస్మిల్లా స్టీల్ ఫ్యాబ్రికేటర్స్

Manufactures of All kinds of Steel Almyras Office Furnitures Etc..

BISMILLAH STEEL FABRICATORS

4th Lane, Ananda pet, Guntur - 522002

Mirza Mujeeb Baig, Proprietor

9618394401, 8499924400

NICE HAIR SALOON

BEFORE | AFTER

We have the Latest in Natural, Hair Paches for Men and WOmen

Tattoo's also available here

- No Scar
- No Suture
- No Pain
- No Surgery
- No Tablets

- Portrait Tattoos
- Band Tattoos
- Coverup Tattoos
- Customized Tattoos

NICE HAIR SALOON

Santhi Nagar 5th Line, A.T. Agraharam, A/C

13th Line Main Road, Guntur. Cont : 9885539833

Md. Shajahan Baig (Opthometry) Cell : 9704151464

GURU OPTICALS

free Computer Eye Testing

All Kinds of Branded Frames, Blu-Ray Glasses, Headache Glasses, Cooling Glasses, Sight Glasses Contact Lence Available

Crizal | fastrack | IDEE | Ray-Ban

D.No. 77-5-238/1, Near Ramalayam Temple, Chowtra Center, GUNTUR - 522003.

SHARA DENTAL

వైద్య సేవలు

- డెంటల్ ఇంప్లాంట్స్
- రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్
- శాశ్వత దంతాలు అమర్చుట
- తీసి పెట్టుకొనే పళ్ళ సెట్లు
- పళ్ళ క్లిప్పులు అమర్చుట
- కాస్మొటిక్ సిమెంట్
- చిగుళ్ళ సమస్యలు
- పళ్ళు తీయుట
- పళ్ళ క్లీనింగ్
- పంటి తీపులు

ఉచిత ఓ.పి

అతి తక్కువ ఖర్చుతో అత్యాధునికమైన పరికరములతో...

అన్ని రకముల దంత వైద్య సేవలు అందించబడును.

డా॥ నగ్మా ఖానం MD BDS

సమయం: ఉదయం - 8:30 నుండి రాత్రి - 10:30 వరకు

షారా డెంటల్

జి.ఆర్. స్టేడియం బస్‌స్టాప్ ఎదురుగా, పొన్నూరు రోడ్, గుంటూరు.

99123 78655, 99123 75200

RVM ఫాస్ట్‌ఫుడ్ సెంటర్

పుల్కా - వెజ్ & నాన్‌వెజ్ కర్రీస్

షాప్ నెం : 9 యస్.సి. కాంప్లెక్స్ మెయిన్‌రోడ్, గుంటూరు సెల్ : 94415 62708

నూడిల్స్ | ఫ్రైడ్‌రైస్ | మంచూరియా | పుల్కా కర్రీ | జ్యూస్ కార్నర్

HarikA Institute of Medical Sciences

AN ELITE ORGANISATION

COURSE NAME : M.P.H.W (F)

Multi Purpose Health Worker(Female) Nursing

ELIGIBILITY : 10th Pass

COURSE DURATION : 2 YEARS

Prof.Dr. SUBANI SHAIK,

PhD (Physiotherapy), MSc (Psychology), MPT (Neurology), BPT

Director

HarikA Educational Institutions, Guntur,Andhra pradesh, Amaravati,

SCHOLARSHIPS OFFERED | ADMISSION OPEN 2025

TRANSPORT & HOSTEL FACILITY AVAILABLE

నవయుగ బ్యాటరీవర్క్స్

GSTIN : 37CRVPS5114H1Z7

EXIDE - AMARON POWER ZONE - TESLA USA & ALL TYPES OF BATTERIES & INVERTERS SALES, SERVICES & CHARGING

SYED AHAMAD Cell: 9985210797

D.No. 18-10-13/A, Chinna Bazar, Lalapet, Guntur-3 AP

MS AGENCIES

CLAAS HARVESTER SPARES

Proprietor : Md. Farooq

Cell: 93999 89148, 93941 54995

Authorised Distributor NIXON V-BELTS ROYAL MESSENGER BEARINGS, HARVESTER SPARES, V-BELTS, BEARINGS etc.,

Plot No. 543, Phase I & II, Beside Bharath Petrol Bunk, Indira Auto Nagar, GUNTUR-522001, A.P.

e-mail : royalbearings@gmail.com

మీ సొంత ఇంటి కల నెరవేరాలంటే సంప్రదించండి.

Cell : 90524 76719

KR PLANNERS & DEVELOPERS

D.No. 13-2-88, 2nd Lane, Gunturuvarithota, Near Gowdiya Mattam, Kothapet, Guntur - 1. e-mail : krarchitects9205@gmail.com

మా సేవలు

- Building Plan's
- Industry Plan's
- Layout Plan's
- Material Contracts
- Quality Work &
- On time Completion
- Affordable Rates

Abdul Raheem, B.Tech Licensed Engineer



## విశ్రాంతి ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**కాకతీయ వినుకొండ** పట్టణంలోని నరసరావుపేట రోడ్డు లోని విశ్రాంతి ఉద్యోగుల సేవా సంఘం వారి భవన ఆవరణలో 91వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కీ.శే. వరదరాజు గోపాలరావు జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని కుసుమ కుమారి మరియు వారి కుమారుడు వసంత బాలకృష్ణ మోహన్ సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఉద్యోగుల సేవా సంఘం కార్యదర్శి భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా సేవా సంఘం తరుపున నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా నేడు 91వ అన్నదాన కార్యక్రమాన్ని, మరియు 80 వ సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు సహాయ, సహకారాలు అందిస్తున్న ప్రతి సభ్యునికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జి.యస్.టీ - సూపర్ సేవింగ్స్ పోస్టర్ ఆవిష్కరణ



బాపట్ల టౌన్ కాకతీయ : బాపట్ల పట్టణంలోని డ్రైవర్స్ కాలనీ యస్.ఈ కార్యాలయంలో సూపర్ జి.యస్.టీ సూపర్ సేవింగ్స్ మరియు "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో శనివారం బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే మొక్కను నాటి అనంతరం ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారు ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్స్ ని పరిశీలించి, సూపర్ జి.యస్.టీ – సూపర్ సేవింగ్స్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డీ.ఓ గ్లోరియా , తాసిల్దార్ సలీమా, బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, ఎలక్ట్రికల్ ఎస్.ఈ మరియు అధికారులు, మునిసిపల్ సిబ్బంది,ఎలక్ట్రికల్ సిబ్బంది, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వమే విస్తృత స్థాయిలో స్వచ్ఛ ఆంధ్ర పై ప్రత్యేకమైన దృష్టి పెట్టడం అభినందనీయం.... ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు

**బాపట్ల కాకతీయ :** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమే స్వచ్ఛ ఆంధ్ర పై ప్రత్యేకమైన దృష్టి పెట్టి, అధికార యంత్రాంగాన్ని సైతం అప్రమత్తం చేసి విస్తృత స్థాయిలో ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు వాడవాడలా చేపట్టడం అభినందనీయం అని ఎంపీటీసీ సభ్యులు మరియు మాజీ సైనికుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు. కర్లపాలెం మండలం కొత్త నందాయ పాలెం లో సర్పంచ్ ఆట్ల వెంకటేశ్వరమ్మ అయ్యప్ప రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని, కొత్త నందాయ పాలెం గ్రామాన్ని వాయు కాలుష్య రహిత గ్రామంగా ఏ విధంగా తీర్చిదిద్దుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించి, మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మరియు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ల ఆదేశాలను క్రమశిక్షణతో పాటిస్తూ, ప్రతి నెలలో మూడవ శనివారం రోజున గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్న పంచాయితీ కార్యదర్శి మురళి రెడ్డి తో పాటు సచివాలయం సిబ్బందిని ఎంపీటీసీ సభ్యులు తాండ్ర ప్రశంసించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆట్ల వెంకటేశ్వరమ్మ అయ్యప్ప రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మురళి రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ సాయి వర్ధన్ రెడ్డి, సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



## మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటన



అమరావతి: ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆదివారం నుంచి ఈ నెల 24 వరకు ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. ఆ దేశంలోని అధునాతన వర్సిటీల్లో బోధనా పద్ధతులపై అధ్యయనం చేయనున్నారు. సీఐఐ భాగస్వామ్య సదస్సు విజయవంతం చేయాలని రోడ్ షోలు నిర్వహించనున్నారు. విశాఖపట్నంలో నవంబర్ 14, 15 తేదీల్లో ఈ సదస్సు జరగ నుంది. ఇందులో దేశ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించను న్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్తలు, పాలసీ రూపకర్తలు, విద్యావేత్తలు పాల్గొననున్నారు.

## గుండె పోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ భార్యకు అడిషనల్ కార్పస్ ఫండ్ చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్



### పోలీస్ అమరుల సిబ్బంది కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటాం

### వారి సమస్యల పరిష్కరానికి ఎళ్లవేళ సిద్ధంగా ఉంటాం

**బాపట్ల కాకతీయ :** పోలీస్ సిబ్బంది కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ భరోసా కల్పించారు. వారి సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ పి. వెంకట స్వామి ఇటీవల గుండెపోటుతో మరణించారు. అయన సతీమణి హేమలత కి బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శనివారం జిల్లా ఎస్పీ స్వయంగా లక్ష రూపాయల అడిషనల్ కార్పస్ ఫండ్ చెక్ ను అందజేసినారు. బాపట్ల జిల్లా జె.పంగులూరు పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించే హెచ్.సి 3939 పి. వెంకట స్వామి గారు ఇటీవల గుండెపోటుతో మరణించారు. అయన సతీమణి హేమలత కి రూ.1,00,000/- అడిషనల్ కార్పస్ ఫండ్ చెక్ ను జిల్లా ఎస్పీ స్వయంగా అందజేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్వయంగా హెడ్ కానిస్టేబుల్ సతీమణి హేమలత తో మాట్లాడి వారికి ఉన్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బందిని కోల్పోవడం బాధాకరమన్నారు. అటువంటి వారి కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఏదైనా సమస్య వచ్చినా, ఏ సహాయం కావాలన్నా తక్షణం స్పందించి సహాయం అందించడానికి పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు డీపీఓ బి.సెక్షన్ సూపర్డేంట్ కే.రాధ, పాల్గొన్నారు.

## భారీగా మంటలు.. మూడు బోగీలు దగ్ధం



ఢిల్లీ : గరీబ్‌రథ్ రైలులో భారీగా మంటలు చెలరేగాయి. అమృత్‌సర్ నుంచి సహర్సా మధ్య నడిచే ఈ రైలులో పంజాబ్‌లోని సర్‌హింద్ వద్ద శనివారం ఈ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. దీనికి షార్ట్‌సర్క్యూట్ కారణమని భావిస్తున్నారు. ఆ మంటల్లో మూడు బోగీలు దగ్ధం అయ్యాయని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ ఘటనతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. పొగను గమనించగానే లోకో పైలట్ ఎమర్జెన్సీ బ్రేక్ వేసి, రైలు నుంచి దిగిపోవాలని ప్రయాణికులకు సూచించారు. ఈ అగ్ని ప్రమాదం గురించి సమాచారం అందుకున్న రైల్వే అధికారులు, అత్యవసర సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. గంట పాటు చేపట్టిన సహాయక చర్యల అనంతరం మంటలు అదుపులోకి వచ్చాయి. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలియజేశారు.

## విశ్వనాథ సత్యనారాయణ, రావూరి భరద్వాజల వర్ధంతి వేడుకలు



**బాపట్ల టౌన్ కాకతీయ :** భారతదేశంలో సాహిత్య రంగంలో అత్యంత ప్రతిష్టాత్మక పురస్కారం జ్ఞానపీఠ్ అవార్డు అని రావూరి నరసింహ వర్మ తెలియజేశారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలోని జమేదార్ పేట లో ఉన్న సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన ప్రముఖ జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీతలైన విశ్వనాథ సత్యనారాయణ 49వ మరియు రావూరి భరద్వాజ 12వ వర్ధంతి సభకు సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు .తెలుగులో తొలిసారి జ్ఞానపీఠ్ పురస్కారాన్ని విశ్వనాథ సత్యనారాయణ వారు గెలుపొందితే రెండవ పురస్కార గ్రహీతగా సి నారాయణ రెడ్డి జ్ఞానపీఠ్ అవార్డును పొందారన్నారు. మూడవ జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ అని తెలియజేశారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ విశ్వనాథ సత్యనారాయణ కి శ్రీమద్రామాయణ కల్పవృక్షము అనే రచనకు జ్ఞానపీఠ్ అవార్డు లభించిందన్నారు. రావూరి భరద్వాజ కి పాకుడు రాళ్లు అనే రచనకు జ్ఞానపీఠ్ అవార్డు లభించిందని తెలియజేశారు. ఈ సభలో మగ్రి మాల్యాద్రి రావు కీర్తి వెంకయ్య ఎం జాకబ్ దగ్గుమల్లి శామ్యూల్ కస్తూరి శ్రీనివాసరావు బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి కామరాజు కాళిదాసు తదితరులు విశ్వనాథ మరియు భరద్వాజ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు......

## ప్రభుత్వం నుంచి శుభవార్త ఆశిస్తున్నాం



అమరావతి : ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నేతలతో మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయ్యింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రుల స్థాయిలో తొలిసారి జరిగిన సమావేశం ఇది. ఈ దీపావళికి ప్రభుత్వం నుంచి శుభవార్త ఆశిస్తున్నామని ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు. పీఆర్సీ కమిషన్ ఏర్పాటుతోపాటు పెండింగ్ డీఏలు చెల్లింపులు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల పట్ల ప్రభుత్వ విధానం, దశల వారీగా సమస్యల పరిష్కారం వంటి వాటికి ఇవాళ మంత్రివర్గ ఉపసంఘంతో జరిగిన సమావేశం ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్‌ల నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఓ కార్యాచరణ రూపొందించే విధంగా కసరత్తు చేపట్టారు. గత ప్రభుత్వ విధానాలకు భిన్నంగా కూటమి ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపడాన్ని నేతలు స్వాగతించారు.

## పెన్షనర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి: డా. చదలవాడ హరిబాబు

**గుంటూరు క్రైం, కాకతీయ, అక్టోబరు 18:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ట్రెజరీ బ్రాంచ్, బ్రాడీపేటలో ఈరోజు నిర్వహించిన పెన్షనర్స్ గ్రీవెన్స్ రెడ్రసల్ వారోత్సవాల ముగింపు సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ వినియోగదారుల సమాఖ్య ఉపాధ్యక్షులు డా. చదలవాడ హరిబాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డా. హరిబాబు మాట్లాడుతూ, "ఎస్బీఐ ఏటీఎంలలో తరచుగా నగదు అందుబాటులో లేకపోవడం వలన పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు" అని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, "ఇన్సూరెన్స్ కవరేజీని ప్రస్తుతం ఉన్న 70 సంవత్సరాల వయసు నుంచి కనీసం 75 సంవత్సరాల వరకు పొడిగించాలి" అని డిమాండ్ చేశారు. ఇంతకుముందు పెన్షనర్లు తమ ఖాతాల్లో పెన్షన్ జమ అయిన వెంటనే బ్యాంకు నుండి మెసేజ్‌లు రావడం జరిగేదని, ప్రస్తుతం ఆ వ్యవస్థ నిలిచిపోయిందని ఆయన పేర్కొన్నారు. "పాత పద్ధతిలోనే మళ్లీ మెసేజ్‌లు పంపే విధానం పునరుద్ధరించాలి," అని డా. హరిబాబు కోరారు. సమావేశానికి ఏ.వి.వి.పి.ఎస్. శ్రీధర్, చీఫ్ జనరల్ మేనేజర్, అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వాసు గారు, బీరాల నాగేశ్వరరావు గారు తదితరులు పాల్గొన్నారు. పెన్షనర్లు హాస్పిటల్‌లో చికిత్స పొందిన తర్వాత క్లెయిమ్ సమర్పించిన వెంటనే వైద్య ఖర్చుల రాయితీ చెల్లింపులో ఆలస్యం చేయకూడదని పలువురు అభ్యర్థించారు.




## పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలి: విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు



**విజయపురిసౌత్: కాకతీయ న్యూస్, అక్టోబర్ 18...** డీఎస్సి ద్వారా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయులు ప్రభుత్వ ఉన్నత పాటశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి అన్నారు.శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతనంగా నియామక బాధ్యతలు స్వీకరించిన 10 మంది ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.బొల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం లో ఈ పాటశాలలో ఒక్క ప్రభుత్వ టీచర్ ను కూడా నియమించలేదన్నారు.కూటమి ప్రభుత్వం లో విజయపురిసౌత్ పరిధిలో పలు పాటశాల్లో 40 మంది టీచర్లు డిఎస్సి ద్వారా నియామక బాధ్యతలు చేపట్టారని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాటశాల హెచ్ ఎం డి.జ్యోతి,స్కూల్ కమిటీ చైర్మన్ పాత్లావత్ రామ్ చంద్ నాయక్,ఉపాధ్యాయులు కోటేశ్వరరావు,ఉమా మహేశ్వరి, రమేష్ బాబు, టీడీపీ నేతలు ఆడెపు కోటయ్య, మస్తాన్, ఘంటా ధనుంజయ రావు, షాహిర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయు కబడ్డీ జట్టుకి సీతం విద్యార్థుల ఎంపిక

దక్షిణ జోన్ యూనివర్సిటీ కబడ్డీ టోర్నీకి ఆంధ్ర యూనివర్సిటీ కబడ్డీ జట్టులో నలుగురు సీతం కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల ఎయులో జరిగిన ఆంధ్రా విశ్వవిద్యాలయం గేమ్స్ స్పోర్ట్స్ 2025 లో భాగంగా జరిగిన అంతర్ కళాశాలల కబడ్డీ టోర్నమెంట్ లో సత్య డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు చక్కని ప్రతిభను ప్రదర్శించారు. ఆ మేరకు ఆంధ్ర విశ్వవిద్యాలయ తరుపున పాల్గొనే కబడ్డీ జట్టులో నలుగురు స్థానం సంపాదించారు. వారిలో సెకండ్ డిగ్రీ విద్యార్థినులు శ్రీ వల్లి, రమ్య, నీలిమ, వరలక్ష్మీ ఉన్నారు. అలానే జూడో గేమ్ లో అంతర్ కళాశాలలో పోటీలలో ప్రథమ స్థానం పొంది సౌత్ జోన్ జూడో ఛాంపియన్షిప్ లో పాల్గొనడానికి డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థి హేమంత్ ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపల్ డా. ఎం వి సాయి దేవ మణి, డైరెక్టర్ డాక్టర్ ఎం శశి భూషణ రావు, ఫిజికల్ డైరెక్టర్ ఎస్. హెచ్. హెచ్ ప్రసాద్ విద్యార్థులను అభినందించారు. క్రీడా రంగంలో రాష్ట్ర స్థాయి, విశ్వవిద్యాలయ స్థాయిలో సత్య డిగ్రీ కాలేజ్ ప్రతిభ చూపుతూ గర్వకారణంగా నిలుస్తోంది అన్నారు.

విద్యార్థులకు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ సి సి ఆఫీసర్లు కెప్టెన్ ఎం సత్య వేణి, లెఫ్టినెంట్ ఎం ఉదయ్ కిరణ్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ బి సూరప నాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫాస్టాగ్ వార్షిక పాస్‌నూ గిఫ్ట్‌గా ఇవ్వొచ్చు

దిల్లీ: దేశ జాతీయ రహదారులపై అతి తక్కువ ఖర్చుతో ప్రయాణించేందుకు వీలుగా కేంద్రం తీసుకొచ్చిన ఫాస్టాగ్ వార్షిక టోల్‌పాస్‌ను మీకు నచ్చిన వారికి గిఫ్ట్‌గానూ ఇవ్వొచ్చని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ పేర్కొంది. దీపావళి పండగ వేళ ఈ కొత్త ఆప్షన్‌ను తీసుకొచ్చింది. రాజమార్గ ద్వారా ఈ పాస్‌ను బహూకరించొచ్చని పేర్కొంది. యాప్‌లోని యాడ్ పాస్ విభాగంలోకి వెళ్లి మీరు గిఫ్ట్‌గా ఇవ్వాలనుకుంటున్న వ్యక్తి వాహన నంబర్, కాంటాక్ట్ వివరాలు ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొంది. ఓటీపీ వెరిఫికేషన్ తర్వాత వార్షిక పాస్ యాక్టివేట్ అవుతుందని ఎన్‌హెచ్‌ఏఐ ఓ ప్రకటనలో తెలిపింది.

దేశవ్యాప్తంగా 1150 టోల్‌ప్లాజాల వద్ద టోల్ ప్లాజాల వద్ద ఈ ఫాస్టాగ్ వార్షిక పాస్ చెల్లుబాటు అవుతుంది. ఒక్కసారి రూ.3 వేలు చెల్లించి ఈ పాస్ తీసుకుంటే ఏడాది పాటు లేదా 200 సార్లు (ఏదిముందైతే అది) టోల్‌ప్లాజాలు దాటొచ్చు. ఇది కేవలం ప్రైవేటు నాన్ కమర్షియల్ వాహనాలకు మాత్రమే వర్తిస్తుంది. రాజమార్గ యాప్‌లో యాక్టివేట్ చేసుకన్న రెండు గంటల్లో ఈ పాస్ యాక్టివేట్ అవుతుంది. ఈ ఏడాది ఆగస్టు 15న ఈ పాస్‌ను తీసుకురాగా.. రెండు నెలల్లో 25 లక్షల మంది ఎంపిక చేసుకున్నారు. 5.67 కోట్ల లావాదేవీలు జరిగాయని ఎన్‌హెచ్‌ఏఐ వెల్లడించింది.

**ఫొటో తీస్తే రూ.వెయ్యి**

టోల్‌ప్లాజాల్లో అపరిశుభ్రంగా ఉన్న మరుగుదొడ్లపై ఫిర్యాదు చేసే వాహనదారుల ఫాస్టాగ్ అకౌంట్లకు రూ.1,000 బహుమతి రూపంలో జమచేస్తామని ఇటీవల ఎన్‌హెచ్‌ఏఐ ప్రకటించింది. ఈ రివార్డు అక్టోబరు 31 వరకు మాత్రమే అమలులో ఉంటుందని స్పష్టంచేసింది. జాతీయ రహదారుల వాడకందారులు 'రాజమార్గ్ యాత్ర' యాప్‌ను ఉపయోగించి తమ యూజర్‌నేమ్, లొకేషన్, వాహన రిజిస్ట్రేషన్ నంబర్, మొబైల్ నంబర్ వంటి వివరాలతో పాటు అపరిశుభ్రంగా ఉన్న టోల్‌ప్లాజా శౌచాలయాల చిత్రాలను అప్‌లోడ్ చేయవచ్చని అధికారిక ప్రకటన తెలియజేసింది. టోల్ ప్లాజా టాయిలెట్ల అపరిశుభ్రతపై ఈ పద్ధతిలో ఫిర్యాదుచేసే అర్హత గల వాహనదారులకు రూ. 1,000 ఫాస్టాగ్ రీఛార్జి రూపంలో అందిస్తామని ప్రకటన తెలిపింది.




## డేటా సెంటర్.. దేశ ప్రజలకు మోదీ దీపావళి గిఫ్ట్: నల్లమిల్లి



రాజమహేంద్రవరం: ప్రపంచం లోనే అతిపెద్ద డేటా సెంటర్ విశాఖలో ప్రారంభం కాబోతోందని, ఇది ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు ఇచ్చిన కానుకని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గూగుల్ హబ్ మన రాష్ట్రానికి రావడం గర్వకారణమన్నారు. ఏపీ ప్రపంచస్థాయి ఐటీ హబ్‌గా తయారు కాబోతోందని, ఈ విషయంలో మంత్రి నారా లోకేశ్‌ను అభినందించా ల్సిందేన న్నారు. డేటా సెంటర్ వస్తే పర్యావరణానికి హానికరమని వైకాపా నేతలు విమర్శిస్తున్నారని, గతంలో జగన్‌మోహన్ రెడ్డి పర్యటనల కోసం వృక్షాలను కొట్టివేసినప్పుడు పర్యావరణానికి నష్టం కలగలేదా? అని ప్రశ్నించారు. భవిష్యత్‌లో ఏపీతో పాటు విశాఖ నగర కీర్తి పెరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. అనపర్తి మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, గోదావరి జిల్లాల్లో భూముల కొరత కారణంగానే భారీ పరిశ్రమలు తీసుకు రాలేకపోతున్నామని చెప్పారు.

## కాలుష్యాన్ని నివారించేందుకు ప్రజలంతా మొక్కల పెంపకాన్ని బాధ్యతగా తీసుకోవాలి

**కాకతీయ–శావల్యాపురం:** గ్రామాల్లో పచ్చదనాన్ని నింపి వాతావరణంలో కాలుష్యాన్ని నివారించేందుకు ప్రజలంతా మొక్కల పెంపకాన్ని బాధ్యతగా తీసుకోవాలని ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య పిలుపునిచ్చారు. స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శావల్యాపురం జడ్పీపాఠశాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలసి ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచి పరిశుభ్ర గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టిందని, ప్రజలంతా తమవంతు సహకరించాలన్నారు. ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవో యాకోబు, పాఠశాల హెచ్‌ఎం విజయలక్ష్మి పాల్గొన్నారు. మండలంలోని వేల్పూరు, కారుమంచి గ్రామాలలోని జడ్పీపాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పరిసరాలపరిశుభ్రతకు అందరం కట్టుబడి ఉంటామని విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలసి ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం మహబూబ్ సుభాని, పంచాయతీ కార్యదర్శి జోత్స్న, ఏంఆర్సీ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.




## సూర్యఘర్ పథకంతో విద్యుత్ బిల్లులకు విముక్తి

**కాకతీయ–శావల్యాపురం:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్యఘర్ పథకంతో పేదప్రజలకు విద్యుత్ బిల్లులనుండి విముక్తి కలుగనుందని ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య అన్నారు. సూర్యఘర్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విద్యుత్ సిబ్బంది స్థానిక సబ్‌స్టేషన్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. సబ్ స్టేషన్ ఏఈ నటరాజ్ మాట్లాడుతూ సోలార్ ఫలకాలు ఏర్పాటుకు 1కిలోవాట్కు రూ.30వేలు, 2కిలోవాట్లకు రూ.60వేలు, 3కిలోవాట్లకు రూ.78వేల చొప్పున ప్రభుత్వం రాయితీ అందిస్తుందని, బీసీలకు అదనంగా మరో 20వేలు రాయితీని అందిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలారలకాలు ఏర్పాటు చేయడమే కాక రూ.200 అద్దె కూడా చెల్లిస్తుందన్నారు. 1కిలోవాట్కు 120 యూనిట్లు సౌరవిద్యుత్ ఉత్పత్తి అవుతుందని, మిగులు విద్యుత్ను విక్రయించవచ్చన్నారు. సూర్యఘర్పథకాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకొని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలన్నారు. లైన్సిపెక్టర్లు ఏడుకొండలు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ ధమాకాతో రికార్డు స్థాయిలో కొనుగోళ్లు

ఢిల్లీ : ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు.

## దస్తావేజులు పోయినవి.

పల్నాడు జిల్లా వినుకొండ గ్రామానికి చెందిన అల్లూరి రామకృష్ణంరాజు తండ్రి వెంకట సత్యనారాయణ రాజు కు చెందిన వినుకొండ ఎస్ ఆర్ ఓ లో రిజిస్ట్రేషన్ కాబడిన చేపల చెరువుల దస్తావేజు నెంబర్లు.2067/2006, 2075/2006, 2367/2006, 2063/2006, 2365/2006, 2058/2006, లలో పూరా విస్తీర్ణం 6.22 ఎకరాలు తాలూకా ఒరిజినల్ దస్తావేజులు వినుకొండ టౌన్ లాయర్ స్ట్రీట్ బ్యాంకు దగ్గరికి బైక్ పై వెళ్తుండగా దస్తావేజులున్న కవరు పోయినది ఎవరికైనా దొరికినచో తెలపగలరు 9989950666

## రైతులకు జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న... ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

**కాకతీయ వినుకొండ** పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డులో గల వై కన్వెన్షన్ హాల్ నందు శనివారం జరిగిన రైతులకు వస్తు సేవల పన్ను (జీఎస్టీ) తగ్గింపుపై ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొని ఆయన మాట్లాడుతూ . రైతులు కొనుగోలు చేసే వ్యవసాయ పరికరాలు, ఎరువులు మరియు ఇతర వస్తువులపై జీఎస్టీ తగ్గింపు ద్వారా పొందే ప్రయోజనాలను, అలాగే పన్నుల విధానం గురించి పూర్తిగా తెలుసుకోవాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ఆయన వివరించారు.వ్యవసాయ రంగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పన్నుల రాయితీలు, వాటిని సద్వినియోగం చేసుకునే విధానాలపై ఆయన రైతులకు వివరంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతులు, అధికారులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వికలాంగులకు ఉపకరణాల పంపిణీ



**తాడికొండ అక్టోబర్ 18(కాకతీయ):** నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం వికలాంగులకు ఉపకరణాలు,పి 4పథకం కింద పనిముట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన తర్వాత అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు.అమరావతి, తాడికొండ ప్రధాన రహదారులకు మోక్షం లభించిందని ఆయన అన్నారు.రాజధాని అమరావతి, పోలవరం అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు.రాజధానిలో ఆహ్లాదకరమైన బ్లూ, గ్రీన్ సిటీ రాబోతుందని అన్నారు.అలాగే వెంకటపాలెం,నీరు కొండలో రిజర్వాయర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో కూడా వృద్ధాప్య పింఛను రూ. 4000 ఇవ్వటం లేదన్నారు. అనంతరం రైతు సేవ కేంద్రం, గ్రామ సచివాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బేతపూడి విజయ శేఖర్,బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కంతేటి బ్రహ్మయ్య,టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రిజ్వాన జిలాని,ఎంపీడీవో కే.సమతా వాణి తదితరులు పాల్గొన్నారు.

## సిఎండిఎఫ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా నూతక్కి కృష్ణ రేఖ ఎన్నిక





**చిలకలూరిపేట /కాకతీయ అక్టోబర్ – 18:** సి ఎం డి ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మద్దిశెట్టి అజయ్ బాబు, ఏపీ రాష్ట్ర అధ్యక్షులు సాధనాల రాజాజీ నూతక్క కృష్ణ రేఖను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా ఎన్నుకోవటం జరిగింది.శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ ముస్లిం దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టి రాజ్యాధికారం వైపు సీఎం డి ఎఫ్ ముందుకెళ్లాలని ఆలోచన శక్తితో ఈ సంస్థను స్థాపించడం జరిగిందన్నారు. ఉభయ రాష్ట్రాల్లో గ్రామ స్థాయి నుండి కమిటీలు వేసి సీఎండీఎఫ్ ను బలోపేతం చేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని వస్తాపక అధ్యక్షులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అధ్యక్షులు మట్టి ప్రసాద్ ముస్లిం, మైనార్టీ నాయకులు యూసఫ్, మాజీ మేయర్ సిరిపురపు గ్రిటన్, కాంద్రు సుధాకర్, క్రిస్టియన్ వెల్ఫేర్ ప్రొడక్షన్స్ ఫోరం అధ్యక్షులు పాస్టర్ పాతూరి సహదేవ్, ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర కార్యదర్శి కారుమంచి రామారావు, మాచర్ల ఏసోబు,తదితర నాయకులు పాల్గొన్నారు.

## జరుగుల శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు పరామర్శించిన ప్రతిపాటి



**చిలకలూరిపేట/ కాకతీయ అక్టోబర్ -18:** నాదెండ్ల మండలం కనపర్రు గ్రామానికి చెందిన జరుగుల శ్రీనివాసరావు (సీనియర్ పాత్రికేయులు) తండ్రి ఆంజనేయులు మరణించడం జరిగింది, వారి స్వగృహం వద్ద ఉన్న వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి, వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యం, గట్టినేని రమేష్, మల్లవరపు జయప్రసాద్, జయరాజ్ , అంజిబాబు, ప్రతాప్, కిషోర్, గొట్టిపాటి పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

## గీతమ్స్ హైస్కూల్లో దీపావళి వేడుకలు




**కాకతీయ వినుకొండ :** పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో ఉన్నటువంటి గీతమ్స్ హైస్కూల్లో దీపావళి ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజరై విద్యార్థినీ విద్యార్థులకు దీపావళి పండుగ యొక్క ప్రాముఖ్యత ను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందూ మతంలో అత్యంత ముఖ్యమైన పండుగల్లో దీపావళి ఒకటి. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా బాణసంచా కాల్చి దీపావళి వేడుకలను జరుపుకుంటారన్నారు. దీపావళి వేడుకలు ధనత్రయోదశితో ప్రారంభమవుతాయి. ఈ రోజున భక్తులు లక్ష్మీదేవిని, కుబేరుడిని పూజించి సంపద, శ్రేయస్సు కోసం ప్రార్థిస్తారు. ముఖ్యంగా, బంగారం, వెండి నాణేలు, ఆభరణాలు లేదా కొత్త గృహోపకరణాలను కొనుగోలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. కొత్త వస్తువులు కొంటే అదృష్టం కలుగుతుందని నమ్ముతారని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు , విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యల పై నవంబర్ 3 నుంచి సమ్మె



**చిలకలూరిపేట/కాకతీయ అక్టోబర్ -18** అపరిష్కృతంగా ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే నవంబర్ మూడో తేదీ నుంచి సమ్మెలోకి వెళ్లాల్సి ఉంటుందని ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ చిలకలూరిపేట శాఖ నాయకులు తెలిపారు. ఈ మేరకు సీపీఐ, ప్రజా సంఘాల నాయకులతో కలసి మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబుకు శనివారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా చనిపోయిన మున్సిపల్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను అవుట్ సోర్సింగ్ విధానంలో భర్తీ చేయాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదని, పర్మినెంట్ కార్మికులకు సంబంధించి పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం 12వ పీఆర్సీ ప్రకటించి కార్మికులకు 30శాతం అందించాలని, , కార్మికుల ప్రస్తుత బ్యాంకు ఖాతా నుంచి యాక్సెస్ బ్యాంకు కు మళ్లించ కుండా చేయాలని డిమాండ్ చేశారు. 2011 నుంచి జనన గణన జరగనందున పెరిగిన జనాభా ప్రకారం కార్మికుల నిష్పత్తిని పెంచాలన్నారు. రోజు వారి కార్మికులను అవుట్ సోర్సింగ్ లోకి తీసుకోవాలి కోరారు. ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే నవంబర్ 3వ తేదీ నుంచి మున్సిపల్ కార్మికులు సమ్మెలోకి వెళ్ల నున్నారని వెల్లడించారు. మున్సిపల్ కార్మికుల ఆరోగ్యాలను పణంగా పెట్టి నిత్యం పట్టణాన్ని సుందరీకరణ చేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలను మున్సిపల్ అధికారులు వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చెంచయ్య, అంజయ్య, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి శ్రీను నాయక్, బి.రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు చెక్కులు పంపిణీ చేసిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట/కాకతీయ అక్టోబర్-18:** ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను నేతపనివారు సద్వినియోగం చేసుకోవాలని, కేంద్ర..రాష్ట్ర ప్రభుత్వాలు నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలన్న సదాశయంతో ప్రోత్సాహకాలు అందిస్తున్నాయనే వాస్తవాన్ని చేనేత కార్మికులు గ్రహించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శనివారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో చేనేత కార్మికులకు ప్రభుత్వ రాయితీ చెక్కుల్ని అందించారు. నేత పనిలో ప్రభుత్వ సాయంతో శిక్షణ పొంది, చేనేత ఉత్పత్తులు తయారుచేస్తున్న 37 మందికి ఒక్కొక్కరికీ రూ.60వేల విలువైన చెక్కుల్నికూటమినాయకులతో కలిసి కార్మికులకు అందజేశారు.ప్రత్తిపాటి మాట్లాడుతూప్రభుత్వ ప్రోత్సాహకాలతో సొంతగా యూనిట్లు ఏర్పాటుచేసి, నేత పనిలో రాణించాలని, తమ నైపుణ్యంతో రాష్ట్రం గర్వించేస్థాయిలో చిలకలూరిపేట చేనేతకు గుర్తింపు తీసుకురావాలని ప్రత్తిపాటి కార్మికులకు సూచించారు. ప్రభుత్వ రాయితీలు దుర్వినియోగం చేస్తే దాని ప్రభావం అందరిపై పడుతుందనే నిజాన్ని నేతకార్మికులు గ్రహించాలన్నారు. నేతపనిలో సాంకేతిక పరిజ్ఞానం మేళవించాలని, అప్పుడే పని సులభమై.. ఉత్పత్తి అధికమవుతుందన్నారు. ఉత్తమ పనితీరుతో మంచి ఫలితాలు సాధిస్తే.. బ్యాంకులు కూడా నేత కార్మికులకు విరివిగా రుణాలిస్తాయని, అప్పుడు ప్రభుత్వాల సాయం లేకుండానే వారు రాణించవచ్చని ప్రత్తిపాటి తెలిపారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, ప్రధాన కార్యదర్శి మాద్దుమల రవి, ఇనగంటి జగదీష్ , బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, రంజిత్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, గంజి శ్రీనివాసరావు, సామమూర్తి, అధికారులు ఎడి సాయి ప్రసాద్, డివో ఉమ మహేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, తెలుగు మహిళా నాయకులు, టీడీపీ ముఖ్య నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్రలో పాల్గొని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన ప్రత్తిపాటి





**చిలకలూరిపేట/కాకతీయ అక్టోబర్-18:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా పట్టణములో మొక్కల పెంపకం చేపట్టి. భావితరాలకు కాలుష్యరహితమైన మంచి ఆహ్లాదకరమైన వాతావరణం అందించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అధికారులకు సూచించారు. శనివారం ఆయన పట్టణంలో మున్సిపల్, పంచాయతీ విభాగాలు నిర్వహించిన స్వచ్ఛ చిలకలూరిపేట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డుల్లోని రోడ్లు, డ్రైనేజ్ లను పరిశీలించారు. అనంతరం పండరీపురంలోని బి.ఆర్.ఐ.జీ మున్సిపల్ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. మీరు చదువుకోవడానికి అవసరమైనవి ఎవరు ఇస్తున్నారని ప్రత్తిపాటి ప్రశ్నించగా.. చంద్రబాబు సార్, లోకేశ్ సార్ అని అరిచిచెప్పిన విద్యార్థులు ఉపాధ్యాయుల పనితీరు.. విద్యాబోధన... మధ్యాహ్నభోజనం.. పాఠశాలలోని మౌలిక వసతులపై వారి నుంచి వివరాలు సేకరించిన ప్రత్తిపాటి.. మీకు యూనిఫామ్.. పుస్తకాలు.. తల్లికి వందనం ఎవరు అందించారని వారిని ప్రశ్నించగా, 'చంద్రబాబు సార్.. లోకేశ్ సార్' అని విద్యార్థులంతా పెద్దగా అరిచి మరీ చెప్పారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంటోందని ఎమ్మెల్యే అడగ్గా.. బాగానే ఉంటోందని, చాలా రుచిగా చేస్తున్నారని, అంతకు ముందు కడుపునిండా ఒక్కసారి కూడా తినలేదని వారు చెప్పారు. లోకేశ్ విద్యాశాఖ మంత్రిగా ఉన్నంతకాలం పాఠశాలల్లో అన్నిసౌకర్యాలు బాగుంటాయని, మంచి టీచర్లు వస్తారని, మీరందరూ కూడా బాగా చదివి తల్లిదండ్రులకు, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి విద్యార్థులకు సూచించారు.

**ప్రజలు మొక్కలు నాటడంతో పాటు.. వాటి సంరక్షణ కూడా చూడాలి.**

స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర లక్ష్యసాధన దిశగా ముఖ్యమంత్రి ఆశయ సాధనకు అనుగుణంగా అన్నిశాఖల విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రాన్ని చెత్త రహితంగా చేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని, తమ ఆరోగ్య పరిరక్షణ కోసమే ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టిందనే సత్యాన్ని గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రతి వారం ఒక్కో థీమ్ తో స్థానిక మున్సిపల్ యంత్రాంగం స్వచ్ఛ చిలకలూరిపేట నిర్వహిస్తోందని, దానిలో భాగంగా నేడు పట్టణంలోని రోడ్ల వెంబడి, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లముందు విధిగా చెట్లు పెంచాలని, నీడతో పాటు, పూలు.. పండ్లనిచ్చే మొక్కల పెంపకం వల్ల ప్రజలకు కూడా లబ్ధి కలుగుతుందన్నారు. పట్టణంలోని ఖాళీ ప్రదేశాలు, కాలువగట్లు, శ్మశానాల్లో విరివిగా మొక్కల పెంచాలని ఎమ్మెల్యే అధికారుల్ని ఆదేశించారు. ప్రజలు ఒక్కొక్కరు ఒక్క మొక్క నాటి దాని సంరక్షణ బాధ్యత తామే తీసుకోవాలని, నా ఇల్లు.. నా చెట్టు అనే ఆలోచనతో పట్టణాన్ని హరితమయం చేయాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మాద్దుమల రవి, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, సీఐ రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, పాఠశాల ఉపాధ్యకులు, తెలుగు మహిళా నాయకులు, టీడీపీ ముఖ్య నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా స్వదేశీ.. ఇంటింటా స్వదేశీ గోడ పత్రికను ఆవిష్కరించిన బిజెపి నాయకులు



**చిలకలూరిపేట/కాకతీయ అక్టోబర్-18** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాలు మేరకు ఆత్మనిర్బర్ భారత్ లో భాగంగా 'వోకల్ ఫర్ లోకల్' స్వదేశీ తయారీ ప్రోత్సహించటం మనం తయారు చేసిన ఉత్పత్తులనే వినియోగించడం దేశవ్యాప్తంగా విస్తృత మద్దతు లభింస్తోంది. ఈ ఉద్యమం పండుగ సీజన్లో 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులకు విస్తృత మద్దతును అందించింది. ఈ క్రమంలో దీపావళీ పండుగ సందర్భంగా స్థానిక కళాకారులు, ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులను ప్రోత్సహిస్తున్నారు. మోదీ పిలుపు మేరకు తయారీదారులతో సెల్ఫీలు తీసుకుని రాష్ట్ర ప్రజలు నమో యాప్ లో నమోదు చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ అధ్యక్షులు కోట వెంకట పవన్ కుమార్ గాంధీ, చిలకలూరిపేట ఇంచార్జ్ నెల్లూరి ఈశ్వర్ రంజిత్, కన్వీనర్ సింగిరేసు పోలయ్య, కో కన్వీనర్ రావికింది రామకృష్ణ, నాదెండ్ల మండల ఇన్ చార్జ్ మల్లెల శివ నాగేశ్వరరావు,కొ కన్వీనర్ వరికూటి నాగేశ్వరరావు, కో కన్వీనర్ సుభాని, యడ్లపాడు ఇన్చార్జి బండారు నాగరాజు, చిలకలూరిపేట మండల కన్వీనర్ ఉప్పాల భాస్కరరావు, రాయుడు, వెంకటేశ్వర్లు, మాజీ పట్టణ కార్యదర్శి హనుమాన్ సింగ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కుప్పం కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునకొండను సందర్శించిన గవర్నర్ అబ్దుల్ నజీర్





**విజయపురిసౌత్: కాకతీయ న్యూస్., అక్టోబర్ 18...** పర్యాటక కేంద్రమైన నాగార్జున కొండను రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కుటుంబ సమేతంగా శనివారం సందర్శించారు.తెలంగాణ పర్యాటక శాఖ లాంచీ లో గవర్నర్ నాగార్జున కొండకు చేరుకున్నారు.మ్యూజియంలో ఉన్న బుద్ధిని ప్రతిమలు, రాతి పనిముట్లు, మట్టి కుండలు,9 అడుగుల బుద్ధుని పాలరాతి విగ్రహం, మహాస్తూపం,అశ్వమేధ శాల, స్నానాల గట్టు ను సందర్శించారు.నాగార్జున కొండ చరిత్ర గురించి మ్యూజియం క్యూరేటర్ కమల్ హాసన్ గవర్నర్ కు వివరించారు.అనంతరం గవర్నర్ హిల్ కాలనీ లో విజయ విహార్ కు చేరుకొని అక్కడ బస చేశారు.గవర్నర్ పర్యటన నేపథ్యంలో పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావు నేతృత్వంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు

## యల్ల రామారావు చిత్ర పఠానికి నివాళి: ప్రత్తిపాటి





**చిలకలూరిపేట/కాకతీయ అక్టోబర్-18:** మాజీ 20 సూత్రాల కమిటీ చైర్మన్ యల్ల శ్రీనివాసరావు శేష సాయిబాబుల తండ్రి యల్ల రామారావు ఇటీవల మరణించడం జరిగింది. శనివారం నరసరావుపేట పట్టణ ములోని రామిరెడ్డిపేటలోని వారి నివాసంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులార్పించి, వారి కుటుంబసభ్యులను తన సహచర శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబుతో కలిసి మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు గట్టినేని రమేష్ పాల్గొన్నారు.

**నాగోతు చిన్నమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రత్తిపాటి**

నకరికల్లు మండలం, తురకపాలెం గ్రామంలో జరుగుచున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు నాగోతు సౌరయ్య తల్లి నాగోతు చిన్నమ్మ పెద్దకర్మ కార్యక్రమానికి హాజరై, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులార్పించి, వారి కుటుంబసభ్యులను మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు, నెల్లూరి సదాశివరావు, గట్టినేని రమేష్, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## ఈదర ఆదిశేషమ్మ పార్థివ దేహానికి మర్రి నివాళి



**చిలకలూరిపేట/కాకతీయ అక్టోబర్-18:** మండలంలోని కావూరు గ్రామ వాస్తవ్యులు ఈదర శారద బాబు తల్లి ఆదిశేషమ్మ నిన్న స్వర్గస్తులైనారు. ఆ విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను శాసనమండలి సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్, నాయుడు రమేష్ పరామర్శించారు.వారి వెంట నాయుడు చిన్నా, కక్కెర శ్రీనివాసరావు, మద్దాలి అశోక్, దొప్పలపూడి అప్పారావు,మాదాల కాశీయ్య, నాయుడు శ్రీనివాసరావు, కన్నా తదితరులున్నారు.

**జరుగుల శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన మర్రి.**

నాదెండ్ల మండలం కనపర్రు గ్రామములో ఈనాడు రిపోర్టర్ గా పనిచేసిన జరుగుల శ్రీనివాసరావు తండ్రి ఆంజనేయులు స్వర్గస్తులైనారు ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థివదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట మండేపూడి శ్రీనివాసరావు, రావూరి నాగేశ్వరరావు, వజ్జా సింగయ్య, నాతాని రాఘవయ్య, చిరుమామిళ్ల శ్రీనివాస్ రెడ్డి,మల్లవరపు సౌరి రాజు, పిచ్చియ్య ,వెంకటేశ్వర్లు, పూదోట రాజు, షేక్ సుభాని, మల్లవరపు ప్రతాప్ తదితరులున్నారు.

## రైతులకు సేంద్రియ ఎరువులపై అవగాహన సదస్సు

### సేంద్రియ ఎరువులతో భూసారాన్ని పెంచుతుందని.. ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

**కాకతీయ వినుకొండ:** షణ్ముఖ ఆగ్రోటెక్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతులకు సేంద్రియ ఎరువులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు సదస్సులో సేల్స్ జనరల్ మేనేజర్ డి.సురేష్ బాబు రసాయన ఎరువులు వద్దని సేంద్రియ ఎరువులు ముద్దని సేంద్రియ ఎరువులతోనే నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు. ముఖ్యంగా ఎర్ర రేగడి ఇసుక నేలల్లో వరి, మిర్చి, పొగాకు, మొక్కజొన్న పంట అధిక దిగుబడులు పొందేందుకు రైతులకు తగు సలహాలు సూచనలు వివరించారు. షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ సంస్థ రైతుసోదరులకు గత15 సంవత్సరాలుగా నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ అధిక దిగుబడులు సాదించేలా కృషి చేస్తున్నారని తెలిపారు. మా యొక్క ఉత్పత్తులైన వామ్ గోల్డ్, కింగ్ జైమ్, వసుధ ,టెర్మినేటర్ 11, తేజస్ ప్లస్,తేజల్ ,మోక్ష ,గార్డియను, సూష్మ పోషకాలైన భాగ్య ,భాగ్యమ్యాక్స్ గోల్డ్, అంతగాకుండా జీవ సస్యరక్షకాలైన అలాగే ఏకలవ్య వాడి అధిక దిగుబడులు సాధించవచ్చునని రైతులకు తెలియచేసారు. రైతన్నలు రసాయనిక ఎరువులు వాడటం పూర్తిగా తగ్గించి సేంద్రియ ఎరువుల విరాట్ ప్రోమ్, సీఎంఎస్ పొటాష్ వినియోగం పెంచాలన్నారు. రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూమిలో సారం తగ్గడంతో పాటు రైతులు ఎక్కువ పెట్టుబడి పెట్టాల్సి వస్తుందన్నారు. ఈ విషయం భూసార పరీక్షల్లో వెల్లడైందన్నారు కావున సేంద్రియ ఎరువులు వాడటం వల్ల రైతులకు తక్కువ పెట్టుబడి తో భూమిసారవంతంగాతయారవ్వడమే కాక పంట దిగుబడి అధికంగా వచ్చి రైతులు అధిక లాభాలు పొందుతారన్నారు. నడిగడ్డ గ్రామం లోవ్యవసాయ పంట పొలాల్లో పర్యటించి రైతులకు మిర్చి,వరి, కురగాయల పంటల పై వచ్చే చీడపీడల గురించివివరించడం జరిగిందన్నారు. కంపెనీ ఉత్పత్తులను గురించిరైతులకు తెలియజేసారు. ఈకార్యక్రమంలో ఏరియా రీజినల్ మేనేజర్ కె.కోటి రెడ్డి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వి.రామకృష్ణ, ఏరియా సేల్స్ మేనేజర్ కె.నరసింహారావు, అసిస్టెంట్ మేనేజర్ బిల్లా నవీన్ మరియు సేల్స్ టీం, మార్కెటింగ్ టీం, ఫీల్డ్ టీం పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉస్తాద్ పై హరీష్ శంకర్ కసి.. బ్లాస్ట్ అవ్వడం పక్కా!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్.. ఈ కాంబోకు ఉన్న క్రేజ్ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. 'గబ్బర్ సింగ్' లాంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత, మళ్లీ వీరిద్దరూ కలిసి చేస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' కోసం మాస్ ఫ్యాన్స్ చాలా ఆకలితో ఉన్నారు. మళ్ళీ గబ్బర్ సింగ్ లాంటి హై వోల్టేజ్ ఎంటర్టైన్మెంట్ మీల్ కావాలని ఎదురుచూస్తున్నారు. అయితే ఈ దీపావళికి సినిమా నుంచి ఒక సాలిడ్ ట్రీట్ వస్తుందని అందరూ ఎంతో ఆశగా ఎదురుచూశారు. కానీ, ఆ ఆశలపై మైత్రీ మూవీ మేకర్స్ ఫుల్ క్లారిటీ ఇచ్చేసింది. 'డ్యూడ్' సినిమా సక్సెస్ మీట్‌లో నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ, 'ఉస్తాద్ భగత్ సింగ్' అప్‌డేట్‌పై స్పందించారు. "ఈ దీపావళికి 'ఉస్తాద్' నుంచి ఎలాంటి అప్‌డేట్ ఉండదు" అని స్పష్టం చేశారు. ఈ మాటతో ఫ్యాన్స్ కాస్త నిరాశపడినా, ఆ వెంటనే ఆయన చెప్పిన మాటలు వారిలో కొత్త జోష్ నింపాయి. పండక్కి అప్‌డేట్ ఇవ్వకపోవడం వెనుక ఒక బలమైన కారణం ఉందని ఆయన మాటలు సూచించాయి. "చాలా త్వరలోనే ఒక గ్రాండ్ అప్‌డేట్‌తో మీ ముందుకు వస్తాం. సినిమా చాలా గ్రాండ్‌గా ఉండబోతోంది" అని నవీన్ హామీ ఇచ్చారు. ఏదో మొక్కుబడిగా, పండగ వచ్చింది కదా అని ఒక పోస్టర్ వదిలేయడం కాకుండా, ఫ్యాన్స్‌కు కిక్ ఇచ్చే రేంజ్‌లో ఒక పవర్‌ఫుల్ కంటెంట్‌ను సిద్ధం చేస్తున్నట్లు ఆయన పరోక్షంగా తెలిపారు. డైరెక్టర్ హరీష్ శంకర్ ఈ సినిమా ప్రమోషన్స్‌ను ఒక పక్కా ప్లాన్‌తో, పకడ్బందీగా రెడీ చేస్తున్నారని నవీన్ అన్నారు. "సాంగ్స్, అప్‌డేట్స్, టీజర్స్, ట్రైలర్.. ఇలా ప్రతీది ఒక పద్ధతి ప్రకారం, సరైన టైమ్‌లో వదలనున్నారు. ఈ సినిమా హరీష్ శంకర్ గారి బలం ఏంటో చూపిస్తుంది" అని చెప్పి సినిమాపై అంచనాలను పెంచేశారు.

## నేనేమీ పర్ఫెక్ట్ కాదు, తప్పులు చేశా! కానీ..



సౌత్ స్టార్ హీరోయిన్ సమంత వివిధ రీజన్స్ తో ఈ మధ్య ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్నారు. మయోసైటిస్ కారణంగా సినిమాల నుంచి కాస్త బ్రేక్ తీసుకున్న సమంత, దాన్నుంచి కోలుకుని ఇప్పుడు మళ్లీ స్క్రీన్ పై సందడి చేయడానికి రెడీ అయ్యారు. కెరీర్లో బిజీ అయ్యేందుకు ప్రయత్నిస్తూ, అందులో భాగంగానే సినిమాలు, బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ తో బిజీ అవుతున్నారు.

**ఎన్నో ఎదురుదెబ్బలు తిన్నా.** రీసెంట్ గా ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్ లో పాల్గొన్న సమంత ఆ కార్యక్రమంలో తన కెరీర్ తో పాటూ పర్సనల్ విషయాల గురించి కూడా ప్రస్తావించారు. తన లైఫ్ లో జరిగిన ప్రతీదీ ప్రజల సమక్షంలోనే జరిగిందని చెప్పిన సమంత, హెల్త్ విషయంలో ఎంతో ఇబ్బంది పడ్డానని, అయినప్పటికీ ఆ టైమ్ లో తనపై ఎన్నో విమర్శలొచ్చాయని, సోషల్ మీడియాలో అలా ఉండబట్టే ఇలా జరిగిందని తీర్పులు కూడా ఇచ్చేశారని, తన లైఫ్ లో జరిగే వాటికి తనక్కూడా ఆన్సర్ తెలియదని, కానీ వాటి గురించే మాట్లాడాల్సి వస్తుందని, తానేమీ పర్ఫెక్ట్ కాదని, తాను కూడా జీవితంలో తప్పులు చేసి ఉండొచ్చని, ఎదురుదెబ్బలు తిన్నానని, కానీ ఇప్పుడు బెటర్ అయ్యానని చెప్పుకొచ్చారు సమంత.

**అందుకే పుష్పలో ఐటెం సాంగ్ చేశా..** ఎంత స్టార్ హీరోయిన్ అయినప్పటికీ సమంత ఇమేజ్ కు ఓ తరహా పాత్రలే వచ్చేవి. అందుకే ఇమేజ్ మేకింగ్ కంటే సెల్ఫ్ ఛాలెంజ్ ముఖ్యమని భావించిన సమంత తన కెరీర్ ను నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళ్లే పాత్రలు చేయాలని కోరుకుని అందులో భాగంగానే పుష్పలో ఐటెం సాంగ్ చేసినట్టు చెప్పుకొచ్చారు. ఐటెం సాంగ్ చేయాలనే డెసిషన్ తన పర్సనల్ అని, తన బౌండరీస్ ఏంటో తెలుసుకోవడానికే తాను ఆ సాంగ్ ను చేశానని ఆమె పేర్కొన్నారు. తాను సెక్సీగా ఉంటానని తనకే అనిపించలేదని, అందుకే డైరెక్టర్లు కూడా తనకు బోల్డ్ క్యారెక్టర్లు ఇవ్వలేదని చెప్పిన సమంత, పుష్పలో ఐటెం సాంగ్ రూపంలో తనకు ఛాన్స్ రావడంతో దాన్ని ఛాలెంజ్ గా తీసుకుని తన లిమిట్స్ ఏంటో తెలుసుకోవాలనుకున్నానని, ఎవరూ ఊహించని విధంగా ఊ అంటావా సాంగ్ కు నేషనల్ లెవెల్ లో గుర్తింపు వచ్చిందని సమంత చెప్పారు. గత కొన్నాళ్లుగా తాను అన్నింటినీ పట్టించుకోవడం మానేశానని చెప్తున్న సమంత, క్రమశిక్షణ, ప్రశాంతతకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. ప్రతీ ఒక్కరికీ ఆశయాలు ఉండాలని, ఆ ఆశయాలకు ఓ ఉద్దేశం కూడా తోడవ్వాలని సమంత సూచించారు. కాగా సమంత ఆఖరిగా సిటాడెల్ లో కనిపించారు.

### ఆ విషయంలో 'అఖండ 2' స్పీడ్ పెంచాల్సిందే..!




గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ నటిస్తున్న ది మోస్ట్ అవైటెడ్ చిత్రం 'అఖండ 2' ఎప్పుడెప్పుడు వస్తుందా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూ స్తున్నారు. ఈ సినిమాను మాస్ చిత్రాల స్పెషలిస్ట్ బోయపాటి శ్రీను డైరెక్ట్ చేస్తుండటంతో ఈ సీక్వెల్ మూవీపై అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. ఇక ఈ సినిమాతో మరోసారి బాక్సాఫీస్ దగ్గర బాలయ్య తాండవం చేయడం ఖాయమని ఫ్యాన్స్ ఫిక్స్ అవుతున్నారు. అయితే, ఈ తాండవానికి కావాల్సిన ప్రధాన అంశం ప్రమోషన్స్. ఈ విషయంలో అఖండ మేకర్స్ కాస్త వెనకబడ్డారని చెప్పాలి. ఈ సినిమాను డిసెంబర్ 5న రిలీజ్ చేయనున్నారు. అంటే, 50 రోజులు కూడా లేదు. కానీ, ఈ సినిమా నుంచి ఇప్పటివరకు కేవలం ఫస్ట్ లుక్ పోస్టర్, ఓ గ్లింప్స్ వచ్చింది.

## 'ఓజి' ఓటిటి రిలీజ్.. ఫ్యాన్స్ కోరిక తీరుతుందా?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా ప్రియాంక మోహన్ హీరోయిన్ గా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన సాలిడ్ చిత్రమే ఓజి. పవన్ కోసం ఒక స్ట్రాంగ్ బేస్ ఉన్న యూనివర్స్ ని సుజీత్ సిద్ధం చేసాడు. దీనితో ఈ సినిమా నుంచి నెక్స్ట్ ప్రాజెక్ట్ ల పట్ల మంచి హైప్ ఇప్పుడు నెలకొంది. ఇక ఈ చిత్రం ఓటిటి రిలీజ్ కోసం చూస్తున్న ఫ్యాన్స్ కి దిగ్గజ ఓటిటి సంస్థ నెట్ ఫ్లిక్స్ సాలిడ్ అప్డేట్ ని ఇప్పుడు అందించారు. అయితే ఫ్యాన్స్ మాత్రం ఓటిటి వెర్షన్ లో ఒకటే కోరుకుంటున్నారు. ఓజి ఓటిటిలో కాస్త ఆ డిలీటెడ్ సీన్స్ ఏదో యాడ్ చేస్తే బాగుంటుంది అని భావిస్తున్నారు. పవన్ కళ్యాణ్ చెప్పిన తలలు జాగ్రత్త లాంటి డైలాగ్స్ థియేటర్ లో లేకపోవడంతో బాగా డిజప్పాయింట్ అయ్యారు. మరి ఇలాంటివి ఏమన్నా ఓటిటి వెర్షన్ లో ఉంటాయా ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. మరి ఈ కోరిక నెరవేరుతుందో లేదో తెలియాలి అంటే ఏ అక్టోబర్ 23 వరకు ఆగాల్సిందే.

## కే ర్యాంప్.. సగం క్రింజ్.. సగం క్రేజీ

### 'కే ర్యాంప్' మూవీ రివ్యూ

**నటీనటులు: కిరణ్ అబ్బవరం- యుక్తి తరేజా- సాయికుమార్- నరేష్- మురళీధర్ గౌడ్- వెన్నెల కిషోర్- సంజయ్ స్వరూప్- కామ్న జెఠ్మలాని- కిరాక్ సీత తదితరులు**
**సంగీతం: చేతన్ భరద్వాజ్**
**ఛాయాగ్రహణం: సతీష్ రెడ్డి మాసం**
**మాటలు: రవీంద్ర రాజా**
**నిర్మాతలు: రాజేష్ దండ- శివ బొమ్మక్**
**కథ- స్క్రీన్ ప్లే- దర్శకత్వం: జైన్స్ నాని**



గత ఏడాది దీపావళికి 'క' మూవీతో పెద్ద హిట్ కొట్టాడు యువ కథానాయకుడు కిరణ్ అబ్బవరం. ఈసారి కూడా ఈ పండక్కి అతను కొత్త సినిమాను దించాడు. అదే.. కే ర్యాంప్. కొత్త దర్శకుడు జైన్స్ నాని రూపొందించిన ఈ చిత్రం ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి కిరణ్ కు ఈ దీపావళి కూడా విజయాన్నందించేలా ఉందా? తెలుసుకుందాం పదండి.

**కథ:** కుమార్ అబ్బవరం (కిరణ్ అబ్బవరం) బాగా డబ్బున్న తండ్రికి కొడుకు. చిన్నప్పట్నుంచి అతడికి చదువు మీద ధ్యాస ఉండదు. ఎప్పుడూ తాగుతూ అల్లరి చిల్లరిగా తిరుగుతుంటాడు. తన దగ్గరుంటే కొడుకు బాగుపడట్లేదని.. కుమార్ ను కేరళలోని ఓ ఇంజినీరింగ్ కాలేజీలో డొనేషన్ కట్టి చేర్పిస్తాడు అతడి తండ్రి. అక్కడికెళ్లాక కూడా కుమార్ లో ఏ మార్పు ఉండదు. అక్కడే అతడికి మెర్సీ (యుక్తి తరేజా) పరిచయం అవుతుంది. ఆమె చేసిన సాయానికి ఇంప్రెస్ అయి తనతో ప్రేమలో పడిపోతాడు కుమార్. నెమ్మదిగా మెర్సీ కూడా అతణ్ని ప్రేమిస్తుంది. తాను కోరుకున్న అమ్మాయి ప్రేమించిందని కుమార్ సంబరపడుతుంటే.. మెర్సీకి ఉన్న ఓ సమస్య గురించి అతడికి తెలుస్తుంది. అక్కడ్నుంచి కుమార్ జీవితం ఊహించని మలుపు తిరుగుతుంది. ఇంతకీ మెర్సీ సమస్యేంటి? దాని వల్ల కుమార్ పడ్డ ఇబ్బందులేంటి? ఈ సమస్య పరిష్కారం అయిందా లేదా అన్నది మిగతా కథ.

**కథనం-విశ్లేషణ:** 'కే ర్యాంప్' ఇంట్రడక్షన్ సీన్లో హీరో తాగుతుంటాడు. హీరోయిన్ పరిచయ సన్నివేశంలో కూడా హీరో తాగుతూనే కనిపిస్తాడు. సినిమాలో తొలి పాటకు ముందు కూడా అదే పని చేస్తుంటాడు. ఫైట్ సీన్లో కూడా హీరోకు తాగితే కానీ కొట్టేంత బలం రాదు. సుసైడ్ అటెంప్ట్ చేసి హీరోయిన్ హాస్పిటల్లో చేరితే.. ఆమెను ఫేస్ చేయాల్సిన పరిస్థితుల్లో కూడా హీరో అక్కడ కూడా ఆశ్రయించేది మందునే. సినిమాలో కథ కీలక మలుపు తిరిగే సీన్లో కూడా హీరో మందుకొట్టి కింద పడిపోయి ఉంటాడు. సినిమాకు మహారాజ పోషకులైన యువతకు సినిమాను.. లీడ్ క్యారెక్టర్ని కనెక్ట్ చేయడానికి 'మందు'ను మించిన మార్గం లేదని అనుకున్నారేమో తెలియదు మరి. హీరో పాత్రను ఇలా పరిచయం చేసి.. సిల్లీగా సీన్లు నడిపిస్తుంటే ఇక సినిమా మీద ఏం ఆశలు ఉంటాయి? కిరణ్ అబ్బవరం 'క'కు ముందున్న ఫాంలోకే వెళ్లిపోతున్నాడనే అనిపిస్తుంది. కానీ ఉన్నట్లుండి కథలో వచ్చే ట్విస్టుతో ప్రేక్షకుల్లో ప్రేక్షకుల్లో ఆశలు లేచొస్తాయి. ఆ మలుపు దగ్గర్నుంచి 'కే ర్యాంప్' క్రేజీ రైడ్ గా మారుతుంది. కొంచెం క్రింజ్ గా.. మరీ లౌడ్ గా అనిపించినా సరే.. ద్వితీయార్ధంలో కామెడీ వర్కవుట్ కావడంతో 'కే ర్యాంప్'కు యూత్-మాస్ లో పాస్ మార్కులు పడిపోతాయి.

ప్రధాన పాత్రలకు ఏదో ఒక డిజార్డర్ పెట్టి కామెడీ పండిచడంలో దర్శకుడు మారుతి దిట్ట. భలే భలే మగాడివోయ్.. మహానుభావుడు చిత్రాల్లో అతను ఇలాగే ప్రేక్షకుల మనసులు గెలిచాడు. వేరే దర్శకులు కూడా అతణ్ని అనుసరించారు. కానీ ఒక దశలో ఆ కథలన్నీ ఒకేలా అనిపించడంతో వాటిని పక్కన పెట్టేయాల్సి వచ్చింది. కానీ కొంచెం గ్యాప్ తర్వాత కొత్త దర్శకుడు జైన్స్ నాని.. తన డెబ్యూ మూవీకి ఈ ఫార్ములానే ఎంచుకున్నాడు. చెప్పిన మాట మీద నిలబడకపోయినా.. టైం తప్పినా.. వెర్రెత్తి ప్రవర్తించే హీరోయిన్ పాత్ర చుట్టూ క్రేజీ సీన్లు రాసుకున్నాడు. ఈ పాత్ర కొత్తగా అనిపించకపోయినా.. దాంతో ముడిపడ్డ సీన్లు మాత్రం ప్రేక్షకులను థ్రిల్ చేస్తాయి. బాగా నవ్విస్తాయి. కథానాయిక పాత్రలో ఈ విచిత్ర కోణం బయటికి వచ్చిన దగ్గర్నుంచి ప్రేక్షకుల అటెన్షన్ రాబట్టే 'క్యా ర్యాంప్'.. చివరి వరకు వారిని బాగానే ఎంగేజ్ చేస్తుంది. ముఖ్యంగా వెన్నెల కిషోర్ తో ముడిపడ్డ ఒక ఎపిసోడ్ ద్వితీయార్ధంలో హిలేరియస్ అనిపిస్తుంది. మిగతా సీన్లు కూడా ప్రేక్షకులను నవ్విస్తాయి. చివర్లో ఇచ్చిన కథకు ఇచ్చిన ఎమోషనల్ టచ్ అంతగా కుదరకపోయినా.. అంతకుముందు సీన్లు బాగా పేలడంతో 'కే ర్యాంప్' నాట్ బ్యాడ్ అనే ఫీలింగ్ కలిగిస్తుంది.

కానీ ఈ కథలో మలుపు రావడానికి ముందు వరకు మాత్రం 'కే ర్యాంప్' ప్రేక్షకుల సహనానికి పరీక్ష పెడుతుంది. హీరోను కొంత వరకు అల్లరి చిల్లరిగా చూపించడం వరకు ఓకే కానీ.. ఇందులో కిరణ్ పాత్ర మాత్రం మరీ చికాకు పెట్టేలా సాగుతుంది. ఫస్టాఫ్ అంతా హీరో మందు కొడుతుంటాడు. లేదంటే హీరోయిన్ వెనుక తిరుగుతుంటాడు. ఇంతకుమించి సీన్లేమీ రాసుకోలేదు. ప్రేమ సన్నివేశాల గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. హీరో ఫైట్ చేస్తే హీరోయిన్ ప్రేమలో పడిపోయే సీన్లు ఎన్ని సినిమాల్లో చూడలేదు. తాగి పడిపోయిన హీరోకు హీరోయిన్ నోట్లో నోరు పెట్టి ఊపిరి అందించే సీన్ క్రింజ్ అనిపించకుండా ఎలా ఉంటుంది? ఐతే సినిమాను ఎంత బాగా మొదలుపెట్టినా.. మధ్యలో కాడి వదిలేస్తే చివరికి నెగెటివ్ ఫీలింగే వస్తుంది. అదే సమయంలో ఆరంభం బాగా లేకపోయినా.. మధ్యలో పుంజుకుంటే ఆఖరికి పాజిటివ్ ఫీల్ వస్తుంది. 'కే ర్యాంప్' రెండో కోవకు చెందడం దానికున్న అడ్వాంటేజ్. తొలి గంటలో ఎంత విసిగించినా.. రెండో గంటలో క్రేజీ కామెడీ వల్ల పాస్ మార్కులు పడిపోతాయి.

**నటీనటులు:** కిరణ్ అబ్బవరం తన నటన యూత్ కు నచ్చేలా సాగుతుంది. హీరోయిన్ వెర్రితో నానా కష్టాలు పడే పాత్రలో అతను ప్రేక్షకులను ఎంటర్టైన్ చేశాడు. సెకండాఫ్ లో తన పెర్ఫామెన్స్ బాగుంది. ఇకపై ఇలాంటి ఇర్రెస్పాన్సిబుల్ క్యారెక్టర్లు ఓవర్ డోస్ అయిపోతున్న నేపథ్యంలో ఇకపై అతను కొంచెం మారితే మంచిది. హీరోయిన్ యుక్తి తరేజాకు కీలకమైన పాత్రే దక్కింది. ఆమె గ్లామర్ తో ఆకట్టుకుంది కానీ.. నటన అంత గొప్పగా లేదు. మంచి పెర్ఫామర్ ను ఈ పాత్ర కోసం ఎంచుకోవాల్సింది. దర్శకుడు ప్రతి సన్నివేశంలోనూ సెక్సీగా చూపించడానికి ప్రయత్నించాడు. దాని వల్ల పాత్ర ఔచిత్యం దెబ్బ తింది. మురళీధర్ గౌడ్ నవ్వించాడు. నరేష్ పాత్ర పండలేదు. అది చికాకు పెడుతుంది. సాయికుమార్ తండ్రి పాత్రలో అలవాటైన రీతిలో నటించాడు. వెన్నెల కిషోర్ కాసేపే కనిపించినా తన కామెడీ పేలింది. మిగతా నటీనటులంతా మామూలే.

**సాంకేతిక వర్గం:** 'ఎస్ఆర్ కళ్యాణమండపం'తో కిరణ్ అబ్బవరం కెరీర్లో మరపురాని ఆడియో ఇచ్చిన చేతన్ భరద్వాజ్.. ఈసారి యావరేజ్ పాటలే ఇచ్చాడు. నేపథ్య సంగీతం చెవుల తుప్పు వదిలించేస్తుంది. సతీష్ రెడ్డి మాసం ఛాయాగ్రహణం బాగానే సాగింది. ప్రొడక్షన్ వాల్యూస్ ఓకే. రవీంద్ర రాజా మాటలు కొన్నిచోట్ల పేలాయి. కానీ చాలా చోట్ల డైలాగ్స్ హద్దులు దాటిపోయాయి. కథకుడు-దర్శకుడు జైన్స్ నాని ఎంచుకున్న ప్లాట్ పాయింట్.. దాని చుట్టూ నడిపిన కామెడీ వరకు ఓకే. తన నరేషన్ మరీ లౌడ్ అనిపిస్తుంది. తన స్క్రీన్ ప్లే ఎంగేజింగ్ గా లేదు. ఐతే కామెడీ సీన్లను మాత్రం ఇప్పటి యూత్ నచ్చేలా తీయగలిగాడు.

**రేటింగ్ - 2.5/5**

## కోడళ్లపై పెత్తనం చెలాయించను.. అక్కినేని అమల



అక్కినేని వారి ఇంట ఇటీవల కాలంలో రెండు పెళ్లిళ్లు జరిగాయి. నాగార్జున ఇద్దరు కుమారులు నాగచైతన్య, అఖిల్ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. 2024లో హీరోయిన్ శోభిత దూళిపాళను చైతన్య వివాహం చేసుకోగా... ఈ ఏడాదే ముంబైకి చెందిన వ్యాపారవేత్త జైనబ్ రవ్జీను అఖిల్ పెళ్లాడారు. దీంతో కొత్త కోడళ్ల రాకతో అక్కినేని వారి ఇళ్లు కలకలాడుతుంది. అయితే మామూలుగా అందరి ఇళ్లలో అత్తా- కోడళ్లు ఎలా ఉంటారో అందరీ తెలుసు. కానీ, సెలబ్రిటీలు ఎలా ఉంటారు? ఆ రిలేషన్ ఎలా మెయింటేన్ చేస్తారో తెలుసుకోవాలని చాలా మందికి ఉంటుంది. సెలబ్రిటీల ఇంట్లో అత్తా- కోడళ్ల మధ్య బాండింగ్, వాళ్లు అనుసరించే విధానాలు తెలుసుకోవాలని అనుకుంటారు. ఈ క్రమంలోనే కోడళ్లతో తన అనుబంధం గురించి నాగ్ సతీమణి అమల రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. తన కోడళ్ల గురించి గొప్పగా చెప్పారు. ఆమె కోడళ్లు బంగారం అని అన్నారు. తమ ఇంటికి శోభిత, జైనబ్ రావడంతో తనకు గర్ల్ సర్కిల్ ఏర్పడిందని అమల అన్నారు. వాళ్లు ఎప్పుడూ ఆనందంగా కనిపిస్తారని, వాళ్ల వల్లే జీవితం సరికొత్తగా మారిందని చెప్పారు. కోడళ్లతో ఉన్నప్పుడు భలే సరదాగా ఉంటుందని, ఇక వాళ్ల వ్యక్తిగత విషయాల్లో తలదూర్చనని చెప్పారు. అలాగే ఇంట్లో వాళ్లకు ఇవ్వాల్సిన స్పేస్, కావాల్సిన ఫ్రీడమ్ ఉంటాయని, కోడళ్లు ఇలాగే ఉండాలన్న పట్టింపులేమీ తనకు లేవని అమల చెప్పారు. నా కోడళ్లు ఎల్లప్పుడూ నాతోనే ఉండాలన్న నిబంధనలేవీ పెట్టను. వాళ్లు తమతమ రంగాల్లో రాణిస్తున్నారు. అలా వాళ్లు బిజీగానే ఉంటున్నారు. అంతేకానీ నాకు ప్రత్యేకంగా టైమ్ కేటాయించాలని కోరుకోను. ఇలాగే ఉండాలని డిమాండ్ కూడా చేసే అత్తను నేను కాదు. భార్యగానూ ఏనాడు అలాంటి డిమాండ్లు ఏమీ నాకు లేవు. కానీ టైమ్ దొరికినప్పుడు మాత్రం అందరం సరదాగా గడుపుతాం. ఆ కొద్ది సమయాన్ని నేను చాలా ఎంజాయ్ చేస్తాను. అని అమల చెప్పుకొచ్చారు. దీంతో తన కోడళ్లలో అమల తన కోడళ్లతో చాలా ఫ్రెండ్లీగా ఉంటారని, అత్తా - కోడళ్ల రిలేషన్ ఇంతే హెల్దీగా ఉండాలని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. అయితే పిల్లల పెంపకం విషయంలో మాత్రం అమె చాలా స్ట్రిక్ట్ గా ఉండేవారట. తప్పు చేస్తే అస్సలు ఊరుకునే వారు కాదట. కాగా, అమల 1992లో నాగార్జునను వివాహం చేసుకున్నారు. వీరికి కుమారుడు అఖిల్ ఉన్నారు. తమ పెళ్లికి ముందు నాగ్- అమల కలిసి పలు సినిమాల్లో నటించారు. ఇక నాగార్జున తొలి భార్య లక్ష్మీ దగ్గుబాటి కుమారుడు నాగచైతన్య అని అందరికి తెలిసిందే!

## ఎట్టకేలకు పెళ్లి పీటలెక్కిన యంగ్ హీరోయిన్.. పోస్ట్ వైరల్



పెళ్లి.. మూడు ముళ్ళు.. ఏడడుగులు.. ఇద్దరి వ్యక్తుల మనసుల కలయిక.. జీవితంలో ఒకసారి చేసుకునే అత్యంత పవిత్రమైన ఈ పెళ్లి.. జీవితాంతం గుర్తుండి పోవాలని ఎంతోమంది కలలు కంటూ ఉంటారు. అందులో ప్రత్యేకించి సెలబ్రిటీల గురించి అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కానీ కొంతమంది సెలబ్రిటీలు వైవాహిక బంధంలోకి అడుగు పెట్టడాన్ని చాలా థ్రిల్ ఫీల్ అవుతూ ఉంటారు. అందులో భాగంగానే పెళ్లికి వారం రోజులు ముందుగానే తమ పెళ్లి పనులకు సంబంధించిన ప్రతి విషయాన్ని కూడా అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. కానీ కొంతమంది సెలబ్రిటీలు సైలెంట్ గా వివాహం చేసుకొని ఆ తర్వాత అభిమానులకు తెలియజేస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే ఒక యంగ్ బ్యూటీ.. అది కూడా అత్యంత సింపుల్ గా రిజిస్టర్ మ్యారేజ్ చేసుకొని ఈ విషయాన్ని అభిమానులతో పంచుకుంది. మరి ఆమె ఎవరో ఇప్పుడు చూద్దాం.. ఆమె ఎవరో కాదు అమీర్ ఖాన్ లీడ్ రోల్ పోషిస్తూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం దంగల్. ఈ సినిమాలో అమీర్ ఖాన్ కు రెండవ కూతురిగా నటించిన జైరా వాసిం. తాజాగా ఈమె పెళ్లి చేసుకుంది. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రకటిస్తూ పెళ్లి జరిగినట్లు రెండు ఫోటోలను పంచుకుంది. ఒకటి రిజిస్టర్ పై సంతకం చేస్తున్నట్టు.. మరొక ఫోటోలో ముఖం చూపించకుండా అటు తిరిగి భర్తతో కలిసి..నెలవంకను చూస్తున్నట్లు ఆ ఫోటోలను షేర్ చేసింది. దీనితో సెలబ్రిటీలు, అభిమానులు ఈమెకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఇకపోతే ఈ ఫోటోలలో తన ముఖం కానీ తన భర్త ముఖం కానీ చూపించకుండా.. ఫోటోలు షేర్ చేయడంతో అభిమానులు అతడు ఎవరు? ఎలా ఉంటాడు? అని తెలుసుకోవడానికి తెగ ఆసక్తి కనబరుస్తున్నారు. జైరా వాసిం కెరియర్ విషయానికి వస్తే.. 16 ఏళ్ల ప్రాయంలోనే అమీర్ ఖాన్ హీరోగా నటించిన దంగల్ సినిమాతో వెండితెరకు పరిచయమైంది. ఈ సినిమా ఇండస్ట్రీ హిట్ గా నిలవడమే కాకుండా ఇండియన్ బాక్స్ ఆఫీస్ వద్ద అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రంగా నెంబర్ వన్ స్థానాన్ని దక్కించుకుంది. దాదాపు 2000 కోట్లకు పైగా కలెక్షన్లు వసూలు చేసింది. ఈ సినిమా రికార్డ్స్ ను బ్రేక్ చేయడానికి ఎన్ని సినిమాలు ప్రయత్నం చేస్తున్నా.. కుదరడం లేదు అని చెప్పవచ్చు. అలాంటి ఈ సినిమాలో చిన్నప్పటి గీత ఫోగట్ పాత్రలో నటించిన ఈమెకు.. జాతీయస్థాయిలో ఉత్తమ సహాయనటి అవార్డు కూడా లభించింది.. ఆ తర్వాత సీక్రెట్ సూపర్ స్టార్ సినిమాలో కూడా నటించింది ఈ చిన్నది. ఈ చిత్రానికి కూడా నేషనల్ అవార్డు లభించడం గమనార్హం. ఈమె నటించిన మూడవ చిత్రం ద స్కై ఈజ్ పింక్. ఇదే ఆమె చివరి చిత్రం కూడా. అలా 2019లో ఇండస్ట్రీకి దూరమైన ఈమె సోషల్ మీడియా నుండి తన ఫోటోలను కూడా డిలీట్ చేసింది. అప్పటి నుంచి ఇండస్ట్రీకి కూడా దూరంగా ఉన్న ఈమె ఇప్పుడు సడన్గా పెళ్లి చేసుకుని అభిమానులను ఆశ్చర్యపరిచింది.



## పవన్, లోకేష్, అనిరుద్.. ఇంకోమాట లేదు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన లేటెస్ట్ అవైటెడ్ చిత్రమే "ఓజి". తన ఫ్యాన్ దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన ఈ సాలిడ్ ప్రాజెక్ట్ సెన్సేషనల్ హిట్ అయ్యి పవన్ కెరీర్ లోనే భారీ గ్రాసర్ గా నిలిచింది. అయితే ఈ కాంబినేషన్ తర్వాత పవన్ కళ్యాణ్ నెక్స్ట్ ప్రాజెక్ట్ లలో నిర్మాణ సంస్థ కే వి ఎన్ ప్రొడక్షన్స్ తో ఓ సినిమా లాక్ అయ్యినట్టుగా స్ట్రాంగ్ బజ్ ఇపుడు మొదలైంది. ఇక ఆ నిర్మాణ సంస్థ దగ్గర పవన్, లోకేష్ కనగరాజ్ ల ఇద్దరి డేట్స్ ఉన్నాయి. అలాగే హెచ్ వినోద్ డేట్స్ కూడా ఉన్నాయి కానీ వీటిలో మాత్రం పవన్ ఫ్యాన్స్ పవన్, లోకేష్ కనగరాజ్ అలాగే సంగీత దర్శకుడు అనిరుద్ ల కాంబినేషన్ మాత్రమే కావాలి ఇంకో మాట లేదు అని గట్టిగా కోరుకుంటున్నారు. ఈ ఒక్క కాంబినేషన్ లాక్ అయ్యేలా ఉంటే బాగుంటుంది అని భావిస్తున్నారు. మరి వీరి కోరిక నెరవేరుతుందో లేదో కాలమే నిర్ణయించాలి.

## ట్రైలర్ తర్వాత 'జటాధర'కి మారిందిగా!




మన టాలీవుడ్ టాలెంటెడ్ హీరో నవదలపతి సుధీర్ బాబు హీరోగా బాలీవుడ్ స్టార్ నటి సోనాక్షి సిన్హా తెలుగు ఎంట్రీ ఇస్తూ చేస్తున్న ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ చిత్రమే "జటాధర". దర్శకులు వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ లు తెరకెక్కించిన ఈ చిత్రం నుంచి లేటెస్ట్ గా మేకర్స్ ట్రైలర్ ని రిలీజ్ చేశారు. మరి ఈ ట్రైలర్ తో మాత్రం ఈ సినిమాకి ఇదివరకు లేని బజ్ వచ్చింది అని చెప్పవచ్చు. మెయిన్ గా ఇందులో కంటెంట్ మాట్లాడడంతో ట్రైలర్ చూసిన ప్రతీ ఒక్కరూ దానికోసం సోషల్ మీడియాలో మాట్లాడుకుంటున్నారు. దీంతో ట్రైలర్ ముందు వరకు లేని బజ్ ని అంతా ట్రైలర్ వచ్చాక తీసుకొచ్చి మారింది అని చెప్పాలి. మరి ఈ మూమెంటం ని సినిమా రిలీజ్ వరకు మేకర్స్ క్యారీ చేసుకుంటూ వెళ్తారో లేదో చూడాలి మరి. ఇక ఈ చిత్రంలో శుభలేఖ సుధాకర్, శ్రీనివాస్ అవసరాల తదితరులు కీలక పాత్రల్లో నటించగా ఈ నవంబర్ 7న తెలుగు, హిందీ భాషల్లో రిలీజ్ కి రాబోతుంది.

## మరో కొత్త ప్రాజెక్ట్‌కు వరుణ్ తేజ్ గ్రీన్ సిగ్నల్..?



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ వరుస పరాజయాలు ఆయన కెరీర్‌పై ప్రభావం చూపాయి. కొన్ని సినిమాలు వాయిదా పడగా ఆయన ప్రస్తుతం "కొరియన్ కనకరాజు" చిత్రంపై దృష్టి పెట్టాడు. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో అధిక శాతం షూటింగ్ పూర్తయింది. ఈ చిత్ర షూటింగ్ నవంబర్ చివరినాటికి ముగించనున్నారు. తాజాగా వరుణ్ తేజ్, విక్రమ్ సిరికొండ దర్శకత్వంలో రూపొందనున్న ఓ లవ్ స్టోరీకి ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ గతేడాదే ఫైనల్ అయినప్పటికీ, అనేక కారణాల వల్ల ఆలస్యమైంది. ఇప్పుడు వరుణ్ డిసెంబర్ నుంచి షూటింగ్ ప్రారంభించేందుకు డేట్స్ కేటాయించగా, వచ్చే ఏడాది అమెరికాలో కీలక షెడ్యూల్ జరగనుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ ప్రాజెక్ట్ ఆయనకు తిరిగి మంచి బూస్ట్ ఇవ్వగలదని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## 'డ్యూడ్' ఇంటర్వెల్ లో 10 సినిమాల టీజర్లు



కోలీవుడ్ యంగ్ హీరో ప్రదీప్ రంగనాథన్, ప్రేమలు ఫేమ్ మమిత బైజు లీడ్ రోల్స్ లో నటించిన డ్యూడ్ మూవీ రీసెంట్ గా వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయిన విషయం తెలిసిందే. అసిస్టెంట్ డైరెక్టర్ కీర్తిశ్వరన్ దర్శకుడిగా పరిచయం అయిన ఆ సినిమాను టాలీవుడ్ ప్రొడక్షన్ హౌస్ మైత్రి మూవీ మేకర్స్ పై నవీన్ ఎర్నేని, రవిశంకర్ నిర్మించారు. అక్టోబర్ 17వ తేదీన థియేటర్స్ లో విడుదల అయిన డ్యూడ్ సినిమా చూసిన వారంతా అనేక మంది నెటిజన్లు, సినీ ప్రియులు రివ్యూస్ ఇస్తున్నారు. ముఖ్యంగా ప్రదీప్ యాక్టింగ్ ను కొనియాడుతున్నారు. అదే సమయంలో హైదరాబాద్ మైత్రి విమల్ థియేటర్ లో డ్యూడ్ మూవీ చూసిన వారు పెట్టిన పోస్టులు ఇప్పుడు వైరల్ గా మారాయి. నగరంలోని బాలానగర్ లో ఉన్న ఆ థియేటర్ కు స్పెషల్ క్రేజ్ ఉంది. ఇప్పుడు అక్కడ ప్రదీప్ డ్యూడ్ సినిమా ప్రదర్శితమవుతుండగా.. సినిమా మొదలవ్వక ముందు, ఇంటర్వెల్ తో కలిపి 10 సినిమాల టీజర్లను ప్లే చేస్తున్నారు. ఆ విషయాన్ని చెబుతూ పోస్ట్ చేసిన స్క్రీన్ షాట్లు.. ఇప్పుడు తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఆ 10 చిత్రాలు ఇవే..

1. రావు బహదూర్ 2. విశ్వంభర 3. అఖండ 2 4. ఉస్తాద్ భగత్ సింగ్ 5. పెద్ది 6. ది రాజా సాబ్ 7. కపుల్ ఫ్రెండ్లీ 8. అనగనగా ఒక రాజు 9. ది ప్యారడైజ్ 10. ఆంధ్ర కింగ్ తాలూకా

అయితే ఆ పది సినిమాల్లో చాలా చిత్రాలు వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. కొన్ని 2025లోనే విడుదల అవ్వనున్నాయి. వాటిలో చాలా చిత్రాల షూటింగ్స్ ఇప్పటికే కంప్లీట్ అయ్యాయి. మరిన్ని త్వరలోనే పూర్తి చేసుకోనున్నాయి. పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుపుకుని రిలీజ్ కు కూడా సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే ఆ పది సినిమాల టీజర్స్ ను ఆయా మేకర్స్ సోషల్ మీడియాలో రిలీజ్ చేయగా.. సూపర్ రెస్పాన్స్ అందుకున్నాయి. సినీ ప్రియులను ఆకట్టుకున్నాయి. ఇప్పుడు వాటన్నింటినీ ఒకేసారి డ్యూడ్ మూవీ సమయంలో ప్లే చేయడం విశేషం.

సాధారణంగా ఏ సినిమా టైమ్ లో అయినా థియేటర్స్ లో గ్లింప్సెస్ ప్లే అవుతుంటాయి.

## కీర్తి సురేష్‌తో ఆ లక్కీ ఛాన్స్ కోసం..!



బలగం వేణు ఎల్లమ్మ సినిమా చుట్టూ జరుగుతున్న ఈ పరిణామాలు సినిమా గురించి మరింత డిస్కషన్ పాయింట్ అయ్యింది. నానితో మొదలైన ఎల్లమ్మ హీరో చర్చ నితిన్, శర్వానంద్ తో పాటు ఒక తమిళ హీరోని కూడా పరిగణలోకి తీసుకోగా ఫైనల్ గా దేవి శ్రీ ప్రసాద్ ఆ సినిమాలో ఛాన్స్ అందుకున్నాడని తెలుస్తుంది. ఐతే డీఎస్పీని ఒప్పించేలా.. అతని తెరంగేట్రం సినిమా అయ్యేందుకు ప్రేరేపించిన అంశాలు ఏంటన్నది ఆసక్తికరంగా మారింది. ఎల్లమ్మ కథ మీద వేణు చాలా రోజులు వర్క్ చేశాడు. బలగం సినిమా ఎలాగైతే రూటెడ్ లో తీసుకెళ్లాడో అలానే ఎల్లమ్మ కథ కూడా అలానే ఉంటుందట.

**పల్లెల్లో వేడుకలా జరిగే అమ్మవారి పండగ..** గ్రామదేవతగా ఇప్పటికీ పల్లెల్లో వేడుకలా జరిగే అమ్మవారి పండగ.. దాని చుట్టూ ఉండే ప్రజల నమ్మకాలు.. ఎల్లమ్మ కథా వస్తువుగా రాసుకున్నాడట వేణు యెల్దండి. ఐతే ఈ సినిమాలో హీరోయిన్ కీర్తి సురేష్ సెలెక్ట్ అయ్యింది. ముందు ఈ సినిమాలో సాయి పల్లవిని తీసుకోవాలని అనుకోగా ఆమె బిజీగా ఉండటం వల్ల కీర్తి సురేష్ ని లాక్ చేశారు. మహానటితో ప్రేక్షకుల మనసులు గెలిచిన కీర్తి సురేష్ ఆ తర్వాత ఆ రేంజ్ స్కోప్ ఉన్న రోల్ దక్కలేదని ఫీల్ అవుతుంది. అందుకే ఎల్లమ్మ కథ ఆమె దగ్గరకు వచ్చినట్టు అయ్యింది. ఫైనల్ గా ఎల్లమ్మ దేవి శ్రీ ప్రసాద్, కీర్తి సురేష్ కలిసి స్క్రీన్ షేర్ చేసుకునే సినిమా అవుతుంది. డైరెక్టర్ వేణు ఈ సినిమాలో కొన్ని సీన్స్ చాలా ప్రత్యేకంగా ఇదివరకు ఎప్పుడు తెర మీద చూడని సన్నివేశాలు రాసుకున్నాడట. అందుకే టీం అంతా కూడా సినిమా మీద అంత నమ్మకంగా ఉన్నారు.

Printed, Published & Owned by **Mandalapu Benarji Naddh** and Printed at Raghava Printers, N.T.R. journalist Colony, Near Dakshnya, J.K.C. College Road,GUNTUR,and Published at N.T.R. journalist Colony, Near Dakshnya, J.K.C. College Road,GUNTUR, Editor.: Mandalapu Benarji Naddh

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



మైదుకూరు ( కాకతీయ)అక్టోబర్ 18: మైదుకూరు నియోజవకవర్గాని కి చెందిన 18 బాధిత కుటుంబాలకు ప్రొద్దుటూరు క్యాంప్ ఆఫీస్ నందు 12 లక్షల 35000 సీఎం రిలీఫ్ ఫండ్ ను మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ శనివారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గం లో ప్రతి గ్రామంలో ప్రతి పల్లెలందు 18 మంది బాధిత కుటుంబాలకు సీఎం సహాయక నిధి కింద సహాయం చేసినట్లు ఆయన తెలిపారు





# పర్యావరణానికి హాని కలుగకుండా గంజాయి ధ్వంసం

ఏలూరు (కాకతీయ): జిల్లా లో నమోదు అయ్యిన 58 కేసులలో స్వాధీనం చేసుకొన్న 3403.753 కేజీల గంజాయి నీ పర్యావరణ అనుకూల పద్ధతిలో ధ్వంసం చేయనున్నట్లు ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వెల్లడించారు. ఏలూరు జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న పోలీస్ స్టేషన్లో పట్టుకున్న గంజాయిను ధ్వంసం చేసే కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నియంత్రణలో భాగంగా, భారీ మొత్తంలో స్వాధీనం చేసుకున్న గంజాయిని పర్యావరణానికి ఎటువంటి హాని కలగకుండా ధ్వంసం చేసే కార్యక్రమం గుంటూరు జిల్లాలో జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్ వారు నిర్వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ , ఏలూరు రేంజ్ ఐజీ జి.వి.జి. అశోక్ కుమార్ ఐపీఎస్ ల పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ ఈగల్ ఐజీ రవి కృష్ణ ఐపీఎస్ మరియు ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ లు ప్రత్యేకంగా ఈ ప్రక్రియను పర్యవేక్షించారు. ధ్వంసం చేసే ప్రాంతము గుంటూరు జిల్లాలోని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్ మొత్తం పరిమాణం 3403.753 కిలో గ్రాములు గంజాయి, ఏలూరు జిల్లాలో నమోదైన 59 కేసులకు సంబంధించిన గంజాయి ఉంది. పర్యావరణ అనుకూల దహన ప్రక్రియ సాధారణంగా గంజాయిని దహనం చేయడం వల్ల కాలుష్యం ఏర్పడుతుంది. అయితే, ఈ కార్యక్రమంలో పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని గంజాయిని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్ లోని ప్రత్యేకమైన, అధునాతన యంత్రాలలో దహనం చేసే కార్యక్రమము. ఈ పద్ధతి ద్వారా దహనం చేయడం వల్ల కాలుష్యం అతి తక్కువగా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు మాట్లాడుతూ, రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నియంత్రణపై ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఉక్కు పాదము. గంజాయిని ధ్వంసం చేయడం ద్వారా మాదక ద్రవ్యాల అక్రమ రవాణా మరియు విక్రయదారు లకు గట్టి హెచ్చరిక పంపినట్లు తెలిపారు. యువత మరియు ప్రజలు డ్రగ్స్, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని, లేని పక్షంలో చట్ట ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమం, ఏలూరు జిల్లా పోలీస్ శాఖ గంజాయి అక్రమ రవాణాపై పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని మరియు స్వాధీనం చేసుకున్న వస్తువులను చట్ట ప్రకారం, పారదర్శకంగా ధ్వంసం చేస్తుందని ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ తెలియ చేసినారు.

# గుబ్బల మంగమ్మ తల్లి ఆలయ పరిసరాలు శుభ్రం

ఏలూరు (కాకతీయ): జిల్లా బుట్టాయిగూడెం మండలం శ్రీ శ్రీ గిరిజన ఆరాధన దైవం శ్రీ గుబ్బల మంగమ్మ తల్లీ పరిసరాల ప్రాంతంలో ఎప్పటికప్పుడు పరిశుభ్రత చెపిస్తున్న ఆలయ కమిటీ..!!! ఏలూరు జిల్లా, బుట్టాయిగూడెం మండలం, కామవరం గ్రామంలో దట్టమైన అడివిలో వెలిసిన శ్రీ



శ్రీ గుబ్బల మంగమ్మ తల్లీ దగ్గర నిత్యం భక్తులతో రద్దిగా ఉంటుంది. భక్తులు మొక్కు బడులు సమర్పించి అమ్మవారి దగ్గర బంధువులను పిలిచి అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాట్లు చేస్తారు. అనంతరం తిని ఎక్కడ పడితే అక్కడే పడేసిన అన్నం ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు మరియు అనేక రకాల ప్లాస్టిక్ కవర్స్ తో చెత్తతో ఆలయ ప్రగాణంలో పూర్తిగా నిండిపోతుంది. కనీసం పక్కన ఉన్న చెత్త కుండీలో కూడా భక్తులు తిన్నా ప్లేట్స్, గ్లాస్లు కూడా వెయ్యడం లేదు అని ఆలయ కమిటీ వారు వాపోయారు. !



పర్యావరణ పరిరక్షణ కాపాడాల్సిన మనమే ఇలా చేస్తే పర్యావరణనికి ఎంత ముప్పు వస్తుంది అని AP Forest dept వారు భక్తులు తెలుసుకోవల్సి ఉంది అని చెప్పారు. చెత్త చెదారం మొత్తం వాటిని ఆలయ కమిటీ వారు ప్రతి రోజు 10 మంది నుండి 15 మంది కూలీలతో ప్రతీ రోజు పరిశుభ్రత చేపిస్తూ ఉంటారు. ఐన్నప్పటికి ప్లాస్టిక్ మట్టిలో కలిసి పోవడానికి చాలా సంవత్సరలు పడుతుంది. అని కమిటీ వారు వాపోతున్నారు. భక్తులు ఇప్పటినుండి మీ అన్నసమారాధన కార్యక్రమంనికి ప్లాస్టిక్ మానేసి.

ఆలయ కమిటీ, AP Forest dept వారు పైన తెలిపిన విధంగా అమ్మవారి దగ్గర పేపర్ ప్లేట్స్, పేపర్ గ్లాసులు, బయో కవర్స్ మాత్రమే అమ్మవారి సన్నిధిలోకి అటవీ లోపలికి అనుమతిస్తారు. ప్లాస్టిక్ పూర్తిగా గుబ్బల మంగమ్మ తల్లీ సన్నిధిలో నిషేదించడం జరిగింది,ఈ నిబంధనలు అతిక్రమించిన వారిపై ACT 1967 నిబంధనలు ప్రకారం కఠిన చర్యలు AP Forest dept మరియు ఆలయ కమిటీ వారు తీసుకుంటాము అన్నారు. ఇకనుండి ఆలయానికి వచ్చే భక్తులు ప్లాస్టిక్ నిషేధించి పేపర్ వస్తువులు వాడాలని పర్యావరణాన్ని కాపాడాలని ఆలయ కమిటీ కోరుతున్నారు.

# బాణసంచా దుకాణాలలో భద్రతా ప్రమాణాల తనిఖీ



ఏలూరు (కాకతీయ): జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ నూజివీడు డిఎస్పీ కె వి వి ఎన్ వి ప్రసాద్ యొక్క ఆదేశాలపై నూజివీడు పట్టణంలో క్రాకర్ (బాణసంచా) దుకాణాలలో భద్రతా ప్రమాణాలను తనిఖీ చేసేందుకు నూజివీడు సబ్ కలెక్టర్ జాయింట్ యాక్షన్ కమిటీ బృందం పర్యటన చేపట్టింది. దీపావళి పండుగ సీజన్ లో అగ్ని ప్రమాదాల నివారణ మరియు ప్రజల భద్రతను నిర్ధారించేందుకు ఉద్దేశించబడింది. తనిఖీ బృందం మరియు ప్రాంతం ఈ తనిఖీల్లో నూజివీడు టౌన్ ఇన్స్పెక్టర్ సత్య శ్రీనివాస్ టౌన్ ఎస్ఐ నాగేశ్వర రావు పాల్గొన్నారు. పోలీసు బృందంతో పాటు, భద్రతా ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించడానికి నూజివీడు తహశీల్దార్ మరియు అగ్నిమాపక అధికారి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తనిఖీలు ప్రధానంగా నూజివీడు పట్టణం లోని లైసెన్స్ పొందిన క్రాకర్ దుకాణాలపై దృష్టి సారించాయి.

పరిశీలించిన అంశాలు (భద్రతా ఏర్పాట్లు)

అగ్ని ప్రమాదాలను నివారించడానికి దుకాణాలలో అమలు చేస్తున్న ఏర్పాట్లను బృందం క్షుణ్ణంగా పరిశీలించింది: భద్రతా సదుపాయాలు దుకాణాలలో అగ్నిమాపక పరికరాలు సరిపడా ఉన్నాయా, అవి పనిచేసే స్థితిలో ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు.

నిల్వ ప్రమాణాలు క్రాకర్ల ను నిల్వ చేసే విధానం, లైసెన్సు కు అనుగుణంగా పరిమితులు, మరియు నిల్వ ప్రాంతం యొక్క భద్రతను పరిశీలించారు. తహశీల్దార్ పర్యవేక్షణ నిబంధనలకు అనుగుణంగా లైసెన్స్ షరతులు పాటిస్తున్నారా లేదా అని తహశీల్దార్ బృందం ధృవీకరించింది.

అగ్నిమాపక మార్గదర్శకాలు క్రాకర్ దుకాణాలకు అగ్నిమాపక శాఖ జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా, దుకాణ యజమానులకు ఇన్స్పెక్టర్ మరియు ఎస్ఐ పలు సూచనలు చేశారు భద్రతా నియమాలను ఉల్లంఘించిన దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి లేని లేదా ప్రమాదకరమైన బాణసంచా అమ్మకాలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. ఎటువంటి అగ్ని ప్రమాదం సంభవించినా తక్షణమే పోలీసులకు మరియు అగ్నిమాపక విభాగానికి సమాచారం అందించాలని సూచించారు. ఈ అంతర్-విభాగాల సమన్వయంతో చేపట్టిన తనిఖీలు, పండుగల సమయంలో ప్రజలందరూ భద్రతానీయమ నిబంధనలను పాటిస్తూ ఉండాలని ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలందరూ ఆనందంగా పండగలు జరుపుకోవాలని అధికారులు తెలియ చేసినారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- డాక్టర్ ఆర్ శ్రీనివాస్



రాజుపాలెం (కాకతీయ) : రాజుపాలెం మండలం లోని కొండమోడు వీరమ్మ కాలనీలో డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం మరియు అవగాహన సదస్సు దోమల ద్వారా నీటి కలుషితం ద్వారా ఈగల ద్వారా పేనుల ద్వారా వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శనివారం వెక్టార్ బర్న్ వ్యాధులు అతిసార వ్యాధి పై జరిగిన అవగాహన సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు, వాంతులు, విరోచనాలు, టైఫాయిడ్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమల వ్యాప్తిని అరికట్టుటకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఇంటిలో ఇంటి చుట్టూ ప్రక్కల వారం రోజుల పైబడిన నిల్వ ఉన్న నీటిని గుర్తించి వాటిని తొలగించాలన్నారు. ఇంటిలో, ఇంటి



పరిసరాలలో నీరు నిలవ లేకుండా చూడాలన్నారు. ఇంటి ముందు మురుగు కాలవలలో చెత్తాచెదారం వేయకూడదన్నారు. మురుగునీరు ఎప్పుడు పారునట్లు చూడాలన్నారు. నిల్వ ఉన్న మురుగునీటి యందు వారానికి ఒక్కసారి కిరోసిన్ గాని వాహనాల రిపేర్ చేసినా మడ్డి ఆయిల్ వేస్ట్ ఆయిల్ గాని చల్లితే దోమల పుట్టుకను అరికట్టవచ్చు అన్నారు. ఇంటిలో, ఇంటి పరిసరాల్లో ఉన్న పనికిరాని పాడైన తొట్లు డబ్బాలు టైర్లు కొబ్బరి చిప్పలు జాడీల్లో మొదలగు వాటిలో వర్షపు నీరు చేరి దోమలు ఉత్పత్తి జరుగుతాయి కాబట్టి అలాంటి వాటిలో నీటిని తొలగించాలన్నారు. వర్షాకాలంలో డయేరియా వ్యాధి పట్ల ఎలాంటి నిర్లక్ష్యం వద్దు అన్నారు. చిన్నారుల్లో ఈ వ్యాధి లక్షణాలను గుర్తిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఆహార నియమాలు చిన్నపాటి జాగ్రత్తలు ద్వారా అతిసార వ్యాధిని నియంత్రంచవచ్చు అని పేర్కొన్నారు. దోమ పుట్ట రాదు బిదోమ కుట్ట రాదు, దోమతెరలు వాడండిబిదోమ కాటు నుండి రక్షణ పొందండి, పరిసరాల పరిశుభ్రతబిఆరోగ్యానికి భద్రత, చేయి చేయి కలుపుదాంబిడెంగ్యూ వ్యాధిని అరికడదాం అని తెలియపరుస్తూ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరచి వ్యాధి నిరోధక శక్తి పెంచడానికి ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, శిరీష ,ప్రియదర్శిని, రాములమ్మ ,లక్ష్మీనారాయణ ఆయుష్ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కోటనెమలిపురిలో స్వచ్ఛ ఆంధ్ర



రాజుపాలెం (కాకతీయ) రాజుపాలెం మండలం లోని కోట నెమలిపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల నందు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర లో భాగంగా ప్రతి నెల 3వ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం గా పాటించాలి. ఈ నెల (అక్టోబర్) థీమ్ CLEAN AIR శుద్ధ గాలి డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి మరియు అచ్చమ్మ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ వాయు కాలుష్యం ఎక్కువగా జరుగుతుంది కాబట్టి దీపావళి పండుగకు నేచురల్




క్రాకర్స్ దీపాలు వెలిగించాలని కాలుష్యకారమైన బాంబులు కాల్చకూడదని తెలియపరిచారు. ప్లాస్టిక్ ను నిషేధించాలని ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకూడదని తెలియపరిచారు. వ్యవసాయదారులు పంట పొలాల్లో మిగిలిన పంటను కాల్చకూడదని మరియు రవాణా సౌకర్యాలకు ప్రభుత్వ ట్రాన్స్పోర్ట్ ను ఎక్కువగా వినియోగించుకోవాలని వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి విరివిగా మొక్కలు నాటాలని మరియు విద్యార్థిల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. మరియు శుద్ధ గాలి గురించి ర్యాలీ నిర్వహించడం జరిగింది పర్యాన రక్షణ గురించి ఔషధ మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాంబయ్య, చల్లా శాంతి పెద్దమ్మాయి ఆయుష్ సిబ్బంది లక్ష్మీనారాయణ గ్రామ పెద్దలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డికి శ్రీహజ్రత్ మగ్దూమ్ బాబా దర్గా ఉరుసు ఆహ్వానం



నందలూరు ( కాకతీయ) అక్టోబర్ 18: నందలూరు మండలంలోని నందలూరు గ్రామంలో ఈనెల 30 వ తేదీన గంధము,31 వ తేదీన ఉరుసు నిర్వహిస్తున్నట్లు ఉరుసు మహోత్సవానికి మండల పరిషత్ అధ్యక్షులు మేడా విజయభాస్కర్ రెడ్డి కి ఆహ్వాన పత్రికను అందజేసి మహోత్సవానికి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో ఆస్థాన గురువులు హైదర్ సాహెబ్. ధార్మిక కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చిన మండల పరిషత్ అధ్యక్షులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కో ఆప్షన్ సభ్యులు కలీముల్లా ఖాన్. తెలిపారు.

# అన్నమయ్య ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రఘురాం రాజు చే జర్నలిస్టులకు టపాసులు, స్వీట్లు పంపిణీ




రాజంపేట (కాకతీయ) అక్టోబర్ 18: రాజంపేట అన్నమయ్య ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండూరు రఘురామరాజు అధ్యక్షతన శనివారం విలేకరులకు గిఫ్ట్ బాక్స్ లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం రాజంపేట ఎంపీడీవో మీటింగ్ హాల్లో ప్రెస్ క్లబ్ భవిష్యత్తులో చేపట్టబోవు అభివృద్ధి పనులు గురించి విలేకరులతో చర్చించి అధ్యక్షుడు కొండూరు రఘురామరాజు విలేకరులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాజంపేట రూరల్ మండల జనరల్ సెక్రెటరీ సుబ్బరాజు చేతుల మీదుగా విలేకరులకు గిఫ్ట్ బాక్సును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు తేజం రవిచంద్ర ప్రసాద్, విజయ్ కుమార్, సుబ్బ నరసింహులు, శ్రీధర్, అనిల్ కుమార్, శ్రీనివాసాచారి, ఓబులేష్, నరసింహ, రవిబాబు, అశోక్ రెడ్డి,దివాకర్ నాగరాజా ఆచారి తదితరులు పాల్గొన్నారు.














## పి4 జిఎస్‌డబ్ల్యూఎస్ మొబైల్ అప్లికేషన్ పై అవగాహన !

### - ఎంపీడీవో శ్రీధర్ నాయుడు

మైదుకూరు ( కాకతీయ) అక్టోబర్ 18: మైదుకూరు మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో గత రెండు రోజులుగా సచివాలయ సిబ్బందికి ,సర్పంచులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఈ రోజూ పి4 పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో శ్రీధర్ నాయుడు శనివారం తెలిపారు.ఈ అవగాహన సదస్సులో వినోద్ కుమార్ పువ్వాడి (యాంగ్ ప్రొఫెషనల్, స్వర్ణాంధ్ర విజన్ 2047) మాట్లాడుతూ పి4 లో భాగంగా మండలం లోని 11 సచివాలయం సిబ్బందిని 179 క్లస్టర్లుగా విభజించడం జరిగిందని, వారి క్లస్టర్ పరిధిలోని బంగారు కుటుంబాలను తప్పకుండా కలిసి వారి యొక్క అవసరాలను తెలుసుకొని పి4 జి ఎస్ డబ్ల్యుఎస్ అప్లికేషన్ లో పొందుపరచవలసిన బాధ్యత వీరిపై ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీధర్ నాయుడు, డిప్యూటీ ఎంపిడిఓ ఫ్లోరెన్స్ పేఖి, ఏవో నాగేంద్ర బాబు, 13 గ్రామ పంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు, సివిఏపీయూ సిబ్బంది పాల్గొనడం జరిగినది.







## ప్రజలుఆనందంగాదీపావళినిజరుపు కోవాలి..
## ప్రతి ఇంట్లో దీపావళివెలుగులు వెలగాలి...

### - రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

నందలూరు (కాకతీయ) అక్టోబర్ 18: ప్రతి కుటుంబంలో ఆనంద విలువలు నెలకొనాలి అని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్రాజు తెలిపారు. రాజంపేట నియోజకవర్గం నందలూరులోశనివారం,దీపావళి టపాసుల దుకాణాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి సమయంలోప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకొని ఆనందంగా పండుగ జరుపుకోవాలని, అలాగే టపాసులు పేల్చే సమయంలో పిల్లలను జాగ్రత్తగా తల్లిదండ్రులు చూసుకోవాలని, ప్రతి ఒక్కరూ దీపావళి జీవితాలలోఅంధకారాన్ని పోగొట్టుకొని వెలుగుల్లో జీవించేలా ముందడుగు వేయాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టీసీ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు,నందలూరు టిడిపి మండల అధ్యక్షుడు జంగం శెట్టి సుబ్బయ్య,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్, క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్, మదనమోహనపురం సర్పంచ్ యానాది, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులుగంధం, గంగాధర్, గంటా,గోపి, రాజంపేట టిడిపి ఉపాధ్యక్షుడు సతీష్ రాజు, నందలూరు నీటి సంఘం ప్రెసిడెంట్, బూసెట్టి,వెంకటసుబ్బయ్య, ఎస్సీ సెల్ నాయకులు జ్యోతి శివ, నీలిపల్లి రెడ్డయ్య, నంద లూరు గ్రామ టిడిపి అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, గంగాధర్, తేజల ఆనంద్, రెడ్డి శేఖర్, రమేష్, నారపు శెట్టి శివ, రాజా, మా భాష, గణేష్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాగ్రత్తలు పాటించండి ఆనందంగా దీపావళి జరుపుకోండి

### - రాజంపేట ఫైర్ ఆఫీసర్ పివి రాధాకృష్ణ



రాజంపేట (కాకతీయ) అక్టోబర్ 18: రాజంపేట పరిసర ప్రాంత ప్రజలందరూ జాగ్రత్తలు పాటించి ఆనందంగా దీపావళి పండుగను జరుపుకోవాలని స్థానిక అగ్నిమాపక కేంద్రం అధికారి పివి రాధాకృష్ణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టపాసులు కాల్చేటప్పుడు దూరంగా ఉండాలని దగ్గర నుంచి ఎటువంటి పరిస్థితుల్లో టపాసులు కాల్చరాదని వివరించారు. అత్యధిక సౌండ్ వచ్చే టపాసులను ఇళ్ల మధ్యలో కాకుండా దూరంగా తీసుకువెళ్లి కాల్చాలని వివరించారు. కొందరు చేతులతో పట్టుకొని టపాసులు కాలుస్తూ ఉంటారని ఇది చాలా ప్రమాదం అని చెప్పారు. ఇప్పటికే అనేక చోట్ల చేతితో పట్టుకొని టపాసులు కాల్చడం వల్ల ప్రమాదాల గురై బాధలు పడుతున్నారని తెలిపారు. పెద్దలు దగ్గర ఉండి పిల్లల చేత టపాకులు కాల్పించాలని చెప్పారు. టపాసులు కాల్చే సమయంలో ప్రతి ఒక్కరు చెప్పులు వేసుకోవాలని అన్నారు. టపాసులు కాల్చిన తర్వాత నిప్పులు ఆర్పి వేసి ఇంటి ఎదురుగా తోసివేసి శుభ్రం చేసుకోవాలని వివరించారు. టపాకులు కాల్చిన తర్వాత ప్రతి ఒక్కరు చిన్న పిల్లలతో సహా చేతులు శుభ్రంగా కడుక్కోవాలని వివరించారు. టపాసుల దుకాణాలు గృహాల మధ్యలో ఉండరాదని హెచ్చరించారు. ఎవరైనా మాట వినకుండా గృహాల మధ్యలో టపాసుల దుకాణాలు ఏర్పాటు చేస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎవరైనా గృహాల మధ్యలో టపాసు దుకాణాలు ఏర్పాటు చేసే చూసినవారు వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. అలాంటి వారిపై వెంటనే చర్య తీసుకోబడుతుందని చెప్పారు. దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని తప్ప విషాదాన్ని కొని తెచ్చుకోరాదని తెలిపారు. దుకాణదారులు కూడా జాగ్రత్తలు తీసుకొని దుకాణాలను నడపాలని వివరించారు ఏమాత్రం పొరపాటు జరిగిన స్టాల్స్ మొత్తం ఇబ్బందుల్లో పడతాయని హెచ్చరించారు. స్టాల్స్ వారు అధికారులు చెప్పిన విధంగా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

## అస్తవ్యస్తం.. దేశ దిమ్మరుల జీవన విధానం

- కూటికోసం ప్రాణాంతక ఫీట్లు
- బడిలో ఉండాల్సిన చిన్నారి బజారులో పాట్లు
- వారి ఆకలి కష్టాలు దేవుడికెరుక



రాజంపేట (కాకతీయ) అక్టోబర్ 18: రెండు పూటలా నాలుగు వేళ్ళు నోట్లోకి వెళ్లేందుకు గతంలో పెద్దలు పడ్డ కష్టాలు అన్నీ ఇన్నీ కావు. పేద, మధ్య తరగతి కుటుంబాలలోని వయసు పైబడిన పెద్దవారు తమ పిల్లలకు మూడు పూటలా తిండి పెట్టడం కోసం వారు ఎన్ని కష్టాలు పడేవారో నేటికీ పేద కుటుంబాలలో కథలుగా చెప్పుకుంటూ ఉంటారు. నడి జామున నిద్రలేచి చంకకు చద్దన్నం మూట తగిలించుకొని అడవి బాట పట్టి చెట్లు-చేమలు, వాగులు-వంకలు దాటి చెప్పులు కూడా లేక ముల్లులు నిండిన ఆనెలతో కూడిన పాదాలతో నొప్పిని భరిస్తూ శక్తికి మించిన బరువును భుజాలపై మోసుకొని తెచ్చిన బోధ కట్టలనో.. ఎండు కట్టెలనో ఆసామికి అమ్మి వారిచ్చే వడ్ల గింజలను ఇంటికి తీసుకొచ్చి రోటిలో వేసి రోకటితో దంచితే వచ్చిన నూకలను గంజి కాచి పిల్లలకు పెట్టగా కొసరు మాత్రమే తిని అర్ధాకలితో నిద్రలోకి జారుకునే ఆనాటి పేదల కష్టాలు వర్ణనాతీతం. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. పౌష్టికాహారాలు తినలేకపోయినా.. కడుపు చేతపట్టుకుని మంచంలో పడుకునే రోజులు పోయాయి. ఇలాంటి ఆధునిక సమాజంలో కూడా ఒక్క పూట తిండి కోసం ఒళ్ళు గగుర్పొడిచే ప్రాణాంతకమైన ఫీట్లు చేస్తూ బతుకునీడుస్తున్న దేశ దిమ్మెరుల గాథ వర్ణనాతీతం.



సంచార జాతులైన దేశదిమ్మరులు వాతావరణాన్ని బట్టి వారికి అనువైన ప్రదేశాలను ఎంచుకుంటూ ఊరూరు సంచరిస్తూ జీవనం కొనసాగిస్తుంటారు. వారికి పారంపర్యంగా వచ్చిన కొన్ని సర్కస్ విన్యాసాలను ప్రదర్శిస్తూ చూపరులను ఆకర్షించి వారిచ్చినంత పుచ్చుకొని అర్ధాకలితో అలమటిస్తూ బ్రతుకునీడుస్తుంటారు. అలాంటి దేశదిమ్మరులే చాలా కాలం తర్వాత రాజంపేట పట్టణం రైల్వే స్టేషన్ రోడ్డులోని ఎల్ఐసి ఆఫీస్ వద్ద 12 ఏళ్లు వయసు కూడా దాటని ఓ చిన్నారితో ప్రాణాంతక ఫీట్లు చేయిస్తూ ఓ దేశ దిమ్మర కుటుంబం జానెడు పొట్ట కోసం వారు చేస్తున్న విన్యాసాలు హృదయాలను కలచివేసింది. చక్కగా బడిలో కూర్చొని అక్షరాలు నేర్చుకోవాల్సిన చిన్నారి వీధుల్లో ప్రాణాంతక విన్యాసాలు చేసి తన ప్రతిభను గుర్తించి తగిన గౌరవం ఇవ్వని మానవత్వం లేని మనుషుల దగ్గరకెళ్ళి జోలె పట్టుకుని భిక్షాటన చేస్తుంటే కొన్ని పాషాణ హృదయాలు జోలెలో రూపాయి వేయకుండా వెనుదిరుగుతుంటే అక్కడే ఉన్న కొన్ని జాలి కలిగిన గుండెలు బరువెక్కాయి. కానీ, జోలెలో రూపాయికి బదులు రూ 10 లు వేయగలరే గానీ వారి కష్టాలు తీర్చలేరు., వారి బతుకులు మార్చలేరు.

### ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

అబ్బురపరిచే వారి విన్యాసాల ప్రదర్శనలో ఏ మాత్రం పొరపాటు జరిగినా కనీసం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందేందుకు కూడా ఆధార్ కార్డులు కూడా లేని జీవితాలు వారివి. ఇలాంటి దయనీయమైన సంచార జాతులెన్నో ఉన్నాయి. సేవ పేరుతో ఫోటోలకు ఫోజులిచ్చి లక్షలాది రూపాయలు విదేశాల నుంచి ఫండ్ రూపంలో వెనకేసుకొనే కొన్ని స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు ఇలాంటి సంచార జాతులపై దృష్టి కేంద్రీకరించి వారికి గుర్తింపు కార్డులు మంజూరు చేయించి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాంటి దేశదిమ్మరులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులతో పాటు స్థిర నివాసం ఏర్పరిచి విద్య, ఉపాధి వసతులు కల్పిస్తే వారి జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడతాయి. గాంధీజీ, అంబేద్కర్ కలలు గన్న సమ సమాజ స్థాపన లక్ష్యం సార్థకమవుతుంది.

## టపాసుల దుకాణాలను ప్రారంభించిన రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి



రాజంపేట (కాకతీయ) అక్టోబర్ 18: రాజంపేట పట్టణంలో శనివారం మధ్యాహ్నం దీపావళి పండుగ సందర్భంగా టపాసుల దుకాణాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు విచ్చేసి గ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. షాపు యజమానులు చమర్తికి దుశ్శాలువ కప్పి పుష్పగుచ్చం అందజేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆనందంగా దీపావళిని ఘనంగా జరుపుకోవాలని అలాగే ప్రతి కుటుంబం లో పిల్లలు మరియు యువత టపాసులు కాల్చేటప్పుడు వారి కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ చాలా జాగ్రత్తలు పాటించాలని అలాగే ప్రతి కుటుంబంలో దీపావళి జీవితాలలో అంధకారాన్ని పోగొట్టి వారి కుటుంబాల్లో వెలుగులు నింపేలా చూడాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు టపాసులు షాప్ యాజమాన్యం పాల్గొన్నారు.

## జీఎస్టీ గురించి విద్యార్థులకు అవగాహన సదస్సు



నందలూరు (కాకతీయ) అక్టోబర్ 18: మండలంలోని నాగిరెడ్డిపల్లి బాలికల జూనియర్ కళాశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు శనివారం జీఎస్టీ పై అవగాహన సదస్సు నిర్వహించారు.అనంతరం విద్యార్థులచే శోభాయాత్ర నిర్వహించారు. పాఠశాలప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ అధ్యక్షతన కళాశాలకు చెందిన కళాశాలకు చెందిన వృక్ష శాస్త్ర అధ్యాపకులు నాగిశెట్టిలక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఈ సమావేశంనిర్వహించారు. ఈకార్యక్రమానికి రాజంపేట డిప్యూటీ డిఈఓ ఎల్. నాగయ్య, మండల విద్యాశాఖ అధికారి అనంత కృష్ణ,లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.గూడ్స్ అండ్ సర్వీస్ టాక్సెస్ (వస్తువులు మరియు సేవల పై పన్ను) గురించి విపులంగా విద్యార్థులకు వివరించారు.ఏ వస్తువు కొనుగోలు చేసినా, ఏ సేవలు ప్రభుత్వం ద్వారా పొందుతున్నామో దానికి ఏ మేరకు పన్ను చెల్లించాల అనే విషయంపై అందరికీ చక్కగా అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, గొంటుముక్కలవెంకటరమణ, మస్తాన్, రాజేంద్ర, సంపత్ పవన్ కుమార్, దీపాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం దొంగలు అరెస్టు

### - 6,85000 రూపాయలువిలువగల 20ఎర్రచందనం దుంగలు స్వాధీనం





నందలూరు (కాకతీయ) అక్టోబర్ 18 : నందలూరు మండలంలోని మదనమోహనపురంక్రాస్, సమీపంలో 5గురు ఎర్రచందనం దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 20 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ ఐ,మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఎస్ ఐ ,మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ ఆదేశాల మేరకు రాజంపేట ఏ ఎస్ పి మనోజ్ కుమార్ హెగ్డే సూచనలు మేరకు, రాజంపేట రూరల్ ఇన్స్పెక్టర్ బీవీ రమణ, నందలూరు సిబ్బంది, అన్నమయ్య ఆర్ఎస్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది కలసి ఈనెల 17 వ తేదీన మధ్యాహ్నం 3.00 గంటలకు మండలం లోని ఎం ఎం పురం క్రాస్ రోడ్డు దగ్గరలో చాపల చిన్నయ్య పొలం కు ఉత్తర్తం వైపున గల కంప చెట్లలలోఆవుల రవికుమార్, పొత్తపి పెంచలయ్య, బండారు సందీప్, కానపర్తి వంశీకృష్ణ, ఇమిడి నాగరాజు అను వారిని అదుపులోనికి తీసుకొని వారు అక్రమంగా అడవిలోనికి వెళ్ళి ఎర్ర చందనం దుంగలను నరికి పై స్థలం వద్ద ఉంచిన 20 ఎర్ర చందనం దుంగలనుతీసుకొనిపోవడానికి ఉండగా, పోలీసు వారినిచూసిపారిపోవడానికి ప్రయత్నించగా వారిని పట్టుకొని వారి వద్ద నుండి 20 ఎర్ర చందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

వాటి బరువు సుమారు 512.9 కేజీలు, వాటి విలువ సుమారు 6,85,000/-రూపాయలు ఉంటుంది అని తెలిపారు. ఈ కేసుకు సంబధించి ఇంకా కొంతమంది ముద్దాయి లు పరారీలో ఉన్నారని అన్నారు. ముద్దాయిలపై కేసు నమోదు చేసి, రిమాండ్ నిమిత్తం ఆర్ఎస్ కోర్ట్ తిరుపతి కి పంపించామని అన్నారు. ఈ కేసులో ప్రతిభ కనపరిచిన రాజంపేట రూరల్ సి ఐ బి వి రమణ, స్థానిక ఎస్సై మల్లికార్జున రెడ్డి , పోలీసు సిబ్బంది ని , అన్నమయ్య జిల్లా ఆర్ఎస్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది ని, అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ అభినందించారు.

## స్వల్ప వర్షానికి నందలూరు బస్టాండ్ జలమయం



నందలూరు (కాకతీయ) అక్టోబర్ 18: నందలూరుమండలంలోని బస్టాండ్ దగ్గర స్వల్ప వర్షానికినీరు నిలువ ఉండి వాహనదారులకి పాలుచారులకి తీవ్ర ఇబ్బందులకుగురవుతుంది ఇటీవల కురిసిన స్వల్ప వర్షానికి బస్టాండు పరిసర ప్రాంతాలు నీటిమయం అవుతున్నాయి దీంతో పాదచారులు వాహనదారులు ఈ మార్గాన వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఈ సమస్యను పరిష్కరించే నాథుడే లేడని బహిరంగంగా విమర్శిస్తున్నారు పలుమార్లు పత్రికలో ప్రచురించిన స్పందించని అధికారులు ఏమి చేయలేని నిస్సహాయ పరిస్థితుల్లో ఉన్నారని మండలవాసులఅభిప్రాయం, ప్రజలు రోడ్డు దాటడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఇది NH 716,హైవే .ఇంతకుముందు కూడా పలుమార్లుర పత్రికలో ప్రచురించిన అప్పుడు నాగిరెడ్డి పల్లె సర్పంచ్ ఆధ్వర్యంలో చిప్స్,పోయించారు అయితే వర్షం నీళ్లతో చెల్లాచెదిరైపోయి గుంతలుగా ఏర్పడి రాకపోకలకు తీవ్ర అంతరాయంగా ఏర్పడింది, రోడ్డు దాటడానికి మరియు బస్సు ఎక్కడానికి తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు.ప్రజాప్రతినిధులు, సంబంధిత రాజకీయ నాయకులు జోక్యం చేసుకొని బస్టాండు కూడలి సమస్యను పట్టించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఓటు అడగడం గెలిచిన తర్వాత ఏదైనా సమస్యలు ఉన్నప్పుడు వాటిని,పరిష్కరించడంలో నాయకులు విఫలం అవుతున్నారని మండల వాసులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

### జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర APIIC డైరెక్టర్ మండలి

## రాజేష్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న అ తికారి కృష్ణ

నందలూరు (కాకతీయ) అక్టోబర్ 18: జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏపీ ఐ,ఐ,సి డైరెక్టర్ మండలి రాజేష్ జన్మదిన వేడుకలలో రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయ కర్త , అతికారి కృష్ణ, పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన, పార్టీ కార్యదర్శి మండలి రాజేష్ విజయవాడ లోని అయన స్వగృహం నందు కలిసి, గుచ్చం ,అందజేసి, శాలువాతో.ఘనం సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.



కాకతీయ
అనంతపురము
అనంతపురం, యాడికి

# సోలార్‌తో ఆదాయం ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ ప్యానళ్లు

- సోలార్ ప్యానళ్లకు ప్రభుత్వ గ్యారంటీతో బ్యాంకు రుణం
- సోలార్ అదనపు విద్యుత్తును రూ.2.09 పైసలకు ప్రభుత్వం కొనుగోలు
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**పుట్టపర్తి కాకతీయ అక్టోబర్ 18 (జిల్లా ఇంచార్జ్)**

సోలార్ విద్యుత్ తో పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంటి అవసరాలు తీర్చుకోవడమే కాకుండా ఆదాయం కూడా ఆర్జించ వచ్చునని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఆదివారం 70 మంది రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. పెనుకొండ పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుంచి ఆర్డీవో కార్యాలయంలో వరకూ సోలార్ విద్యుత్ వినియోగంపై దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఏపీఎస్పీడీసీఎల్) ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అవగాహన ర్యాలీలో మంత్రి సవిత పాల్గొన్నారు. సోలార్ విద్యుత్ తో పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యమిస్తున్నాయన్నారు. దీనిలో భాగంగా సోలార్ విద్యుత్ వినియోగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృత ప్రచారం చేస్తున్నాయన్నారు. ప్రతి ఇంటిపైనా సోలార్ ప్యానళ్లు బిగించుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు తమ ఇళ్లపై సోలార్ ప్యానళ్లను బిగించుకుని, ప్రజల్లో అవగాహన పెంచడానికి కృషి చేయాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. సోలార్ విద్యుత్ వినియోగంతో ఎటువంటి విద్యుత్ ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం ఉండదని, మిగులు విద్యుత్ ను విక్రయించడం ద్వారా వినియోగదారులు ఆదాయం ఆర్జించవొచ్చునని తెలిపారు. యూనిట్ సోలార్ విద్యుత్ ను ప్రభుత్వమే రూ.2.09 పైసలకు కొనుగోలు చేస్తుందన్నారు. జగన్ ప్రభుత్వం అయిదేళ్ల కాలంలో తొమ్మిది పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు భారం ప్రజలపై మోపిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ భారం తొలగించేలా సోలార్ విద్యుత్ ను తీసుకొచ్చిందన్నారు.

**బ్యాంకు రుణాలకు ప్రభుత్వం గ్యారంటీ**

రూ.90 వేల విలువైన కిలోవాట్ సోలార్ ప్యానళ్లపై రూ.30 వేల సబ్సిడీ, రూ.1.20 లక్షల విలువైన రెండు కిలో వాట్ సోలార్ ప్యానళ్లపై రూ.60 వేల సబ్సిడీని ప్రభుత్వం అందజేస్తుందన్నారు. రూ. 2.20 లక్షల విలువైన మూడు కిలో వాట్ సోలార్ ప్యానళ్లపై రూ.70 వేల సబ్సిడీ అందజేయనుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ ప్యానళ్లను ప్రభుత్వం అందజేస్తుందని మంత్రి సవిత వెల్లడించారు. బీసీలకు రూ.20 వేలు అదనపు సబ్సిడీ అందజేస్తుందన్నారు. సోలార్ ప్యానళ్ల ఏర్పాటుకు ఎటువంటి ష్యూరిటీలు లేకుండా బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తాయన్నారు. బ్యాంకు రుణాలకు ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందన్నారు. రూపాయి ఖర్చులేకుండానే ఇళ్ల సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకునే సౌలభ్యాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.

**నేడు రైతులకు ట్రాన్స్ ఫార్మర్ల పంపిణీ**

వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించాలని జగన్ ప్రభుత్వం కుట్ర పన్నితే... అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న తాము అడ్డుకున్నామని మంత్రి సవిత గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించకుండా చర్యలు తీసుకున్నామన్నారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఆదివారం స్థానిక విద్యుత్ పంపిణీ సంస్థ కార్యాలయ ఆవరణలో 70 మంది రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు అందజేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏపీఎస్పీడీసీఎల్ అధికారులు, తాసిల్దార్ స్వాతి కూటమి నాయకులు టిడిపి పట్టణ అధ్యక్షులు శ్రీరాములు, పట్టణ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ రామకృష్ణ చౌదరి, సింగిల్ విండో చైర్మన్ పోతిరెడ్డి, పెనుగొండ కన్వీనర్ ఈశ్వర్ ప్రసాద్, బిజెపి నాయకులు రామకృష్ణ, టిడిపి నాయకులు త్రివేంద్ర, బాబుల్ రెడ్డి, రామకృష్ణ,మావటూరు గోపాల్ , చంద్రకాంతమ్మ నారాయణ, జనసేన నాయకురాలు శ్రీదేవి,ప్రజాప్రతినిధులు, మెప్మా ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జరిగిన ఫ్రెషర్స్ డే : ప్రిన్సిపాల్ మల్లికార్జున






**ధర్మవరం (కాకతీయ ఇంచార్జ్) అక్టోబర్ 18**

డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు పద్మావతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున ఆధ్వర్యంలో ఎస్.ఆర్.ఆర్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు భారతీయ సంస్కృతి సంప్రదాయాలు జానపదాలు, కోలాటం ఆట పాటలతో ఆనందంగా ఆడుతూ, పాడుతు సంబరాలు చేసుకున్నారు. తదుపరి కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున మాట్లాడుతూ జీవితం ఆనందంగా ఉండాలంటే చదవాల్సిన వయసులో భాద్యతగా పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులు, విద్యాబుద్దులు నేర్పుతున్న అధ్యాపకులు చెప్పిన విషయాలు విని సవ్యమైన మార్గంలో ఎవరైతే ఎంచుకుంటారో వారు మాత్రమే ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి చేరుకుంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బయన్న, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ అక్షర ఆంధ్ర శిక్షణా కార్యక్రమం : ఎం ఈ ఓ రాజేశ్వరి దేవి



**ధర్మవరం (కాకతీయ ఇంచార్జ్) అక్టోబర్ 18**

పట్టణంలోని ఎర్రగుంటలో గల దుర్గ భవాని మండల మహిళా సమైక్య భవనంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమములో వాలంటీర్ టీచర్లకు ఒకరోజు శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందని ఎం.ఈ.ఓ రాజేశ్వరి దేవి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో కేంద్రాల నిర్వహణ వయోజనులకు బోధించే విధానం గూర్చి వివరించడం జరిగిందన్నారు. మరిన్ని వివరాలను వయోజన విద్యా పర్యవేక్షకులు వెంకటరమణ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. చదువుకున్న యువత సేవాభావంతో వాలంటీర్లుగా ముందుకొచ్చి ధర్మవరం మండలంలో సంపూర్ణ అక్షరాస్యత సాధనకు కృషి చేయాలని వారు తెలిపారు. ఏ.బీ.ఎన్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ వెలుగు అన్మినేటర్, తమ పరిధిలో వాలంటీర్ల సహకారంతో మండలంలోని వయోజనులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్ది ధర్మవరం మండలాన్ని అక్షరాస్యతలో అగ్ర భాగాల నిలవాలని తెలిపారు. అనంతరం అక్షర ఆంధ్ర వాచకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య అధ్యక్షురాలు ప్రమీల, సీసీలు, అకౌంటెంట్లు, అన్మినేటర్లు, అక్షర ఆంధ్ర వాలంటీర్లు పాల్గొన్నారు.

## వివేకానంద డిగ్రీ కళాశాల నందు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**ధర్మవరం (కాకతీయ ఇంచార్జ్) అక్టోబర్ 18**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు, ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కళాశాల నందు విద్యార్థులచే శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ హర్షవర్ధన్, కళాశాల ఇంచార్జి రమేష్, ఎన్.ఎస్.ఎస్ పి.ఓ. శ్రీనివాసులు, కళాశాల విద్యార్థులతో కలిసి మొక్కను నాటారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల ఆవరణాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చుడానికి చర్యలు తీసుకుంటున్నామని అందుకు ప్రతి ఒక్కరి సహకారాన్ని ఆశిస్తున్నానని తెలిపారు. అనంతరం విద్యార్థులకు మరియు అధ్యాపకులకు దీపావళి పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. కళాశాల ఇంచార్జి రమేష్, ఎన్.ఎస్.ఎస్ పి.ఓ శ్రీనివాసులు మాట్లాడుతూ దీపావళి పండుగను వెలుగుల పండుగగా పేర్కొంటారని, అందరూ కాలుష్యాన్ని కలుగజేసే టపాసులను కాకుండా పర్యావరణ హితమైన టపాసులను వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ ఇంచార్జి కృష్ణయ్య, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్

**అనంతపురం అక్టోబర్ 18 (కాకతీయ):**

ఏపీఐఐసీ ఇండస్ట్రీస్పార్ట్నర్షిప్ 2025 కార్యక్రమంలో భాగంగా మరియు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రకార్యక్రమంలో భాగంగాఏపీఐఐసీకార్యాలయం బళ్లారి బైపాస్ నందు అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ మొక్కలునాటారు .అంతకుముందు పారిశ్రామిక వాడలో రోడ్డు కి ఇరువైపులా దారులకు అడ్డంగా ఉన్న చెత్తను పిచ్చి మొక్కలను తొలగించారు. అలాగే ఎం ఎస్ ఎం ఈ రాప్తాడును సందర్శించి వివిధ పరిశ్రమలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ మాట్లాడుతూస్వచ్ఛమైన గాలి, మంచి వాతావరణం కోసం విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. అలాగేవ్యర్థాల ఉత్పత్తిని తగ్గించి ప్రతిఒక్కరు మొక్కలను పెంచాలని తెలిపారు. స్వచ్ఛ దీపావళి గ్రీన్ దీపావళి గా మనమందరం కాలుష్యం లేకుండా పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పై అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి నెల మూడవ శనివారం "స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛాంధ్రలో నందు పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం ను నిర్వహించి స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యమైన జీవనం కొరకు శుభ్రమైన గాలిని ఉపయోగించండం కోసం మరిన్ని చెట్లను పెంచాలని అప్పుడే స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దిశగా ముందుకు వెళ్ళుటకు అవకాశం ఉంటుందని తెలిపారు. వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించి ప్రతిఒక్కరు మొక్కలను పెంచె విదానాన్ని అవలంభించుకోవాలని తెలిపారు. దీపావళి సమీపిస్తున్నందున టపాసుల వల్ల కలిగే గాలి కాలుష్యాన్ని తగ్గించడమే ఈ నెల ప్రధాన లక్ష్యం అన్నారు. కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన స్వచ్ఛ దీపావళి గ్రీన్ దీపావళి అని ఈ దీపావళికి మనమందరం పర్యావరణ అనుకూలమైన దీపాలుమరియుకొవ్వొత్తులను ఉపయోగించుకోవాలని, కాలుష్య నివారణ దిశగా ప్రజలు ముందుకు వెళ్ళాలని తెలిపారు. ప్రతి ఒక్కరు దగ్గరగాప్రదేశాలకువాహనములద్వార కాకుండా నడక ద్వార వెళుటుట వలన కాలుష్యాన్ని తగ్గించిఆరోగ్యాన్నికాపాడుకోవ చ్చునని అన్నారు. 'ఎం ఎస్ ఎం ఈ పార్కు ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమాలు, మొక్కల నాటడం వంటి చర్యల ద్వారా పరిశుభ్రమైన గాలి వాతావరణం సృష్టించడమే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గాలి కాలుష్యం తగ్గించడానికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను తీసుకోవాలని సూచించారు. "మంచి గాలి ఉన్నచోటే ఆరోగ్యం ఉంటుంది. నేడు పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించాలంటే మనందరం సామాజిక బాధ్యతగా రాష్ట్రాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా మలచాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాలను ప్రతీ నెల మూడవ శనివారం నిర్వహించాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో జోనల్ మేనేజర్ ఏపీఐఐసీ, ఎస్.వి.ఎస్.ఎస్. నాగ కుమార్ జి.ఎం. డి.ఐ.సి. శ్రీనివాస్ అసిస్టెంట్ జి.ఎం. రాజశేఖర్ రెడ్డి ఏపీఐఐసీ మేనేజర్ మల్లికార్జున ఏపీఐఐసీ జూనియర్ మేనేజర్ శివ మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో..కమర్షియల్ తిమింగళం..!

**విజయవాడ అక్టోబర్ 18 (కాకతీయ):**

కమర్షియల్ ట్యాక్స్ శాఖలో ఏళ్లుగా పాతుకుపోయిన అవినీతి తిమింగళాన్ని ఏసీబీ అధికారులు గురువారం సాయంత్రం వలపన్ని పట్టు కున్నారు. వాణిజ్య పన్నుల శాఖ గవర్నర్ పేట డివిజన్లో ఒక సాధారణ అటెండర్ స్థాయిలో విధులు నిర్వహించే కొండపల్లి శ్రీనివాస్ తరచూ వ్యాపారులను బెదిరిస్తూ.. వారి వద్ద నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు అవినీతి నిరోధక శాఖ అధికారులకు గతంలో అనేక మార్లు ఫిర్యాదులు అందాయి. పలు సందర్భాల్లో అతను ఏసీబీ అధికారులకు చిక్కినట్లే చిక్కి తృటిలో తప్పించుకున్నాడు. గురువారం సాయంత్రం సర్కిల్ ఆఫీసుకు సమీపంలోని అవంతి ట్రాన్స్ పోర్టు యజమానులను రైడ్ల సాకుగా వేధించి వేలల్లో నగదును వసూలు చేస్తుండగా కచ్చితమైన సమాచారంతో ఏసీబీ విజయవాడ డీఎస్పీ సుబ్బారావు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ బృందాలు వలపన్ని పట్టుకున్నాయి.

అతని వద్దనుంచి 15 వేల నగదును స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు, రసాయనిక పరీక్ష ద్వారా అవినీతి వసూళ్లకు పాల్పడుతున్నట్లు నిర్ధారించారు. వివిధ చోట్లకు వసూళ్ల నిమిత్తం తీసుకెళ్లే వాహనాన్ని సైతం స్వాధీనం చేసుకొని కేసునమోదు చేసి తమ అధీనంలోకి తీసుకున్నారు. డివిజన్ లో విధులు నిర్వహించే ఒక అధికారి అండదండలతో నిందితుడు వ్యాపారులను వివిధ కారణాలు సాకుగా చూపి పలు రకాలుగా వేధించడం ద్వారా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. గతంలో కూడా నిందితుడు ఇదే తరహా అక్రమ వసూళ్లకు పాల్పడుతూ 2017 ప్రాంతంలో ఏసీబీ అధికారులకు పట్టుబడి.. ఏడాది పాటు సస్పెన్షన్ వేటుకు గురైనప్పటికి, ఏ మాత్రం మార్పు రాకపోవడంపై సహచర ఉద్యోగులు పలు రకాలుగా చర్చించు కుంటున్నారు. గతంలో శాఖాపరమైన చర్యల్లో భాగంగా .. విధినిర్వహణలో భాగంగా గ్రామీణ ప్రాంతాలకు మాత్రమే పరిమితం కావాలని నగర వ్యవహారాల్లో జోక్యం వద్దని రాత పూర్వకంగా హెచ్చరించినా వైఖరి మార్చు కోవడం లేదని సహోద్యోగులు వాపోతున్నారు. ఆ శాఖలోని కొందరు ఉన్నతాధికారుల రహస్య అండదండలతో కొనసాగుతున్న ఈ అక్రమ వసూళ్లపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో శాఖాపరమైన సమగ్ర విచారణకు ఆదేశిస్తే .. వాస్తవాలు వెలుగులోకి వస్తాయని.. ఒకరు కొకరు వత్తాసు పలుకుతూ సాగిస్తున్న రహస్య లావాదేవీల గుట్టు రట్టవుతుందని పలువురు పేర్కొంటున్నారు. చాలా ఏళ్ల తరువాత అక్రమ వసూళ్ల వ్యవహారం ఏసీబీ దాడులతో వెలుగులోకి రావడంతో నగర పరిధిలోని వాణిజ్య పన్నుల శాఖలో గుబులు మొదలైంది.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా కార్యాలయం ఆవరణంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం

**అనంతపురం అక్టోబర్ 18 (కాకతీయ):**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా కార్యాలయం ఆవరణం నందు స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర "కార్యక్రమాన్ని ఇంచార్జ్ డి యం ఎచ్ ఓ డాక్టర్ శ్రీనివాసరెడ్డి తమ కార్యాలయ సిబ్బందితో కలిసి కార్యాలయం ఆవరణం ప్రాంతాన్ని శుభ్రపరచడం తో పాటు మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని అలాగే ఆసుపత్రి ఆవరణం లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా చేపట్టాలని సూచించారు ప్రతి ఒక్కరికి వారు నివసించే ప్రాంతంలో మరియు వారు పనిచేసే ప్రాంతంలో పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండడానికి అవకాశం ఉంటుందని, కావున ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియపరిచారు,ఈ కార్యక్రమంలో డి ఐ ఓ డాక్టర్ యుగంధర్,కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, మలేరియా అధికారి ఓబులు ,డా నరేంద్రరెడ్డి , డెమో నాగరాజు ,ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ ,యం పి ఎచ్ ఈ ఓ బలరాంరెడ్డి,ఎన్ హెచ్ ఎం కిషోర్ ,అకౌంటెంట్ సురేష్ ,ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాలు చేపట్టండి

**అనంతపురం, అక్టోబర్ 18 (కాకతీయ):**

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల్లో చాలా మంది విధిలో ఉన్నప్పుడే మరణించారని, వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎం అజయ్ బాబు తెలిపారు. వారి మరణం తర్వాత కూడా కుటుంబ సభ్యులకు తక్షణం ఉద్యోగ అవకాశాలు (కారుణ్య నియామకాలు) ఇవ్వబడలేదని గుర్తించారు. ఉద్యోగం లేకపోవడం, కనీస ఆదాయం లేకపోవడం వల్ల ఈ కుటుంబాలు ప్రతినిత్య అవసరాలను తీర్చడంలో చాలా ఇబ్బందులు పడుతున్నాయి. పిల్లల విద్య, కుటుంబపు దైనందిన ఖర్చులు, వైద్యచికిత్స, ఆహారం, వసతి తదితర సౌకర్యాలు పొందడం కష్టమవుతోంది. ఈ పరిస్థితులు చాలా కుటుంబాల్ని ఆర్థిక, సామాజికంగా బలహీనంగా మార్చుతున్నాయి. మున్సిపల్‌లో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు అడిషనల్ వర్కర్ ప్రస్తుతం అధికారిక గుర్తింపు (ఐ డి) కార్డులు లేకుండా పనిచేస్తున్నారు. దీనివల్ల వారు చేసే పని సరైన గుర్తింపు పొందలేదని, అవార్డులు, ప్రయోజనాలు లేదా ఇతర అధికారిక హక్కులు పొందడంలో సమస్యలు ఏర్పడుతున్నాయి. కాబట్టి, ప్రతి కార్మికుడికి ఐడెంటిటీ కార్డులు వెంటనే ఇవ్వాలని సూచించారు.

## విజన్ విద్యార్థులతో తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి ముఖాముఖి





**యాడికి, అక్టోబర్ 18 (కాకతీయ):**

యాడికి మండల కేంద్రంలోని విజన్ విద్యాసంస్థల విద్యార్థులు ఎమ్మార్వో కార్యాలయాన్ని సందర్శించి,తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి తో ముఖాముఖి కార్య క్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో ఆయన చేస్తున్న సేవలకు ప్రేరణగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సంద ర్భంగా విద్యార్థులు ల్యాండ్ రికార్డ్స్,మ్యుటేషన్,ఎమ్మార్వో విధులు,భూమి సమస్యలు,రిజిస్ట్రేషన్ ఆఫీస్ మధ్య తేడాలు వంటి విషయాలపై ప్రశ్నలు అడిగి, ప్రతాప్ రెడ్డి నుంచి స్పష్ట మైన సమాధానాలు పొందారు.తన ఉద్యోగ ప్రయాణాన్ని వివరిస్తూ, జూనియర్ లెక్చరర్ గా ప్రారంభించి తహసిల్దార్ గా ప్రజలకు సేవ చేయటం గర్వంగా ఉందన్నారు.మొబైల్ వినియో గాన్ని తగ్గించాలని విద్యార్థులతో ప్రామిస్ చేయించారు. అనంతరం విద్యార్థులు ఆయన చేతుల మీదుగా మొక్కలు నాటి,పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములయ్యారు.విజన్ కరస్పాండెంట్ విశ్వనాథ్ తహసిల్దార్ ని సత్కరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## స్టార్ ప్యారడైజ్‌లో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**యాడికి, అక్టోబర్ 18 (కాకతీయ):**

యాడికి మండల కేంద్రంలోని స్టార్ ప్యారడైజ్ హైస్కూల్‌లో శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐసిడీఎస్ సూపర్వైజర్ విజయ కుమారి ముఖ్యమైన సామాజిక అంశాలపై విద్యార్థులకు విలు వైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ బాలిక విద్య, పోషణ,ఆరోగ్యం,బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, పరిశుభ్రత వంటి విషయాలపై అవగాహణ కల్పించ టంతో పాటు బాలిక విద్యపై దృష్టి పెట్టి సమాజంలో మార్పు తీసుకురావచ్చని ఆమె స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ కుమార్తెలను తప్పకుండా చదివించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం అయ్యారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మహాలక్ష్మి, శివకుమారి, ఆదిలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాతోపాటు క్రీడలు కూడా విద్యార్థికి యంతో ప్రాధాన్యం



**ఆమడగూరు అక్టోబర్ 18 కాకతీయ**

అమడగూరు మండల కేంద్రంలోని స్థానిక జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు శనివారం ఎంపీడీవో మునెప్ప,స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన ప్రధానోపాధ్యాయుడు రమణారెడ్డి పీ,ఈ,టి, లక్ష్మీనరసమ్మ,ఆధ్వర్యంలో స్థానిక జడ్పీహెచ్ఎస్ స్కూల్ మైదానంలో విద్యార్థులు మరియు మోడల్ స్కూల్ విద్యార్థులుచే వాలీబాల్ కార్యక్రమం నిర్వహించారు.మోడల్ స్కూల్ పి ఈ టి టీచర్ లక్ష్మీనరసింహ మాట్లాడుతూ జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ నుంచి ముగ్గురని మోడల్ స్కూల్ నుంచి ముగ్గురిని సెలక్షన్ చేసుకొని మండల స్థాయిలో గెలుపొందిన వారందరికీ కదిరి, డివిజన్ స్థాయిలో గెలుపొంది వారిని అందరిని రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు. పి ఈ టి ఉపాధ్యాయులు తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో మునెప్ప, స్పెషలాఫీసర్ రాజశేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మమత, జడ్పీహెచ్ఎస్ స్కూల్ పిఈటి మునెప్ప, మరియు మోడల్ స్కూల్ పిఈటి లక్ష్మీ నరసమ్మ విద్యార్థులు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛందర కార్యక్రమ వేడుకలు : ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి

**ధర్మవరం (కాకతీయ ఇంచార్జ్) అక్టోబర్ 18**

పట్టణంలోని కే.హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర అనే కార్యక్రమం ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రకృతికి పునరుద్ జీవనాన్ని అందించే ఋతువు అని తెలిపారు. ప్రకృతిని ప్రేమిస్తూ ప్రతి వ్యక్తి తమ జీవన విధానములో ప్రకృతిని మొదటి స్థానంలో అనుసరించే విధంగా నడుచుకోవాలని తెలిపారు. పరిశుభ్రత లోపం వల్ల అనేక రకాల వ్యాధులకు కారణమవుతుందని తెలిపారు. పర్యావరణ పట్ల అందరూ కూడా వ్యక్తిగతంగా బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం కళాశాల ఆవరణలో ఉన్న చెత్తను శుభ్రపరిచి మొక్కలను నాటి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చిట్టెమ్మ, అధ్యాపకులు కిరణ్ కుమార్, త్రివేణి, షమీవుల్లా, పావని ,హైమావతి, పుష్ప, ఆనంద్, మీనా, ధనుంజయ ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



19 ఆదివారం
అక్టోబర్ 2025

కాకతీయ
శ్రీసత్యసాయి

పుట్టపర్తి, ధర్మవరం, కదిరి, పెనుగొండ, నల్లమాడ,
అమడగూరు, తలుపుల, గాడ్లపెంట, చిలమత్తూరు.

# ప్రతి విద్యార్థి సృజనాత్మకంగా ఆలోచించాలి

జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు **డాక్టర్ బషీర్**



**ధర్మవరం (కాకతీయ ఇంచార్జ్) అక్టోబర్ 18**
ప్రతి విద్యార్థి సృజనాత్మకంగా ఆలోచించి, ప్రతీ అంశాన్ని పరిశీలనాత్మకంగా, హేతుబద్ధంగా చూడాలని జెవివి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ బషీర్ పేర్కొన్నారు. జేవీవీ ఆధ్వర్యంలో స్థానిక గణేష్ మునిసిపల్ హైస్కూల్ లో ఇంచార్జి హెచ్.ఎం లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించిన చెకుముకి సైన్సు సంబరాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాల నుంచి, ప్రకృతి నుంచి నేర్చుకోవాలన్నారు. చెకుముకి సైన్సు సంబరాల్లో పాల్గొనడం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. సైన్సు లేనిదే ఈ భూమి మీద మానవుని మనుగడ సాధ్యం కాదని సైన్సు ను ప్రతి ఒక్కరూ హక్కుగా భావించాలన్నారు, సామాజిక సమస్యల పరిష్కారానికి ఉపయోగపడే సైన్సు ను ప్రచారం చేయడంలో జెవివి కృషి అభినందనీయమన్నారు. యూరోపియన్ దేశాల్లో ఆ దేశాల అభివృద్ధికి పిల్లలే అద్భుతమైన సలహాలు ఇస్తున్నారన్నారు. గుడ్డిగా దేన్నీ నమ్మకుండా విభిన్నంగా ఆలోచించినప్పుడు మాత్రమే సమస్యకు పరిష్కారం దొరుకుతుం దన్నారు. జెవివి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందినప్పటికీ చేతబడి, బాణామతి చేస్తున్నారని అమాయకులను చంపేస్తున్నారంటే దానికి కారణం మూఢనమ్మకాలే నన్నారు. టీవీలు సినిమాలు ద్వారా మూఢ నమ్మకాలను, వాస్తు, జ్యోతిష్యం వంటి వాటిని ప్రచారం చేయడానికి అనుమతులు ఇస్తున్నారన్నారు. జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి వి. లోకేష్, ఇన్చార్జ్ హెడ్మాస్టర్ లక్ష్మయ్య మాట్లాడుతూ ఈ సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కార మార్గం చూపేది ఒక్క సైన్స్ మాత్రమే అన్నారు. నిరక్షరాస్యులే కాదు బాగా చదువుకున్న వాళ్ళల్లో కూడా మూఢనమ్మకాలు ఎక్కువగా వున్నాయనీ, చివరికి శాస్త్రవేత్తల్లో కూడా శాస్త్రీయ దృక్పథం లేకపోవడం బాధాకరం అన్నారు. దీనికి కారణం సైన్సును ఒక సబ్జెక్టుగా మాత్రమే చూడడం, నిత్యజీవితంలో సైన్స్ ను పాటించకపోవడమే అని ఆన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరి క్రిష్ణ, రామకృష్ణ, హనుమంతు, రామ్మోహన్ మరియు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# నిభందనలు పాటించని టపాసుల దుకాణా దారులు

**భారీ గా టపాసుల నిల్వలు**



**చిలమత్తూరు కాకతీయ అక్టోబర్ 19**
దీపావళి పండుగను పురస్కరించుకుని సీజన్ లైసెన్స్ తీసుకుని పండుగ రెండు, మూడు రోజుల వరకూ వ్యాపారాలు చేసుకోవడానికి జిల్లా అధికా రులు అనుమతులు ఇస్తారు. మండలం లో ఏడుగురు దరఖాస్తులు ఇచ్చినట్టు రెవెన్యూ అధికారులు తెలిపారు.. అయితే ఈ తాత్కాలిక లైసెన్సులు ఇంకా చేతికి అందక ముందే ఫీజులు చెల్లించిన వ్యాపారులు దుకాణాలు వేసుకుని తమ సరు కులు ఏర్పాటు చేసుకుంటున్నారు. రెవెన్యూ అధికా రుల సూచించిన కొలతల మేరకు షెడ్లు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. షాపుల్లో కూడా కెపాసిటీకి మించి టపాసులు నిల్వ ఉంచకూడదు. మండల కేంద్రం లో మార్కెట్ యార్డు మైదానం లో పెద్దమొత్తంలో టపాసులు నిల్వలు ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు సాగించడానికి సిద్ధమయ్యారు. ఇష్టా రాజ్యంగా షెడ్లు ఏర్పాటు చేసుకున్నారు... కాగా ఈ తాత్కా లిక దుకాణాల్లో హెవీ ఎక్స్ ప్లోజివ్ కాకుండా కెపాసిటీ మేరకు 500 కేజీలు మించి టపాసులు నిల్వ చేసుకో వడానికి వీలులేదు. అయితే వ్యాపారంలో పోటీ ఉండే డటంతో అన్నిరకాల టపాసులు నిల్వచేస్తున్నారు. 25 శాతానికి మాత్రమే బిల్లులు టపాసుల విక్రయాల్లో కొందరు వ్యాపారులు జీరో బిజినెస్కు తెరలేపారు. రూ. లక్షలు ఆదాయాలు పొందుతున్నారు. టపాసుల విక్రయాలకు అనుమతుల సంబంధించిన రెవెన్యూ, ఫైర్, సేల్స్ ట్యాక్స్, ఇలా ప్రతిశాఖకు ఈ వ్యాపారాలకు సహకారం అందిస్తు న్నట్లు బహిరంగానే విమర్శలు వినిపిస్తున్నాయి. మండలం లో వ్యాపారులు తమిళనాడులోని శివకాశీ టపాసుల వ్యాపారుల నుంచి ఇక్కడకు వివిధ పద్ద తుల్లో తమ గోదాములకు టపాసులు దిగుమతి చేసుకుని నిల్వ చేస్తున్నారు. చెక్ పోస్ట్ లను దాటుకుని అడ్డదారుల్లో లారీల్లో తీసుకువచ్చి పెద్ద ఎత్తున నిల్వలు చేసుకున్నట్లు తెలిసింది. ఎక్కడైనా అధికా రులు పట్టుకుంటే అక్కడే మాముళ్లతో సెటిల్ చేసు కుంటున్నారన్న విమర్శలు వినపడుతున్నాయి. చిలమత్తూరు పరిసర ప్రాంతాల్లో గోదాములలో రూ. లక్షాది విలువచేసే టపాసులు నిల్వలు చేసినట్లు సమాచారం. ప్రధాన గోదాములతో పాటు రహస్యం గా ఇతర ప్రాంతాల్లో కూడా టపాసుల నిల్వలు ఉం టున్నట్లు తెలిసింది. సరుకుల్లో 25 శాతానికి మాత్రమే బిల్లులు చూపించి దాదాపు 75 శాతం రహస్యంగా నిల్వ చేసుకుని అమ్ముకుంటారని చెబు తున్నారు. కాగా ప్రస్తుతం విక్రయాలు చేస్తున్న వ్యాపారుల గోదాములు వారి వద్ద ఉన్న నిల్వలకు సంబంధించిన బిల్లులు, అనుమతి ఉన్న స్టాక్ వంటి వాటిని అధికారులు తనిఖీ చేసిన దాఖలాలు ఏమీ లేవు. దీంతో ఈ జీరో వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిపోతోంది.

## ఇటీవల ప్రమాదంలో మరణించిన టిడిపి కార్యకర్తకి రూ 5లక్షల బీమా

**- టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం రూరల్ (కాకతీయ ఇంచార్జ్) అక్టోబర్ 18**
ధర్మవరం నియోజకవర్గం, ధర్మవరం రూరల్ మండలం పోతుకుంట బీసీ కాలనీకి చెందిన గుజ్జల ఆది నరసింహులు అనే టిడిపి కార్యకర్త ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. నరసింహులుకు టిడిపి సభ్యత్వ నమోదు ఉండటంతో పార్టీ తరపునుంచి 5 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కు అందింది. ఈ నేపథ్యంలో నరసింహులు సతీమణి లక్ష్మి, ఇతర కుటుంబ సభ్యులు టిడిపి కార్యాలయంలో పరిటాల శ్రీరామ్ ను కలిశారు. వారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ మరియు పరిటాల శ్రీరామ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## శాస్త్రీయ విజ్ఞానానికి చెకుముకి పరీక్షలు



**ఆమడగూరు అక్టోబర్ 18 కాకతీయ**
ఆమడగూరు మండల కేంద్రం నందు శాస్త్రీయ విజ్ఞానానికి జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు నాలుగు స్థాయిలో సైన్స్ ప్రతిభా పాటవ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు డి నరసారెడ్డి తెలిపారు శనివారం మండల కేంద్రంలోని అమడగూరుఉన్నత పాఠశాల లో పాఠశాల స్థాయి చెకుముకి పరీక్షలు నిర్వహించి మండల స్థాయికి విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది.నవంబర్ 1న మండల స్థాయి, నవంబర్ 23న జిల్లాస్థాయి డిసెంబర్ 12న రాష్ట్రస్థాయి పరీక్షలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వై రమణారెడ్డి తో పాటు పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది చెకుముకి పరీక్షల ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు.

## వాతావరణ పరిరక్షణ అందరి బాధ్యత : ఆర్డీవో మహేష్



**ధర్మవరం (కాకతీయ ఇంచార్జ్) అక్టోబర్ 18**
వాతావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆధ్వర్యంలో శస కార్యక్రమంలో ఎంపీడీవో సాయి మనోహర్ కూడా పాల్గొన్నారు. ఈ శాస కార్యక్రమం మండల పరిధిలోని ఏలుకుంట్ల గ్రామంలో నిర్వహించారు. అక్కడి గ్రామస్తులకు వాయు కాలుష్య కారణాలు, దాని పరిష్కార మార్గాలు, వాతావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపుదల లాంటి వాటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటి పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ ఉపయోగల గురించి కూడా అవగాహన కల్పించడం జరిగిందని వారు తెలిపారు. అదేవిధంగా ప్రధానమంత్రి సూర్యా గృహ సౌర పతకం గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ పథకాన్ని ప్రజలకు లబ్ధికరంగా ఉపయోగపడతాయని వారు మార్గ నిర్దేశములు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ మొక్కలు నాటే కార్యక్రమాలు కూడా వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దీపావళి సురక్షితం కావాలి
## టపాసుల నిబంధనలు కఠినంగా పాటించాలి



**ధర్మవరం (కాకతీయ ఇంచార్జ్) అక్టోబర్ 18**
దీపావళి పండుగ సందర్భంలో ధర్మవరం నియోజకవర్గంలోని తాత్కాలిక టపాసుల అనుమతులపై భారతీయ ప్రభుత్వ చట్టాలు సుప్రీంకోర్టు ఆదేశాలు కచ్చితంగా అమలు చేయాలని బహుజన సమాజ్ పార్టీ సాకే వినయ్ కుమార్, బోయ సాంబ తెలిపారు. అనంతరం రోజు ధర్మవరం అగ్నిమాపక శాఖాధికారి వినతిపత్రం సమర్పించారు. మాట్లాడుతూ టపాసుల అమ్మకాలు, నిల్వ పేలుడు పదార్థాల చట్టం, 1884 మరియు పేలుడు పదార్థాల నియమావళి, 2008 కింద నియంత్రించబడుతాయని వారు గుర్తు చేశారు. ప్రతిఒక్క దుకాణానికి జిల్లా యంత్రాంగం నుండి తాత్కాలిక లైసెన్స్ మరియు అగ్నిమాపక శాఖ నుండి నిరభ్యంతర పత్రం తప్పనిసరి, ప్రతి దుకాణంలో కనీసం రెండు అగ్నిమాపక యంత్రాలు, 200 లీటర్ల నీటి డ్రమ్ములు, ఇసుక బకెట్లు ఉండాలి, రెండు టపాసుల దుకాణాల మధ్య కనీసం మూడు మీటర్లు దూరం నివాస ప్రాంతాల నుంచి తగిన సురక్షిత దూరం పాటించాలి, దుకాణాల పైకప్పులు మంటకాలని పదార్థాలతో మాత్రమే ఉండాలి అని తెలిపారు. 18 ఏళ్లకు లోపు బాలులను విక్రయం లేదా సేవల్లో పాల్గొనకుండా నిషేధించాలి అని తెలిపారు.

## స్వచ్ఛంద్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



**ఆమడగూరు అక్టోబర్ 18 కాకతీయ**
అమడగూరుమండలంలో స్వచ్ఛంద్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంను శనివారం ఎంపీడీవో మునెప్ప పంచాయతీ కార్యదర్శి మమత ఆధ్వర్యంలో,స్థానిక జెడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులతో కలిసి ర్యాలీ ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు నెలలో మూడో శనివారంను స్వచ్ఛంద్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంను నిర్వహించాలనే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జడ్పీహెచ్ఎస్ స్కూల్,జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులచే గ్రామంలో ర్యాలీ నిర్వహించి, స్వచ్ఛ్ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం పంచాయతీ, సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం యొక్క ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వీధులలోకి చెత్తాచెదారం, మురుగునీటిని వదలరాదని తెలియజేశారు. భోజనానికి ముందు,చేతులను పరిశుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం తాహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో ఆఫీస్, జడ్పీహెచ్ఎస్ స్కూల్, పరిసరాలలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో మునేప్ప, ఎంఈఓ జిలాన్ భాష,పంచాయతీ కార్యదర్శి మమత ,ఉపాధ్యాయులు రమణారెడ్డి , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం బాలికలు అంతర్జాతీయ క్రీడా రంగంలో మెరిసిన ఘనత

**- సింగపూర్ ఫ్లోర్బాల్ టోర్నమెంట్కు ఎంపిక**
**- మంత్రి సత్యకుమార్ యాదవ్ నుండి రూ.5 లక్షల ఆర్థిక సహాయం**







**ధర్మవరం (కాకతీయ ఇంచార్జ్) అక్టోబర్ 18**
కృషి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదు అనే స్ఫూర్తితో ధర్మవరం పట్టణంలోని బీ.ఎస్.ఆర్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినులు అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకున్నారు. తక్కువ సౌకర్యాల మధ్య కష్టపడి సాధన చేసి, నవంబర్లో సింగపూర్లో జరగనున్న ఇంటర్నేషనల్ ఫ్లోర్బాల్ పోటీలకు భారత జట్టులో 10 మంది విద్యార్థినులు ఎంపిక కావడం ధర్మవరం ప్రజలకు గర్వకారణంగా మారింది. బీ.ఎస్.ఆర్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ పీ.ఈ.టీ కనుముక్కల లక్ష్మీనారాయణ, ఇంచార్జ్ హెడ్మాస్టర్ దేవి ప్రకాష్, ఈ విషయాన్ని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబుని కలిసి వివరించారు. అనంతరం హరీష్ బాబు ఈ విశేషాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి తెలియజేశారు. మంత్రి వెంటనే వీడియో కాల్ ద్వారా విద్యార్థినులతో మాట్లాడి వారిని అభినందించారు. విద్యార్థినుల క్రీడా పట్ల చూపిన ఆసక్తి, కృషి, పట్టుదలపై ప్రశంసలు కురిపించారు. అంతేకాకుండా వారి ప్రయాణ ఖర్చుల కోసం రూ.5 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ మీ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం, నేను ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాం. మీరు నన్ను ఆశీర్వదించి ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యునిగా, మంత్రిగా చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఇప్పుడు మీ పిల్లలు ప్రపంచస్థాయిలో జెండా ఎగరేయబోతున్నారు అని తెలిపారు. ఇది మనందరి గర్వకారణం అన్నారు. మహిళా శక్తి - యువ శక్తి కలిసినప్పుడు భారత్ విజయాన్ని సాధించకుండా ఉండలేరు అని, ఈ బాలికలు భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ వేదికలపై భారత్ తరపున మెరిసేలా ఆశిస్తున్నానని పేర్కొన్నారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ ధర్మవరం బాలికలు తమ ప్రతిభతో పట్టణం పేరు గర్వంగా నిలిపారు. సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో యువతకు, విద్యార్థులకు ఇలాంటి ప్రోత్సాహం ఎల్లప్పుడూ లభిస్తూనే ఉంటుంది. తదనంతరం ఎంపికైన 10 మంది విద్యార్థినులు హరీష్ బాబు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, పి.టి. లక్ష్మీనారాయణ, ఇంచార్జ్ హెడ్మాస్టర్ దేవి ప్రకాష్, విద్యార్థినిల తల్లిదండ్రులు, మంత్రి కార్యాలయ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## తుమ్మల కొండపై శ్రీ వెంకటేశ్వర స్వామి,ఆలయంలో ప్రత్యేక పూజలు

**- ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చింతా శరత్ కుమార్ రెడ్డి**



**అమడగూరు, అక్టోబర్ 18కాకతీయ**
అమడగూరు మండలం, తుమ్మల గ్రామం కొత్తపేట సమీపంలోని తుమ్మల కొండ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఒక్కపొద్దుల సందర్భంగా రెండవ శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సుమారు 200 మంది భక్తులు పాల్గొని స్వామివారి దర్శనంతో కృతార్థులయ్యారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చింతా శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని అనేకమంది భక్తులు తిరుమలకు వెళ్లలేని పరిస్థితుల్లో తుమ్మల కొండపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించి తమ కోరికలు తీర్చించుకుంటున్నారు. ముఖ్యంగా కల్యాణయోగం మరియు సంతానయోగం కోసం స్వామివారిని దర్శించుకుని మొక్కు చెల్లిస్తే కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం ఉంది. కుటుంబ సమేతంగా భక్తులు వచ్చి తలనీలాలు సమర్పించడం ఇక్కడి ప్రత్యేకత" అని తెలిపారు.ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణను గువ్వల క్రిష్టప్ప బిల్డర్ కొత్తపేట వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేశారు.స్వామివారి కృప ఫలితంగా ఇది సాధ్యమైందని కృతజ్ఞతా భావంతో అన్నప్రసాదం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం నాలుగు వారాలపాటు స్వామివారి సేవలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు అక్కడ సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆలయ కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు రాబోయే సంవత్సరం కూడా ఇలాగే మరిన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని ముఖ్యంగా కొండ కింద షెడ్ నిర్మాణం జరుగుతున్నాయని వాటికి దాతలు సహకారం అవసరమని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గోపిశెట్టి శ్రీనివాసులు, బిల్లూరు మహేశ్వర్ రెడ్డి,రామనేని రామచంద్ర,సరళమ్మ,అరుణ్,అనంత, ఆదిమూర్తి,రామ్మోహన, ఈశ్వరయ్య, పూజారి రమణ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా
# ఆరోగ్యకరమైన జీవనానికి నాంది

**- మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు**




**ధర్మవరం (కాకతీయ ఇంచార్జ్) అక్టోబర్ 18**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ధర్మవరం పట్టణంలో శనివారం "స్వర్ణ ఆంధ్ర%-%స్వచ్ఛ ఆంధ్ర" స్వచ్ఛమైన గాలి ఆరోగ్యమైన జీవనం కార్యక్రమం ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పాల్గొని ప్రజలను స్వచ్ఛమైన, హరితమైన పర్యావరణం సృష్టించడంలో భాగస్వాములుగా మారాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం చెత్త తొలగింపు కార్యక్రమం మాత్రమే కాకుండా మన జీవన విధానంలో మార్పు తేవాల్సిన ఒక సాంస్కృతిక ఉద్యమమని, మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో ధర్మవరం పట్టణాన్ని పరిశుభ్రత, హరిత వాతావరణం, ఆరోగ్యకర జీవన విధానంతో కూడిన ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే ఎన్డీఏ కూటమి లక్ష్యమని అన్నారు. ప్రజలందరూ స్వచ్ఛతను తమ జీవితంలో భాగంగా చేసుకోవాలని, స్వచ్ఛమైన గాలి అంటే ఆరోగ్యమైన జీవనం అని గుర్తుచేశారు. కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటడం, టెర్రేస్ గార్డెన్ల ప్రోత్సాహం, రోడ్ల పక్కన మరియు కాలువల్లో చెత్త తొలగింపు కార్యక్రమాలు కార్యక్రమాల గురించి వివరించారు. వాయు కాలుష్యాన్ని తగ్గించడంలో భాగంగా సైకిల్ వాహనాలు, ఎలక్ట్రిక్ వాహనాలు వంటి పర్యావరణహిత రవాణా పద్ధతులను ఉపయోగించాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతి పౌరుడు తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి అందించడమే కాకుండా, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల ప్రకారం ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం ద్వారా ప్రతి వార్డు, ప్రతి వీధి, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ప్రజా ఆరోగ్యంపై అవగాహన పెంపునకు కృషి జరుగుతోందని వారు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర అంటే అందరి కల, దాన్ని సాధించేది మన సమిష్టి కృషి ద్వారానే సాధ్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ, డి.ఈ. వీరేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ శాంసన్, బిజెపి నాయకులు బిల్లే శ్రీనివాసులు, జనసేన నాయకులు రాజారెడ్డి, అడ్డగిరి శ్యామ్, డిష్ రాజు, మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.